24-7Pg1fB.qxd:24-7Pg1fB.qxd 01/01/01 7:51 AM Page 1

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
WWW.VAARTHA.COM
విజయవాడ
epaper.vaartha.com
: fb.com/vaartha
24-7-2024 బుధవారం సంపుటి: 30
సంచిక: 175 పేజీలు: 12 వెల: 6.50

## ఇది మధ్య తరగతికి భరోసా బడ్జెట్: ప్రధాని



"మధ్యతరగతి ప్రజలకు భరోసా ఇచ్చే బడ్జెట్. దళితులు, అణగారిన వర్గాలకు శక్తినిచ్చే బడ్జెట్. మహిళల ఆర్థిక స్వావలంబనకు బాటలు వేశాం. చిరు వ్యాపారులు, ఎంఎస్ఎంఈల అభివృద్ధికి కొత్త బాటలు వేశాం."

## ఇది కుర్సీ బచావో బడ్జెట్: రాహుల్



"నిర్మలా సీతారామన్ బడ్జెట్ కేవలం అధికార పీఠాన్ని కాపాడుకునేందుకు ప్రవేశపెట్టిన బడ్జెట్. బిజెపి తన మిత్ర పక్షాలను బుజ్జగించేందుకు బూటకపు హామీలు గుప్పించి, ఇతర రాష్ట్రాలకు మొండిచేయి చూపించింది."

# వికాసం.. సంక్షేమం

## అమరావతికి రూ.15 వేల కోట్లు కేటాయించిన నిర్మలమ్మ బడ్జెట్




వికసిత భారత్ లక్ష్య సాధన కోసం 9 ప్రాధమ్యాలతో ఈ బడ్జెట్ సమర్పిస్తున్నా..
- నిర్మలా సీతారామన్

### 24-25 బడ్జెట్ మొత్తం రూ. 48.21 లక్షల కోట్లు

### రుణాలు మినహా మొత్తం రాబడి: రూ. 32.07 లక్షల కోట్లు

### ద్రవ్యలోటు: 4.9 శాతం. అప్పులు, పన్నేతర ఆదాయం: 16 లక్షల కోట్లు

**న్యూఢిల్లీ,జులై 23:** మూడోసారి అధికారంలోకి వచ్చిన ప్రధానిమోడీ ఆధ్వర్యంలోనిమోడీ సర్కారు వికసిత్‌భారత్ లక్ష్యంగానే కొత్త సంవత్సర బడ్జెట్‌ను ప్రవేశపెట్టింది. ఎన్డీయే భాగస్వామ్య పక్షాలు అధికారంలోఉన్న ఆంధ్రప్రదేశ్‌రాజధాని అమరావతి అభివృద్ధికి రూ.15 వేల కోట్లు కేటాయిస్తూ వరాల జల్లు కురిపించింది. అంతేకాకుండా అంతర్జాతీయ సంస్థల నుంచి కూడా అమరావతి అభివృద్ధికి నిధులసాయం అందిస్తామని ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి కేంద్రంసాయం విధిగా కొనసాగుతుందని ఆర్థిక మంత్రి ప్రకటించారు. అంతేకాకుండా ఎపిలోని పోలవరం ప్రాజెక్టును సకాలంలో పూర్తిచేస్తామని, అందుకు తగిన నిధులు కూడా కేటాయిస్తామని ఆర్థిక మంత్రి ప్రకటించారు. అలాగే మరో మిత్రపక్షం జెడియు అధికారంలో ఉన్న బీహార్‌కు కూడా కేంద్రం వరాలు కురిపించింది. మొత్తం26 వేల కోట్ల వ్యయంతో రోడ్లు ఆధునీకరించి మౌలికవనరులు >>2

### ధరలు తగ్గేవి


కేన్సర్ మందులు


ఎక్స్‌రే యంత్రాలు


మొబైల్ ఫోన్లు


చేపలు

### ధరలు పెరిగేవి


ప్లాటినం


రాగితుక్కు


సిగరెట్లు


వంటగది చిమ్నీలు

## మోడీ, నిర్మలమ్మకు ధన్యవాదాలు



### ఎపి అవసరాలను కేంద్రం గుర్తించింది.. ఇది రాష్ట్రానికి విశ్వాసాన్ని పెంచే బడ్జెట్: ముఖ్యమంత్రి చంద్రబాబు


**విజయవాడ,జులై23,ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి కేటాయించినందుకు ప్రధాన మంత్రి నరేంద్రమోదీ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు ఏపీ ప్రజల తరపున సీఎం చంద్రబాబు ధన్యవాదాలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ అవసరాలను గుర్తించి రాజధాని, పోలవరం, పారిశ్రామిక రంగాలపై దృష్టి సారించినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ ఎక్స్‌లో పోస్టు పెట్టారు. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి కేంద్రం నుంచి వచ్చే సహకారం ఏపీ పురర్నిర్మాణానికి చాలా ఉపయోగపడుతుందన్నారు. రాష్ట్రానికి విశ్వాసాన్ని పెంచే బడ్జెట్‌ను సమర్పించినందుకు కేంద్రాన్ని అభినందించారు. ఏపీ మళ్లీ గాడిలో పడుతోందని చంద్రబాబు పేర్కొన్నారు. రాష్ట్ర విభజన తర్వాత గత ఐదేళ్ల వైకాపా పాలనలో ఆర్థికంగా తీవ్రంగా నష్టపోయిన ఆంధ్రప్రదేశ్ ను గట్టెక్కించేలా బడ్జెట్‌లో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ శుభవార్త చెప్పారు. కేంద్ర >>2

## రైల్వేలకు రూ.2.62 లక్షలకోట్లు



**న్యూఢిల్లీ,జులై 23:** ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో రైల్వేశాఖకు రూ.2.62 లక్షలకోట్లు కేటాయించినట్లు కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. ఈమొత్తంలో రైల్వేల్లో భద్రతా వ్యవస్థల మెరుగు, కవచ్ ఇన్‌స్టలేషన్‌కోసం పెద్దమొత్తంలో ఖర్చు చేయనున్నట్లు చెప్పారు. బడ్జెట్‌లో రైల్వేకు >>2

## కస్టమ్స్ తగ్గింపుతో దిగివచ్చిన బంగారం



**న్యూఢిల్లీ,జులై 23:** దేశీయంగా తయారీరంగాన్ని ప్రోత్సహించే లక్ష్యంతో బడ్జెట్‌లో కస్టమ్స్ సుంకాలను భారీగా కేంద్రం తగ్గించింది. కొన్నేళ్లుగా వజ్రాలు, ఆభరణాల వ్యాపారులు చేస్తున్న డిమాండ్ ఇపుడు నెరవేరింది. బంగారంపై ఉన్న బేసిక్ కస్టమ్స్ సుంకాన్ని ఈసారి బడ్జెట్‌లో తగ్గించారు. >>2




E-BOOK* TODAY AT WWW.MARUTISUZUKI.COM OR VISIT YOUR NEAREST MARUTI SUZUKI ARENA DEALERSHIP.

AUTHORISED DEALERS: CENTRAL ANDHRA: MITHRA AUTO: CALL: 8297174444. SANTOSH: CALL: 9209094999. VARUN: CALL: 9885260333. BHARGAVI: (NELLORE) CALL: 9848074447. JAYALAKSHMI: (GUNTUR) CALL: 7093522444, (ONGOLE) CALL: 9618599433. REDDY & REDDY MOTORS: (ELURU) CALL: 9133377574. VISHNU CARS PVT. LTD.: (NELLORE) CALL: 9100776888. NOVELTY REDDY & REDDY: (BHIMAWARAM) CALL: 9948814222. E-OUTLETS: VARUN: (GUDIWADA) CALL: 9885260333, (JAGGIAHPET) CALL: 9885260333, (NUZVID) CALL: 9885260333. MITHRA AUTO: (MACHILIPATNAM) CALL: 8886063493. JAYALAKSHMI: (CHIRALA) CALL: 9100980063, (TENALI) CALL: 9100790152, (NARASARAOPET) CALL: 9959963538. BHARGAVI: (KAVALI) CALL: 7658923339, (GUDUR) CALL: 7658923339. REDDY & REDDY: (JANGAREDDY GUDAM) CALL: 9912911455, (TANUKU) CALL: 9553514455.

*Terms and conditions apply. Creative Visualization. Black Glass on the vehicle is due to lighting effect. Offer valid for select models/ variants and in select states only. Accessories and features shown may not be part of standard fitment and may vary from variant to variant. Images used are for illustration purpose only. Appearance of black shade on glass is due to lighting effect. Maruti Suzuki reserves the right to withdraw the offers at any point in time without any advance notice.



మంగళవారం బడ్జెట్ ప్రవేశపెట్టడానికి ముందు తనను కలుసుకున్న కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు మిఠాయి తినిపిస్తున్న రాష్ట్రపతి ముర్ము

# వికాసం.. సంక్షేమం

>> మొత్తం ఆధునీకరిస్తామని మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్‌ప్రసంగంలో చెప్పారు. మొత్తం 48.21 లక్షల కోట్ల రూపాయల అంచనాలతో రూపొందించిన బడ్జెట్‌లో మొత్తం ఆదాయ వనరులనుంచి రాబడులు 32.07 లక్షలకోట్లుగా చూపించారు. అందులో పన్నులరూపంలోనే 28.83 లక్షలకోట్లు వస్తుందని అంచనావేసిన కేంద్రం ఈఏడాది ద్రవ్యలోటు 4.9శాతంగా ఉంటుందని బడ్జెట్‌లోచూపించారు. ఇక అప్పులు పన్నేతర ఆదాయాలు రూ.16 లక్షలకోట్లుగా అంచనావేసారు. బడ్జెట్ అంచనాల్లో రెవెన్యూరాబడులు పన్నులరూపంలో నికరంగా కేంద్రానికి వచ్చేవి 25,83,499 కోట్లుకాగా పన్నేతర ఆదాయం 5,45,701 కోట్లుగా నికర రాబడులు తేల్చారు. ఇక మూలధన రాబడులు రూపంలో 16,91,312 కోట్లు రాగలవని అంచనా ఉంది. ఇక రుణాల రికవరీపరంగా 28 వేల కోట్లు వస్తాయి. ఇతరత్రా రాబడుల రూపంలో 50 వేల కోట్లవరకూ సమకూరే అవకాశం ఉంది. ఇకరుణాలు, ఇతరత్రా అప్పుల రూపంలో వచ్చే రాబడులు 16,13,312 కోట్లవరకూ ఉంటుందని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంటులో బడ్జెట్ ప్రవేశపెట్టారు. అయితే వాస్తవానికి కేటాయింపులు రెవెన్యూ రాబడులపరంగా 27,28,412 కోట్లు అనికేటాయింపులుచేసినా పెరిగాయి. పన్ను రాబడులు కూడా 23,26,524కోట్లనుంచి 25,83,499కి పెరిగాయి. పన్నేతర ఆదాయం పరంగా 4,01,888 కోట్లపరంగా ఉంటే 5,45,701 కోట్లుగా అంచనాపడ్డాయి. అంచనాలు, వాస్తవ కేటాయింపులు కూడా ఇంచుమించుగా దగ్గరగానే ఉండటంతో బడ్జెట్‌రూపకల్పన మొత్తం భవిష్యత్తు అంచనాలకు దగ్గరగా ఉండేటట్లు చూసారు. రాబడులు మొత్తం 48,40,512 కోట్లుగా మొత్తం వ్యయం కూడా 48,20,512 కోట్లుగా ఉంది. ఇక బడ్జెట్‌లో వడ్డీచెల్లింపులకుగాను గణనీయంగా కేటాయింపులు ఉన్నాయి. 11,62,940 కోట్లు కేటాయింపులు జరిగాయి. మూలధన సృష్టికి గ్రాంట్ ఇన్ ఎయిడ్ రూపంలో 3,90,778 కోట్లవరకూ ఉంటుందని అంచనావేసారు. ఇక మూలధన ఖాతా కింద మొత్తం 11,11,111 కోట్లుగా వేసారు. ఈ మొత్తం మౌలిక వనరుల వ్యయంగాచూపించారు. ఇక మూలధన వ్యయం కింద 15,01,889 కోట్లుగా ఉంది. రెవెన్యూ లోటు 5,80,201 కోట్లుకాగా జిడిపిలో 1.8శాతంగా ఉంది. ఇక ఆర్థికలోటు మొత్తంగాచూస్తే గత ఏడాది కంటే గణనీయంగా తగ్గింది. గత ఏడాది బడ్జెట్‌లో ఆర్థికలోటు 5.8శాతంగా ఉంటుందని అంచనావేస్తే ఈసారి 4.9శాతానికి తీసుకురాగలమన్న ధీమా పాలకుల్లో కనిపించింది ఇక ప్రాథమిక లోటుపరంగాచూస్తే గత ఏడాది 6,79,346 కోట్లు కాగా ఈఏడాది 4,50,372 కోట్లు మాత్రమేనని తేల్చారు. ఇకస్థూల దేశీయోత్పత్తిపరంగాచూస్తే ఈ ఏడాది జిడిపి 3,26,36,912 కోట్లుగా అంచనావేసారు. ఈమొత్తం గత ఏడాది 2,95,35,667 కోట్లకంటే 10.5శాతం ఎక్కువగా ఉంది. కేటాయింపులపరంగా కూడా రక్షణరంగానికి అత్యధిక కేటాయింపులు జరిపారు. 4.565 లక్షలకోట్లుకాగా తర్వాత గ్రామీణాభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తూ 2,65,808 కోట్లు కేటాయింపులు జరిగాయి. రైతే రాజు అని చెపుతున్న మోడీ సర్కారువ్యవసాయం అనుబంధ రంగాలకు 1.52 లక్షలకోట్లు, హోం ఇతరత్రా వ్యవహారాలకు 1.51 లక్షలకోట్లు, విద్యకు 1.26లక్షలకోట్లు, ఐటిటెలికాం రంగాలకు1.16లక్షలకోట్లు, కేటాయింపులు జరిపారు. తరచూ దేశాన్ని పట్టిపీడిస్తున్న మహమ్మారులనుంచి అధిగమించేందుకు ఆరోగ్యరంగం పరిపుష్టికి మొత్తం 89,287 కోట్లు కేటాయించగా ఇంధనరంగానికి 68,769 కోట్లు కేటాయింపులు జరిగాయి.

## వారం - వర్జ్యం

తేది : 24-07-2024, బుధవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఆషాఢమాసం, దక్షిణాయనం,
గ్రీష్మ ఋతువు, కృష్ణపక్షం,
తదియ ఉ.7.31, చవితి తె.4.40
శతభిషం సా.6.13,
వర్జ్యం : రా.12.06-1.34
దు.ఉ. 11.56-12.48
శుభసమయం : ఉ.6.45-7.15,
సా.6.00-7.30
రాహుకాలం - మ.12.00-1.30

## వార్తాఫలం

**మేషం :** భాగస్వామ్య వ్యాపారాలు లాభిస్తాయి. కొత్త మిత్రులు పరిచయమై సహాయసహకారాలు అందుకుంటారు.

**వృషభం :** పనులలో ఒత్తిడులు ఎదురైన అధిగమిస్తారు. రుణాలు కొంతవరకు తీరుస్తారు.

**మిథునం:** చాకచక్యంతో పనులు సకాలంలో పూర్తి చేస్తారు. గృహనిర్మాణ ఆలోచనలు సఫలీకృతమవుతాయి.

**కర్కాటకం :** కుటుంబ సభ్యులతో ఏర్పడిన విభేదాలు పరిష్కరించు కొంటారు. ఆస్తి వివాదాలు తీరి లబ్ధి పొందుతారు.

**సింహం:** పలుకుబడి కలిగిన వ్యక్తుల పరిచయాలు పెరుగుతాయి. నూతన విద్యా ఉద్యోగవకాశాలు పొందుతారు.

**కన్య :** చిన్ననాటి మిత్రులను కలిసి ఆనందంగా గడుపుతారు. సంఘంలో గౌరవం పొందుతారు.

**తుల :** వ్యక్తిగత సమస్యలు ఎదురై చికాకుపెట్టిన అధిగమిస్తారు. ఆరోగ్యం పట్ల మెలకువ అవసరం.

**వృశ్చికం:** కుటుంబ సభ్యులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించు కొంటారు. వృత్తి, వ్యాపారాలలో స్వల్ప లాభాలు.

**ధనుస్సు:** విలువైన వస్తువులు, ఆభరణాలు కొనుగోలు చేస్తారు. వివాహ, ఉద్యోగయత్నాలు ఫలిస్తాయి.

**మకరం:** వ్యవహారాలలో ఎదురైన ఆటంకాలు తొలుగుతాయి. నూతన ప్రయత్నాలలో తొందరపాటు వద్దు.

**కుంభం:** బంధువులతో ఎదురైన వివాదాలు పరష్కరించుకొంటారు. కాంట్రాక్టులు దక్కుతాయి.

**మీనం :** మానసిక ప్రశాంతత పొందుతారు. ఆర్థిక లావాదేవీలు లాభసాటిగా సాగుతాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



మంగళవారం లోక్‌సభలో బడ్జెట్ ప్రవేశపెడుతున్న కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్

# రైల్వేలకు రూ.2.62 లక్షలకోట్లు

>> సంబంధించిన కేటాయింపులపై విలేకరులతోమాట్లాడారు. బడ్జెట్‌లోరైల్వేకు ఎప్పుడూ లేని విధంగా 2.62 లక్షలకోట్లు కేటాయించామని అన్నారు. ఇందులో రూ.1.08 లక్షలకోట్లు రైల్వేల భద్రతకోసం వినియోగించనున్నట్లు తెలిపారు. పాత ట్రాక్‌ల స్థానే కొత్తవి ఏర్పాటుచేయడం, సిగ్నలింగ్ వ్యవస్థ మెరుగు, ఫ్లై ఓవర్లు, అండర్‌పాస్‌ల నిర్మాణం, కవచ్ వ్యవస్థ ఇన్‌స్టలేషన్ ఇందులో ఉన్నాయన్నారు. అన్నింటికల్లా కవచ్‌కు అధిక ప్రాధాన్యం ఇస్తామన్నారు. ఇటీవలే కవచ్ 4.0కు ఆమోదం లభించిందని సత్వరమే ఏర్పాటుచేస్తామన్నారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న మోడీ సర్కారుకు యుపిఎ హయాంలోరైల్వేకుకేటాయింపులను ఈసందర్భంగా మంత్రి ప్రస్తావించారు. 2014లోరైల్వేలకు కేవలం 35 వేల కోట్లుమాత్రమే కేటాయించారని, ఇపుడు ఆమొత్తం 2.62 లక్షలకోట్లకు పెరిగిందన్నారు. 2014కుముందు గడచిన 60 ఏళ్లలో 20 వేలకిలోమీటర్ల రైల్వేమార్గం విద్యుదీకరించగా గడచిని పదేళ్లలోనే 40 వేల కిలోమీటర్లను పూర్తిచేసినట్లు చెప్పారు. 2014లో సగటున రోజుకు నాలుగు కిలోమీటర్లమేర ట్రాక్‌ల నిర్మాణం జరిగితే ఇపుడు సగటున రోజుకు 14.5 కిలోమీటర్లట్రాకులు నిర్మితమవుతున్నాయన్నారు. మధ్యతరగతిని దృష్టిలో పెట్టుకుని ఒక్కో రైలులో మూడింట రెండొంతులు సాధారణ కోచ్‌లు ఒక వంతు ఎసీ కోచ్‌లు ఉండేలాచూస్తున్నట్లు వైష్ణవ్ చెప్పారు. జనరల్‌కోచ్‌లకు ఉనన డిమాండ్ దృష్ట్యా ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలోనే 2500 అదనపు జనరల్ కోచ్‌లను అందుబాటులోకితీసుకురానున్నామని మరో పదివేల సాధారణ కోచ్‌ల తయారీ చేపట్టనున్నామని చెప్పారు. ఈ రెండింటికీ బడ్జెట్‌లోకేటాయింపులు జరిపినట్లు తెలిపారు. యుపిఎ హయాంలో రైల్వే పరిధిలో 4.11 లక్షలకోట్ల ఉద్యోగాల కల్పన జరిగిందని ప్రధానిమ ఓడీ హయాంలో గడచిన పదేళ్లలోనే 20శాతం అధికంగా ఉద్యోగ కల్పన జరిగిందని రైల్వే మంత్రి అశ్వినివైష్ణవ్‌చెప్పారు.

# కస్టమ్స్ తగ్గింపుతో దిగివచ్చిన బంగారం

>> బంగారం, వెండి వస్తువులు కడ్డీలపై కస్టమ్స్ సుంకాన్ని ఆరుశాతానికి కుదించారు. దీనికి ఐదు శాతం వ్యవసాయ ఇన్‌ఫ్రా అండ్‌డెవలప్‌మెంట్‌సెస్ అదనంగా ఉంటుంది. దీనిపై పసిడిపై చెల్లించే మొత్తం పన్ను 11శాతం అవుతుంది. గతంలో కస్టమ్స్ సుంకం పదిశాతంగా ఉండేది. అగ్రిసెస్‌తో కలిపి 15 శాతం సుంకం చెల్లించాల్సి వచ్చేది. తాజా సవరణతో బంగారంపై చెల్లించేపన్ను 11శాతానికి తగ్గింది. అగ్రిసెస్‌లో ఎలాంటి మార్పురాలేదు. ఇక ప్లాటినమ్, పల్లాడియం, ఓస్మియమ్, రుథేనియం,ఇరిడియం వంటి విలువైన ఖనిజాలపై 15.4శాతంనుంచి 6.4శాతానికి తగ్గించారు. ఈ నిర్ణయంతోభారత్‌నుంచి పసిడి ఆభరణాల ఎగుమతులు గణనీయంగా పెరుగుతాయి. పసిడిపై బడ్జెట్ ఎఫెక్స్‌కూడా వెంటనే చూపించింది. మంగళవారంమ ధ్యాహ్ననికి ఎంసిఎక్స్‌లో పదిగ్రాముల బంగారంధర ఒకదశలో నాలుగువేలు తగ్గి 68,500కిచేరింది వెండి కూడా కిలో 2500 తగ్గి 84,275 రూపాయలవద్దట్రేడ్ అయింది. బడ్జెట్‌లో కస్టమ్స్ సుంకం తగ్గింపుతోబులియన్ మారెనకట్‌లోనూ బంగారం వెండిధరలు తగ్గుముఖంపట్టాయి. బడ్జెట్‌కు ముందు పదిగ్రాముల బంగారం 75,550 రూపాయలుగా ఉంటే బడ్జెట్ తర్వాత 71,060కి పడిపోయింది. అంటే నాలుగు వేల రూపాయలు పైగా క్షీణించింది. అటు వెండిసైతం కిలోకు రూ.91,500కి చేరింది. బడ్జెట్ తర్వాత 87500కిచేరింది.

# మోడీ, నిర్మలమ్మకు ధన్యవాదాలు

>> బడ్జెట్ లో ఏపీకి ప్రత్యేక ఆర్థిక సాయం ప్రకటించారు. రాజధాని అమరావతి అభివృద్ధికి రూ.15 వేల కోట్ల ఆర్థిక సాయం ఇవ్వనున్నట్లు వెల్లడించారు. అవసరాన్ని బట్టి భవిష్యత్తులో మరిన్ని అదనపు నిధులు కేటాయిస్తామని చెప్పారు. "ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, రైతులకు జీవనాడి పోలవరం భారత ఆహార భద్రతకు ఆ ప్రాజెక్టు ఎంతో కీలకమైనది. పోలవరం నిర్మాణం సత్వరం జరిగేలా చూస్తాం" అని నిర్మలమ్మ భరోసానిచ్చారు. ఏపీలో వెనుకబడిన ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వనున్నట్లు నిర్మలమ్మ ప్రకటించారు. రాయలసీమ, ప్రకాశం, ఉత్తరాంధ్ర జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ కింద నిధులు మంజూరు చేస్తామన్నారు. విభజన చట్టం ప్రకారం పారిశ్రామికాభివృద్ధికి ప్రత్యే సహకాంర అందిస్తామని కేంద్రమంత్రి వెల్లడించారు. హైదరాబాద్-బెంగుళూరు పారిశ్రామిక కారిడార్ అభివృద్ధికి ప్రత్యేక నిధులు అందిస్తామన్నారు. విశాఖ-చెన్నై పారిశ్రామిక కారిడార్‌లోని నోడ్‌లకు ప్రత్యేక సాయం చేస్తామన్నారు. కొప్పర్తి, ఓర్వకల్లు పారిశ్రామిక కేంద్రాలకు నీళ్లు, విద్యుత్, రోడ్లు, హైవేల అభివృద్ధికి నిధులు కేటాయిస్తామన్నారు. విశాఖ-చెన్నై కారిడార్‌లో కొప్పర్తికి, హైదరాబాద్- బెంగుళూరు కారిడార్‌లో ఓర్వకల్లుకు నిధులు ఇస్తామని కేంద్ర మంత్రి తెలిపారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్,రాష్ట్ర మానవ వనరుల శాఖా మంత్రి నారాలోకేష్,బిజెపి అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి ఏపీ కేంద్ర బడ్జెట్‌లో భారీ నిధులు కేటాయించిన ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్,అందుకు ప్రోత్సహించిన ప్రధాని నరేంద్రమోడీకి వేర్వేరు ప్రకటనల్లో ధన్యవాదాలు తెలిపారు.

## అమరావతికి రూ. 15 వేల కోట్ల సాయం ప్రకటించిన నిర్మలమ్మ

**విజయవాడ, జులై23,ప్రభాతవార్తప్రతినిధి:** సుదీర్ఘ కాలం నుంచి రాజధాని అభివృద్ధికి నిధుల విషయంలో ఎదురు చూపులు చూస్తున్న ఎపికి కేంద్ర ఆర్థిక ప్రణాళికలో ఊరట లభించింది.రాష్ట్ర విభజన తర్వాత గత ఐదేళ్ల వైఎస్సార్సీ పాలనలో ఆర్థికంగా తీవ్రంగా నష్టపోయిన ఆంధ్రప్రదేశ్‌ను గట్టెక్కించేలా బడ్జెట్‌లో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అనుహ్యంగా మంచికబురు చెప్పారు.ఏపీలోని ఎన్డీఏ ప్రభుత్వానికి ఉత్సాహన్నిచ్చారు. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కేంద్ర బడ్జెట్‌లో ఎపికి ప్రత్యేక ఆర్థిక సాయం ప్రకటించారు. రాజధాని అమరావతి అభివృద్ధికి రూ.15వేల కోట్ల ఆర్థిక సాయం ఇవ్వనున్నట్లు వెల్లడించారు. అవసరాన్ని బట్టి భవిష్యత్తులో మరిన్ని అదనపు నిధులు కేటాయిస్తామని చెప్పారు.ఈ సందర్భంగా విభజన చట్టానికి అనుగుణంగా పోలవరం సత్వర నిర్మాణానికి సంపూర్ణ సాయం అందిస్తామని కేంద్రమంత్రి తెలిపారు. "ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, రైతులకు జీవనాడి పోలవరం. భారత ఆహార భద్రతకు ఆ ప్రాజెక్టు ఎంతో కీలకమైనది. పోలవరం నిర్మాణం సత్వరం జరిగేలాచూస్తాం"అని భరోసా నిచ్చారు. ఎపిలో వెనుకబడిన ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వనున్నట్లు నిర్మలమ్మ ప్రకటించారు. రాయలసీమ, ప్రకాశం, ఉత్తరాంధ్ర జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ కింద నిధులు మంజూరు చేస్తామన్నారు. విభజన చట్టం ప్రకారం పారిశ్రామికాభివృద్ధికి ప్రత్యేక సహకారం అందిస్తామని కేంద్రమంత్రి వెల్లడించారు. హైదరాబాద్-బెంగుళూరు పారిశ్రామిక కారిడార్ అభివృద్ధికి ప్రత్యేక నిధులు అందిస్తామన్నారు. విశాఖ-చెన్నై కారిడార్‌లో కొప్పర్తికి, హైదరాబాద్-బెంగుళూరు కారిడార్‌లో ఓర్వకల్లుకు నిధులుఇస్తామని తెలిపారు.మొత్తానికి నిర్మలమ్మ తన మెట్టినింటి లాంటి ఆంధ్రాకు న్యాయం చేసారని పలువురు రాజకీయవేత్తలు వ్యాఖ్యానించారు. ఆర్థిక మంత్రి నిర్మలమ్మ తన మెట్టినింటిలాంటి ఆంధ్రాకు న్యాయం చేసారని పలువురు రాజకీయ వేత్తలు వ్యాఖ్యానించారు. ఆర్థికమంత్రి తెలుగు కడలు, గతంలో బడ్జెట్‌ల సమయంలో ఆమె మెట్టినింటికి తగిన న్యాయం చేయలేదనే విమర్శలున్నాయి.

## 2వ ప్రమాద హెచ్చరికను దాటి గోదావరి ప్రవాహం

### ధవళేశ్వరం కాటన్ బ్యారేజీ వద్ద సందర్శకుల తాకిడి

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జులై 23, (ప్రభాతవార్త) :** ధవళేశ్వరం బ్యారేజీ వద్ద గోదావరి నది 2వ ప్రమాద హెచ్చరికను దాటి ప్రవహిస్తోంది. వరద ప్రవాహాన్ని చూసేందుకు ఆనకట్ట వద్ద సందర్శకుల తాకిడి అధికమవుతోంది.. ధవళేశ్వరం సిఐ వినయ్‌మోహన్ అప్రమత్తంగా ఉంటూ తమ సిబ్బందితో బందోబస్తు నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం ధవళేశ్వరం బ్యారేజీ వద్ద 14.80 అడుగుల నీటిమట్టం నమోదై ఇంకా పెరుగుతూ వస్తోంది.గోదావరి ఎగువ భద్రాచలం వద్ద రెండో ప్రమాద హెచ్చరిక 51.60 వద్ద స్థిరంగా కొనసాగుతోంది. గోదావరి ప్రవాహం బ్యారేజీ వద్ద 13,57,770 లక్షల క్యూసెక్కులు ప్రవహిస్తోంది.

## అసెంబ్లీ సమావేశాల్లో రసవత్తరంగా

# ప్రశ్నోత్తరాల సమయం

### ల్యాండ్‌టైటిలింగ్ రద్దు, ఆరోగ్య విశ్వవిద్యాలయం పేరుమార్పు బిల్లులు అసెంబ్లీలో ప్రవేశపెట్టిన ప్రభుత్వం

**విజయవాడ,జులై23,ప్రభాతవార్తప్రతినిధి:** అసెంబ్లీ సమావేశాల్లో మంగళవారం ప్రశ్నోత్తరాలు.జీరో ఓవర్‌లు రసవత్తరంగా సాగాయి.రెండో రోజు ఎపి అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమయ్యాయి. రెండో రోజున అసెంబ్లీ సమావేశాల్లో ప్రశ్నోత్తరాలతో పాటు కీలక బిల్లులను ప్రభుత్వం ప్రవేశపెట్టిందడి.ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు బిల్లు, హెల్త్ యూనివర్శిటీకి ఎన్టీఆర్ పేరు మార్చేలా సవరణ బిల్లును ప్రభుత్వం ప్రవేశపెట్టింది. గవర్నర్ ప్రసంగంపై ధన్యవాదాల తీర్మానంపై చర్చ ఈ సమావేశాల్లో చోటు చేసుకున్నాయి. ప్రశ్నోత్తరాల సమయం ఒకరకంగా ఆసక్తికరంగా సాగింది.అధికార పక్షసభ్యులే విపక్షాల సభ్యులు మాదిరిగా ఆయా మంత్రులను నిలదీసారు.గ్రూపు 1 పరీక్ష అక్రమాలపై గత ప్రభుత్వ తీరును ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర తప్పు బట్టారు. గ్రూపు-1 పోస్టుల భర్తీ నియామక పరీక్షపై అసెంబ్లీలో ప్రశ్నించారు. ఎపిపిఎస్సీ అక్రమాలపై సిబిఐ విచారణకు ధూళిపాళ్ల డిమాండ్ చేశారు. సభ్యుల సూచనల మేరకు సిబిఐ విచారణను పరిశీలిస్తామని మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. గ్రూపు 1 పోస్టుల భర్తీ విషయంలో రూ.300కోట్లు అవినీతి జరిగిందని ఎపిపిఎస్సీ అక్రమాలపై సీబీఐతో సమగ్ర విచారణ చేపట్టాలన్నారు. ఈ విషయంపై అసెంబ్లీలో మంత్రి పయ్యావుల కేశవ్ సమాధానమిచ్చారు. గ్రూప్-1 పరీక్ష నిర్వహణలో అక్రమాలు జరిగింది నిజమేనని దీనిపై కోర్టులో విచారణ జరుగుతోందన్నారు. మాన్యువల్ మూల్యాంకనం కాకుండా డిజిటల్ మూల్యాంకనం చేశారని చెప్పారు. దీనిపై అభ్యర్థులు కోర్టుకు వెళ్లారన్నారు. గ్రూపు 1 అక్రమాలపై ప్రభుత్వం కూడా విచారణ కమిటి వేసిందన్నారు. ఆగస్ట్ 31 లోగా నివేదిక వస్తుందని నివేదిక వచ్చిన తర్వాత సభ్యుల కోరిన విధంగా సిబిఐ విచారణపై పరిశీలిస్తామని మంత్రి తెలిపారు. ఈ సందర్భంలో సభలో ప్రతిపక్షం లేనందున తామే ప్రభుత్వాన్ని కొన్ని అంశాలు సూటిగా అడుగుతున్నామని కొందరు సభ్యులు వ్యాఖ్యానించారు. ప్రజా సమస్యలపై అందరు స్పందించాలని, దీనికి అధికార, విపక్షాలనే వ్యత్యాసం ఉండదని స్పీకరు అయ్యన్న పాత్రుడు వ్యాఖ్యానించారు. సభలో వైకాంగ్రెస్ పార్టీ సభాపక్ష నేతగా వైఎస్ జగన్ ఎన్నికైనట్టు ఆ పార్టీ తమకు లేఖ రాసిందని స్పీకరు తెలిపారు.

సభలో లేని వారి ప్రస్తావన, విపక్షంకుడా లేని పార్టీకి నాయకుడు ఏమిటీ అని కొందరు ఎంఎల్ఎలు వ్యాఖ్యానించారు. ఎంఎల్ఎలు బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, తాటిపర్తి చంద్రశేఖర్‌రెడ్డి, వి.విరుపాక్షి తదితరులు గ్రామ వాలంటీర్ల వ్యవస్థపై వేసిన ప్రశ్నలు సభలో స్పీకరు చదివారు. దీనిపై స్పందించిన సాంఘిక సంక్షేమ శాఖా మంత్రి రాష్ట్రంలో గ్రామవాలంటరీ వ్యవస్థ కొనసాగుతుందని, వారి గౌరవ వేతనం పెంచుతామని, త్వరలోనే ఇందుకు సంబంధించిన విధాన నిర్ణయం ఒటుందని తెలిపారు. వేకెన్సీ రిజర్వు ఇన్స్పెక్టర్లు విధుల నిర్వహణపై బిజెపి సభ్యులు విజయకుమార్‌రాజు పెన్మెత్స విష్ణుకుమార్‌రాజు, గ్రూప్- పరీక్షలపై గోరంట్లబుచ్చయ్య చౌదరి, విశాఖలో భూగర్భ మురుగునీటి వ్యవస్థపై జనసేన ఎంఎల్ఏ వంశీకృష్ణ, ఎస్‌సి ఉపప్రణాళికపై బూర్ల రామాంజనేయులు, తంగిరాల సౌమ్య, సొంగా రోహన్‌కుమార్, వర్లకుమార్ రాజాలు ప్రశ్నించారు. గతంలో సిఎం చంద్రబాబు ప్రభుత్వం అమలు చేసిన పథకాలన్ని పునః ప్రారంభిస్తామని సాంఘిక సంక్షేమ శాఖా మంత్రి శ్రీబాల వీరాంజనేయ స్వామితెలిపారు. కేంద్ర ప్రాయోజిత పథకాలపై ఎంఎల్ఏలు కందుల నారాయణరెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, వేగశన నరేంద్రవర్మరాజు,విభజన హామీలపై ఆకేపాటి అమరనాథ్‌రెడ్డి, బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డిలు అడిగిన ప్రశ్నలకు ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ బదులిచ్చారు. తుంగభద్ర ఎగువ కాలువ ఆధునీకరణపై కాలవ శ్రీనివాసులు తదితరులు ప్రశ్నించారు.సభలో వైకాంగ్రెస్ పార్టీ ఎంఎల్‌ఏలు రానందున వారి ప్రశ్నలకు లిఖితపూర్వక బదులను ఆయా మంత్రుల పెషీల నుంచి అందుతాయని స్పీకరు అయ్యన్నపాత్రుడు తెలిపారు.ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు, ఆరోగ్య వర్సిటీ పేరు మార్పు బిల్లులకు ఏపీ అసెంబ్లీ ఆమోదం తెలిపింది. ఏపీ ప్రభుత్వం రెండు కీలక బిల్లులను శాసనసభ ముందుకు తీసుకొచ్చింది.

ఏపీ భూ యాజమాన్య హక్కు చట్టాన్ని (ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్-2022) రద్దు బిల్లును రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ ప్రవేశపెట్టగా, ఆరోగ్యవర్సిటీ పేరు మార్పు బిల్లును ఆరోగ్యశాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రవేశపెట్టగా సభ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. విజయవాడలోని ఆరోగ్య వర్సిటీకి ఎన్టీఆర్ పేరు పునరుద్ధరించారు. ఈ బిల్లులను సభ్యులు ఆమోదిస్తున్నారా అందరు అవునన గానే, ఎవ్వరు వ్యతిరేకించే వారు లేరుగా అని స్పీకరు అయ్యన్న పాత్రుడు వారిని అడిగారు. కాదు అనంగా అంటూ సభ్యులు వ్యాఖ్యానించారు. అయితేసరే,అవును, అవును, ఆమోదించబడ్డా యంటూ స్పీకరు బిగ్గరగా అన్నారు.ఒక్క ఆంగ్ల పదం కూడా వాడకుండా బిల్లులు ఆమోదం పొందినట్లు స్పీకర్ ప్రకటించడాన్ని సభ్యులు అభినందించారు. సభలో స్పీకరు అయ్యన్న పాత్రుడు ప్రశ్నోత్తరాలు.జీరో అవర్ సందర్భం లోను చాలా హుందాగా ప్రవర్తించారు.

---

THE GOVERNMENT OF BODOLAND
Results of 23/07/2024
M.R.P. ₹.2/-

SINGAM SERIES Dr No:4
1st Prize Rs.100000/- 204857
2nd Prize Rs.7000/- 62574
3rd Prize Rs.3500/-
01566 09154 16180 26140 26584
27984 28119 52511 62375 91947
4th Prize Rs.200/-
0643 1605 3466 4878 5259
6376 8023 8426 8606 8890
5th Prize Rs.100/-
0488 0567 1580 1648 3170
4892 6060 7296 7353 9554
6th Prize Rs.50/-
0094 1784 3632 5697 7713 8916
0113 1810 3677 6112 7736 8968
0195 2051 3818 6156 7846 9146
0202 2208 3829 6276 7940 9212
0441 2288 3945 6409 8116 9263
0472 2319 4353 6431 8169 9335
0499 2320 4361 6447 8196 9428
0717 2347 4448 6588 8286 9557
0906 2397 4876 6670 8381 9608
0962 2755 4981 6718 8472 9685
1164 2858 5092 6857 8512 9748
1190 2881 5347 6888 8589 9764
1352 2939 5378 6997 8657 9827
1626 3161 5405 7096 8731 9949
1696 3415 5642 7132 8789 9977
1706 3500 5651 7187 8796
1708 3562 5666 7628 8910

KUIL SERIES Dr No:4
1st Prize Rs.100000/- 057001
2nd Prize Rs.7000/- 30955
3rd Prize Rs.3500/-
05751 19108 20712 23001 29909
31971 47904 60483 65204 73629
4th Prize Rs.200/-
0095 0273 1732 2138 3040
3881 5011 5653 6090 8242
5th Prize Rs.100/-
0218 0767 3304 3921 4569
4834 5382 7115 8532 9581
6th Prize Rs.50/-
0008 1699 3628 5300 7159 8653
0027 1730 3661 5310 7259 8720
0042 1860 3756 5380 7307 8773
0152 1917 3849 5494 7347 8821
0188 2010 4027 5763 7380 8846
0341 2039 4106 5895 7439 8881
0384 2066 4138 6043 7599 8945
0421 2067 4196 6046 7616 8974
0542 2134 4367 6083 7824 9131
0558 2237 4372 6133 8146 9264
0634 2522 4404 6216 8176 9335
0774 2632 4645 6620 8317 9599
0830 2713 4665 6795 8343 9850
0963 3046 4939 6807 8425 9892
1598 3233 4960 6869 8463 9916
1624 3419 5077 7068 8471
1633 3497 5089 7146 8596

ROSA SERIES Dr No:4
1st Prize Rs.100000/- 863328
2nd Prize Rs.7000/- 15271
3rd Prize Rs.3500/-
14334 24451 32475 33503 41805
56930 72421 76705 91912 97604
4th Prize Rs.200/-
0504 0881 1548 2464 4916
5594 7209 7315 8361 9965
5th Prize Rs.100/-
0405 0785 1187 1196 2198
3835 3900 4528 5992 8476
6th Prize Rs.50/-
0063 1785 2923 4777 6573 7825
0436 1836 2959 4851 6672 7896
0567 1907 3022 5301 6711 8046
0580 1938 3031 5664 6772 8049
0927 2030 3275 5719 6786 8281
0941 2057 3628 5752 6787 8303
0996 2069 3642 5821 6906 8364
1012 2083 3665 5861 7007 8649
1016 2110 3675 6065 7259 8811
1050 2173 3898 6096 7313 9250
1074 2195 3975 6121 7389 9259
1153 2442 4060 6137 7404 9276
1174 2538 4302 6223 7602 9290
1280 2623 4509 6282 7648 9588
1410 2674 4584 6439 7721 9593
1582 2709 4653 6451 7741
1625 2875 4742 6524 7819

DEAR SERIES Dr No:4
1st Prize Rs.100000/- 675513
2nd Prize Rs.7000/- 25272
3rd Prize Rs.3500/-
11889 14955 20151 26173 36252
44331 46732 56434 69146 78414
4th Prize Rs.200/-
0260 2805 4508 4618 5634
6627 6737 6787 7180 8632
5th Prize Rs.100/-
0110 0510 0577 4655 5117
5161 6943 7632 7712 9454
6th Prize Rs.50/-
0041 1193 2911 4895 6624 8461
0042 1217 3129 4915 6701 8490
0211 1417 3208 5148 6944 8614
0216 1437 3379 5312 7011 8631
0296 1445 3403 5447 7303 8792
0363 1455 3453 5743 7360 8901
0396 1465 3694 5813 7491 9334
0488 1946 3969 5821 7499 9387
0517 1958 4112 5862 7585 9399
0647 2026 4241 5922 7596 9664
0649 2039 4269 5966 7646 9668
0666 2093 4304 5971 7866 9823
0737 2344 4313 5987 7926 9835
0848 2523 4449 6128 8086 9867
0937 2649 4473 6158 8164 9881
0940 2712 4648 6398 8299
1167 2910 4687 6405 8443

SWARNALAXMI SERIES Dr No:4
1st Prize Rs.100000/- 831549
2nd Prize Rs.7000/- 86608
3rd Prize Rs.3500/-
18267 29180 29977 42842 53612
64419 75270 75643 97257 97948
4th Prize Rs.200/-
0327 4093 4370 4490 5224
7555 8231 8960 9326 9440
5th Prize Rs.100/-
0559 2178 2292 2565 3224
5352 5562 7697 9008 9050
6th Prize Rs.50/-
0004 2165 3779 5622 6927 8400
0257 2307 4025 5692 6937 8438
0407 2348 4061 5852 7175 8477
0477 2697 4119 5869 7232 8527
0541 2712 4168 6068 7272 8563
0832 2806 4231 6071 7278 8603
1216 3162 4361 6214 7300 8836
1245 3165 4379 6272 7418 8902
1319 3257 4430 6290 7434 8974
1451 3303 4556 6420 7435 9081
1616 3390 4576 6427 7450 9212
1715 3425 4710 6429 7460 9285
1820 3541 4742 6536 7497 9344
1883 3644 4975 6598 7804 9381
1927 3728 5198 6704 7979 9677
2024 3738 5363 6710 8277
2091 3770 5442 6712 8368

LION SERIES Dr No:4
1st Prize Rs.100000/- 139917
2nd Prize Rs.7000/- 74722
3rd Prize Rs.3500/-
17572 28512 39254 41249 41473
52156 63527 85239 96458 96990
4th Prize Rs.200/-
1116 3377 4627 5070 5867
6938 7315 8461 8807 9826
5th Prize Rs.100/-
0641 1131 2624 3571 3586
5278 5907 6460 9296 9340
6th Prize Rs.50/-
0201 1824 3120 5251 7163 8862
0237 1851 3160 5253 7201 8947
0252 2506 3265 5304 7348 8994
0443 2519 3334 5415 7428 9057
0468 2526 3472 5470 7446 9129
0482 2536 3608 5544 7544 9282
0606 2595 3638 5760 7558 9320
0655 2636 3858 6001 7637 9339
0697 2656 3883 6259 7756 9368
0776 2678 4411 6262 7821 9640
0968 2705 4546 6413 7837 9664
1001 2772 4638 6437 7874 9736
1038 2827 4839 6553 8052 9901
1370 2922 4870 6687 8156 9951
1379 2948 4938 6774 8177 9989
1395 3087 4982 6996 8192
1480 3109 5076 7162 8679

THE GOVERNMENT OF BODOLAND
Results of 23/07/2024
M.R.P. ₹.2/-

THANGAM SERIES Dr No:4
1st Prize Rs.100000/- 398899
2nd Prize Rs.7000/- 65912
3rd Prize Rs.3500/-
01467 03273 10246 15983 16441
46963 52967 61517 87411 92486
4th Prize Rs.200/-
0660 0893 4543 4760 6394
6843 6861 7247 8407 9286
5th Prize Rs.100/-
0245 0450 0836 1703 3358
5244 5694 7090 7111 8832
6th Prize Rs.50/-
0111 1726 2933 4618 7312 8721
0426 1790 3009 5132 7373 8773
0703 1835 3040 5194 7413 8849
0743 1851 3077 5541 7537 8874
0883 1884 3120 5693 7551 8939
0886 1959 3136 5700 7573 8963
0906 2068 3201 5891 7587 9057
1043 2099 3256 5936 7599 9212
1065 2154 3374 6000 7646 9218
1130 2162 3462 6017 7710 9382
1180 2165 3613 6023 7845 9460
1215 2292 3634 6074 7864 9535
1376 2422 3645 6540 8144 9580
1409 2466 3751 6659 8551 9866
1436 2540 3923 6793 8587 9997
1531 2633 4142 7282 8627
1701 2642 4578 7292 8639

NALLANERAM SERIES Dr No:4
1st Prize Rs.100000/- 361947
2nd Prize Rs.7000/- 62405
3rd Prize Rs.3500/-
00401 21996 27003 28973 34077
66925 70204 70821 75125 97432
4th Prize Rs.200/-
0727 0871 2571 3390 4183
4414 4577 4853 5054 5134
5th Prize Rs.100/-
0119 0300 1469 3126 4766
5442 5685 7382 7581 8059
6th Prize Rs.50/-
0014 1197 3581 4733 7120 8793
0122 1557 3583 4858 7128 8832
0135 1607 3664 4877 7156 8866
0175 1638 3812 4956 7260 9007
0213 1653 3858 5187 7316 9038
0221 1753 3900 5248 7394 9070
0243 1858 3925 5392 7529 9157
0399 1891 4085 5541 7638 9222
0421 1985 4106 5611 7997 9412
0596 2068 4256 5654 8046 9849
0607 2374 4315 5780 8194 9869
0735 2460 4344 5811 8202 9917
0744 2773 4391 6190 8356 9941
0762 3167 4451 6197 8414 9945
0809 3481 4473 6340 8568 9959
1035 3502 4488 6512 8675
1179 3580 4530 7078 8742

KUMARAN SERIES Dr No:4
1st Prize Rs.100000/- 172129
2nd Prize Rs.7000/- 84733
3rd Prize Rs.3500/-
00306 25058 39489 39528 49513
55496 63398 73479 85509 87809
4th Prize Rs.200/-
0499 0931 1205 3024 3262
3594 5908 6586 6928 7898
5th Prize Rs.100/-
0525 0685 1607 4379 6195
8233 8459 8647 8770 9104
6th Prize Rs.50/-
0017 1861 3869 6272 7533 8784
0082 1915 3912 6497 7557 8899
0088 1941 3983 6635 7677 8957
0157 2056 4088 6757 7695 9077
0199 2120 4124 6859 7760 9275
0372 2179 4558 6865 7966 9296
0445 2617 4649 6934 8011 9536
0486 2753 4743 6935 8128 9545
0752 2829 5166 6957 8143 9554
0831 2927 5226 7160 8247 9558
0851 3245 5291 7312 8367 9606
0908 3321 5659 7329 8368 9680
0987 3401 5765 7372 8410 9762
0999 3694 6093 7416 8531 9793
1206 3777 6106 7424 8737 9939
1321 3815 6149 7426 8751
1511 3824 6161 7493 8767

VISHNU SERIES Dr No:4
1st Prize Rs.100000/- 556415
2nd Prize Rs.7000/- 45411
3rd Prize Rs.3500/-
04026 14414 25617 50730 56128
69515 70131 72878 75133 88095
4th Prize Rs.200/-
0059 0186 0253 0401 0703
4099 4792 4872 7431 9280
5th Prize Rs.100/-
0395 1533 1887 2080 3250
3825 5180 5183 6921 9007
6th Prize Rs.50/-
0021 1132 2610 4064 5640 8179
0112 1145 2617 4125 5775 8268
0120 1240 2716 4128 5785 8342
0125 1400 2733 4142 5842 8346
0165 1410 2929 4180 5995 8432
0179 1575 2950 4264 6203 8668
0214 1592 2973 4321 6259 8802
0247 1776 3100 4361 6516 8940
0306 1842 3187 4367 6857 9235
0345 1866 3486 4537 6904 9261
0471 1989 3497 4770 7091 9416
0557 2137 3528 4829 7268 9471
0706 2165 3585 4906 7376 9499
0733 2210 3669 5161 7470 9584
0983 2351 3708 5173 7479 9590
1006 2566 3756 5363 7483
1113 2600 4061 5588 8127

THE GOVERNMENT OF BODOLAND
Results of 23/07/2024
M.R.P. ₹.10/-
DrawDate on:23/07/24

NAGARAJA SERIES Dr No:4
1st Prize Rs.5000/- N 854468
2nd Prize Rs.1000000/- 947849
3rd Prize Rs.7000/- 02749
4th Prize Rs.3500/-
24345 24809 34155 42781 46149
48285 56688 58357 63708 85798
5th Prize Rs.200/-
1268 3911 4528 4572 6139
6451 6627 7571 8016 9432
6th Prize Rs.100/-
0572 1281 1928 1981 2982
3777 4016 6274 6284 8080
7th Prize Rs.50/-
065 151 258 352 445
516 606 787 838 972
8st Prize Rs.100000/- 854468
9st Prize Rs. 50000/- 54468
10st Prize Rs. 30000/- 4468
11st Prize Rs. 1000/- 468
12st Prize Rs. 100/- 68
13st Prize Rs. 10/- 8

FUTURE SERIES Dr No:4
1st Prize Rs.5000/- F 375745
2nd Prize Rs.1000000/- 146624
3rd Prize Rs.7000/- 01317
4th Prize Rs.3500/-
00662 05702 08822 11565 22471
22582 30021 68167 72549 88002
5th Prize Rs.200/-
0107 0730 0745 0834 3334
3854 4308 6197 7121 8639
6th Prize Rs.100/-
0729 0909 1790 2415 5340
5489 6285 8750 9543 9824
7th Prize Rs.50/-
090 179 247 364 485
563 644 728 816 925
8st Prize Rs.100000/- 375745
9st Prize Rs. 50000/- 75745
10st Prize Rs. 30000/- 5745
11st Prize Rs. 1000/- 745
12st Prize Rs. 100/- 45
13st Prize Rs. 10/- 5

24-7Pg3exHMNWJQEK11111VJA.qxd:24-7Pg3exHMNWJQEK.qxd 01/01/01 7:44 AM Page 1



# ప్రతిపక్షహోదా రాని ఓటమిని ప్రజలు జగన్‌కు కట్టబెట్టారు

## మంత్రి నారా లోకేష్

**అమరావతి, జులై 23, ప్రభాతవార్త ప్రతినిధి:** పులివెందుల ఎమ్మెల్యే వైఎస్ జగన్‌కు ఇంకా తత్వం బోధపడినట్టు లేదని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. 50 రోజుల ప్రభుత్వంలో మేం భయంతో ఉండటం కాదు.. ప్రజల పట్ల రాష్ట్రం పట్ల బాధ్యతతో ఉన్నామని మంత్రి లోకేష్ పేర్కొన్నారు. మీరే ఇంకా భ్రమల్లో ఉన్నారని తెలుసుకోండి..అని లోకేష్ వ్యాఖ్యానించారు. మీ మాటల్లో, చేష్టల్లో, కుట్రల్లో అడుగడుగునా అధికారం దూరం అయ్యిందనే మీ బాధ కన్పిస్తోందన్నారు. అక్రమార్జన ఆగిపోయిందనే ఆవేదన కన్పిస్తోందని మంత్రి లోకేష్ అన్నారు. ఉనికి చాటుకోలేకపోతున్నామనే నిస్పృహ మీలో కన్పిస్తోంది..అంటూ లోకేష్ కామెంట్ చేశారు. అక్రమార్జన పండటం లేదనే ఫ్రస్టేషన్ కన్పిస్తోందని, ప్రజల్లో ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందనే ఉక్రోసం కన్పిస్తోందని అన్నారు. ప్రతిపక్ష హోదా కూడా రాని స్థాయి ఓటమిని ప్రజలు కట్టబెట్టారన్నారు. దానికికారణాలు ఇప్పటికైనా తెలుసుకోండి జగన్ ..అని అన్నారు. వాస్తవాలు అంగీకరించండి , 'తాను పట్టిన కుందేలుకు మూడే కాళ్లు' అన్న చందంగా ఉంటే మొన్న ఎన్నికల్లో 151లో 5 మాయం అయ్యిందని, ఇపుడు 11లో ఒకటి మాయం అవుతుందన్నారు. శిశుపాలుడు ఎవరో?..ఎవరి పాపం పండిందో;? మొన్న ప్రజలే తేల్చిచెప్పారన్నారు. అయిదేళ్లపాటు మీరు సాగించిన విధ్వంసాన్ని 50 రోజుల్లోనే మా 'కూటమి' ప్రభుత్వం తుడిచెయ్యలేదంటూ మీరు చేసే విషప్రచారం ప్రజామోదం పొందదు..అని మంత్రి లోకేష్ వ్యాఖ్యానించారు. ఇక భయం గురించి అంటారా?.. ప్రజలు నిండు మనసుతో ఆశీర్వదించిన మాకెందుకు భయం? అని అన్నారు. ఎవరిని చూసి భయం? అని నిలదీశారు. మీ తీరు చూస్తుంటే ..మొన్నటి ఓటమి భయం మిమ్మల్ని తీవ్రంగా వెంటాడుతున్నట్టు స్పష్టంగా కన్పిస్తోందని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.

# గ్రామాలను ముంచెత్తుతున్న గోదావరి



నీటమునిగిన శ్రీరామగిరి గ్రామం

## ముంపు గ్రామాలను ఖాళీచేయిస్తున్న అధికారులు

## పునారావాస కేంద్రాలకు తరలిరావాలని ఆదేశాలు

## రంగంలోకి దిగిన ఎన్.డి.ఆర్.ఎఫ్-ఎస్.డి. ఆర్.ఎఫ్-రెడ్ క్రాస్

**చింతూరు జులై 23 ప్రభాతవార్త** గోదావరి-శబరినదుల ఉగ్రరూపందాల్చటంతో లోతట్టు ప్రాంతాల ప్రజలకు కంటిమీద కునుకులేకుండా పోయింది.గోదావరిలో వరద ఉధృతికి ,శబరి నది ఉగ్రరూపం తోడుకావటంతో లోతట్టు గ్రామాలు జలమయం అయ్యాయి.గత ఐదురోజులుగా ముంపు గ్రామాల్లో పరిస్థితి భయానకంగా మారింది.భద్రాచలం వద్ద గోదావరి నది నీటి మట్టం మంగళవారం మధ్యాహ్నానికి 52 అడుగులకు దగ్గరగా చేరి క్రమంగా తగ్గుతుంది.చింతూరు వద్ద శబరి నది క్రమ క్రమంగా పెరుగుతూ 42 అడుగులకు చేరింది.రెండు నదులు పోటెత్తటంతో లోతట్టు గ్రామాలు నీటమునిగాయి.వి.ఆర్.పురం మండలంలోని శ్రీరామగిరి, పోచవరం, ఒడ్డు గూడెం,కూనవరం మండలంలోని శబరికొత్త గూడెం, కూవరం మండల కేంద్రం లోని చేపల వీధి, సినిమాహాల్ ప్రాంతం నీటమునగా, కూనవరం మండల కేంద్రం నుంచి వి.ఆర్.పురం మండలా కేంద్రాన్ని కలిపే శబరి నదిపై ప్రధాన వంతెన మరో రెండు అడుగులు వరద పెరిగితె మునిగిపోయే పరిస్థితి.చింతూరు మండలంలోని ఎజి కొడేరుగుంపు గ్రామాల్లో వరదనీరు ఇళ్ళలోకి చేరింది.వందలాది గ్రామాలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి.రహదారులన్ని నీటమునగటంతో యన్.డి.ఆర్.యఫ్,యస్.డి.ఆర్.యఫ్,రెడ్ క్రాస్ టీమ్‌లు రంగంలోకి దిగి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు.ముంపుకు గురయ్యే గ్రామాల ప్రజలు సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్ళలని,పునారావాస కేంద్రాల్లో తలదాచుకోవాలని అధికారులు,రెవెన్యూ పోలీసుశాఖల ద్వారా ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు. రహదారులన్ని జలమయం కావటంతో పాటు చింతూరు ,కూనవరం,వి.ఆర్.పురం,ఎటపాడ మండలాను కలిపే అన్ని రహదారులు నీట మునిగాయి.భద్రచలం వద్ద కరట్ట నిర్మాణంలో ఉండటంతో ముంపు మండలాలతో పాటు ఛత్తీస్‌ఘడ్,ఒరిస్సాలను భద్రాచలంతో కలిపే జాతీయ రహదారి(యన్.హెచ్.30)ని తత్కాలికంగా మూసివేశారు . గత మూడు రోజులుగా యన్.హెచ్.30,యన్.హెచ్.326 వరదనీటిలో మునిగి పోవటంతో వందలాది లారీలు ,బస్సులు ఎక్కడవి అక్కడే నిలిచిపోయాయి. ముందుకుపోయే మార్గం లేక,,వెనక్కు వెళ్ళే దారిలేక వందలాది మంది ప్రజలు రోడ్లపై బిక్కు బిక్కు మంటున్నారు.మంళవారం వర్షం కూడా కాస్త శాంతించటంతో అధికారులు పడవలు, లాంచిల ద్వారా సహాయకసామాగ్రిని తరలిస్తున్నారు. మొత్తం నాలుగు మండలాల్లో గోదావరి, శబరి వరదల కారణంగా 177 గ్రామాలు వరద ప్రభావానికి గురవుతాయని గుర్తించిన అధికారులు ఇప్పటికే 149 పునారావసకేంద్రాలను సిద్దంగా ఉంచారు.కొన్ని చోట్ల ముంపు గ్రామాల ప్రజలు పునారావ కేంద్రాలకు తరలివెళ్ళగా కొన్ని చోట్ల ఎగువ ప్రాంతాల్లో తాత్కలిక గూడారాలు ఏర్పాటు చేసుకుంటున్నారు.ఇప్పటికే ఐదు రోజులుగా వరద భయం వెంటాడుతుండటంతో ముంపు మండలాల్లో ప్రజలు తీవ్ర ఆందోళన చెందుతున్నారు.ఒకవైపు ప్రాజెక్టులు నిండుకులా ఉండటంతో ,ఇప్పుడే పరిస్థితి ఇలా ఉంటే ఆగష్టు నెలలో ఎలాంటి పరిస్థితి ఎదుర్కోవలసి వస్తుందో అనే ఆందోళన మొదలైంది.16 ఆగష్టు 1986లో భద్రాచలం వద్ద



పడవలపై గ్రామాలకు ఐఎయస్ అధికారులు

గోదావరికి అత్యధిక వరద 75.6 అడుగుల మేర వరద వచ్చి దాదాపు 27.02లక్షల క్యూసెక్కుల వరద వచ్చింది.అప్పుడు పోలవరం బ్యాక్ వాటర్ లేదు.పైన కాళేశ్వరం,మేడిగడ్డ లేవు.ఇప్పుడు పైన ప్రాజెక్టులు నిండుకుండలను తలపిస్తుంటె ,దిగువన పొలవరం ఎగపోటుతో జరుగుతున్న పరిణామాలు,వాతవరణ శాఖ హెచ్చరికలు, అధికంగా నమోదు అవుతున్న వర్షపాతం, 2022లో భద్రాచలం వద్ద 71.3 అడుగుల మేర వచ్చిన వరద అప్పటి గోదావరి వరద సృష్టించిన వరద భీభత్సంతో ఆ భయం ఇంకా ముంపు మండలాల ప్రజల కళ్ళలోనే కనిపిస్తుంది. ఇటువంటి భయాలతో ముంపు ప్రాంతాల ప్రజలు బిక్కు బిక్కు మంటూనే కాలం వెళ్ళదీసినా ఈ పరిస్థితి సెప్టెంబర్ చివర వరకు ఉండే అవకాశం ఉంది.వరదలు వస్తె చేతిలో పనిఉండదు.

చిల్లి గవ్వ సంపాదన ఉండదు.ఎక్కడికి వెళ్ళటానికి ఉండదు.నిత్యం భయంతో బిక్కు బిక్కు మంటూ గడపాల్సిన పరిస్థితి.ఎంత మంది ప్రభుత్వ అధికారులు ఉన్నా,ఎన్ని ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకున్నా గూడుచేదురుతున్న లక్షమందికి పూర్తి స్థాయిలో న్యాయం చేసే పరిస్థితి లేదు.

# తిరుమల సమాచారం

## భక్తులకు సౌకర్యవంతంగా సేవలు

### - కల్యాణకట్టలో శుభ్రతపై ఇఒ శ్యామలరావు తనిఖీ



**తిరుమల,జులై 23ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలకు వస్తున్న భక్తులకు సౌకర్యవంతంగా తలనీలాలు తీసే కల్యాణకట్టలో సదుపాయాలు కల్పించాలని, ఎప్పటకప్పుడు శుభ్రతపై చర్యలు తీసుకోవాలని టిటిడి ఇఒ జె.శ్యామలరావు అధికారులను ఆదేశించారు. కల్యాణకట్టలో క్షురకులు తలనీలాలు తీసిన తరువాత అక్కడ పడిన వెంట్రుకలను, తడి లేకుండా చూడాలన్నారు. కాలువల్లో ఎలాంటి చెత్తాచెదారం పేరుకుపోకుండా శుభ్రం చేయాలని సూచించారు. పరిశుభ్రతకు ప్రాధాన్యత నివ్వాలని, అక్కడ భక్తులకు వేడినీరు. కొళాయిలు బాగుండాలని అన్నారు. టిటిడి ఇఒగా బాధ్యతలు చేపట్టిన తరువాత మంగళవారం సాయంత్రం టిటిడి జెఇఒ గౌతమి, ఎస్ఇ 2 జగదీశ్వర్‌రెడ్డి, కల్యాణకట్ట అదికారులతో కలసి తనిఖీలు చేశారు. క్షురకులు భక్తులతో వ్యవహరిస్తున్నతీరు, భక్తితో తలనీలాలు తీయాలని సూచించారు.

## పద్మావతి అమ్మవారి సేవలో తెలంగాణ గవర్నర్ రాధాకృష్ణన్



**తిరుమల, జులై 23ప్రభాతవార్తప్రతినిధి:** తిరుచానూరు శ్రీపద్మావతి అమ్మవారిని మంగళవారం సాయంత్రం తెలంగాణా, జార్ఖండ్ రాష్ట్రాల గవర్నర్ రాధాకృష్ణన్ దర్శించుకున్నారు. ఆలయం వద్ద ఆయనకు పద్మావతిఅమ్మవారి ఆలయ డిప్యూటీ ఇఒ గోవిందరాజన్,ఆలయ అర్చకులు స్వాగతం పలికి దర్శనం చేయించారు. అమ్మవారి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆలయం వెలుపలకు వచ్చిన గవర్నర్ రాధాకృష్ణన్‌కు బిజెపి నాయకులు గుండాల గోపీనాథరెడ్డి, తొండమనాటి సుబ్రమణ్యంరెడ్డి, మల్లారపు రవిప్రసాద్, సుబ్రమణ్యంయాదవ్, దీపక్‌యాదవ్, జయంత్‌కుమార్, మణి పుష్పగుచ్చం అందజేసి దుశ్శాలువతో సన్మానించారు. అమ్మవారి చిత్రపటాన్ని బహుకరించారు.

# ఉమ్మడి ప్రకాశం జిల్లాను కేంద్రం వెనుకబడిన జిల్లాల జాబితాలో చేర్చటం పట్ల నేతల హర్షం

## -సిఎం చంద్రబాబును కలిసిన మంత్రులు, ఎమ్మెల్యేలు

**అమరావతి, జులై 23, ప్రభాతవార్త ప్రతినిధి:** కేంద్ర ప్రభుత్వం ఉమ్మడి ప్రకాశం జిల్లాను వెనుకబడిన జిల్లాల జాబితాలో చేర్చటంపై జిల్లా మంత్రులు, టిడిపి ఎమ్మెల్యేలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ బాల వీరాంజనేయస్వామి, విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎమ్మెల్యేలు ఏలూరి సాంబశివ రావు, కందుల నారాయణరెడ్డి, బిఎన్ విజయ్‌కుమార్, డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి, ముత్తుముల అశోక్‌రెడ్డి, ఎంఎం కొండయ్య, ఇంటూరి నాగేశ్వరరావు ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం మంత్రులు డాక్టర్ డోలా శ్రీబాలవీరాజనేయస్వామి, గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ, ఉమ్మడి ప్రకాశం జిల్లాను వెనుకబడిన జిల్లాల జాబితాలో చేర్చిన కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు అని అన్నారు. ప్రకాశం జిల్లా అభివృద్ధికి ఎన్డీయే కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిధులతో జిల్లాను అన్నివిధాలా అభివృద్ధి చేస్తామని అన్నారు.



మంగళవారం సిఎంను కలిసిన ఉమ్మడి ప్రకాశం జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలు

# సబ్‌కలెక్టరేట్‌లో కాలిన ఫైల్స్‌పై సిఐడి దర్యాప్తు

## పోలీసుల అదుపులో రెవెన్యూశాఖ కీలక అధికారులు, వేర్వేరుగా అనుమానితుల విచారణ, సెల్‌ఫోన్లు, కాలిన ఫైల్స్ సీజ్

**మదనపల్లె, జులై 23 ప్రభాతవార్త :** అన్నమయ్యజిల్లా మదనపల్లె సబ్‌కలెక్టరేట్ కార్యాలయంలో చోటు చేసుకొన్న అగ్ని ప్రమాదంలో కీలకమైన డాక్యుమెంట్లు, రికార్డులు, కంప్యూటర్లు దగ్ధమైన విషయం తెలిసిందే. ఈ ఘటనపై రెండవ రోజు మంగళవారం సిఐడి ఛీఫ్ రవిశంకర్ అయాన్నర్ ఆధ్వర్యంలో పోలీసులు ముమ్మరంగా దర్యాప్తు జరుపుతున్నారు. ఈ దర్యాప్తులో సబ్‌కలెక్టరేట్‌లో గతంలో విధులు నిర్వహించిన ఆర్డీఓ ఎంఎస్.మురళి, ప్రస్తుత ఆర్డీఓగా ఉన్న హరిప్రసాద్‌ను పోలీసులు అదుపులోకి తీసుకొన్నారు. దీంతో పాటు సబ్‌కలెక్టరేట్‌లో 22-ఏ విభాగానికి సంబంధించి విధులు నిర్వహిస్తున్న సీనియర్ అసిస్టెంట్ గౌతంతేజ్‌ను, కిందిస్థాయి సిబ్బందిని అదుపులోకి తీసుకొని వేర్వేరుగా విచారణ చేపడుతున్నారు. వీరు వినియోగిస్తున్న సెల్‌ఫోన్లు సీజ్ చేయడం జరిగింది. అదే విధంగా అగ్నిప్రమాదంలో అరకొరగా కాలిన డాక్యుమెంట్లును క్షుణ్ణంగా పరిశీలించి సీజ్ చేయడం జరిగింది. జిల్లా ఎస్పి విద్యాసాగర్‌నాయుడు, జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్, ఏఎస్పి రాజ్‌కమల్ ఆధ్వర్యంలో పోలీసులు వివిధ బృందాలుగా ఏర్పడి అగ్ని ప్రమాదానికి బాధ్యులుగా పేర్కొంటున్నవారిని వేర్వేరు చోట్ల ముమ్మరంగా విచారణ చేపడుతున్నారు. చిత్తూరు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో రాయచోటి ఆర్డీఓ రంగస్వామి, డిఆర్‌ఓ సత్యనారాయణ, రాజంపేట ఆర్డీఓ మోహన్‌రావులు వేర్వేరుగా మదనపల్లె రెవెన్యూ డివిజన్ పరిధిలోని తహశీల్దార్ కార్యాలయాల్లో రెవెన్యూ అధికారులను ముమ్మరంగా విచారణ చేపడుతున్నారు. మదనపల్లె డివిజన్ పరిధిలోని 22-ఏ విభాగానికి సంబంధించిన భూములు, డికెటి భూముల వివరాలు, ఇటీవల కబ్జాలకు



గురైన భూముల వివరాలు, ఎన్‌ఓసి ఇచ్చిన వివరాలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. అగ్ని ప్రమాద ఘటనలో మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి హస్తం ఉందంటూ పలు ఆరోపణలు రావడంపైన సిఐడి అధికారులు ఆ కోణంవైపు కూడా ముమ్మరంగా దర్యాప్తు చేస్తున్నారు. ఆయన ప్రధాన అనుచణునిగా మదనపల్లెలో ఉంటున్న రైస్‌మిల్ మాధవరెడ్డిని కూడా అదుపులోకి తీసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిసింది. వారి స్వగృహంలో ఉన్న కీలక డాక్యుమెంట్లు కూడా స్వాధీనంచేసుకొంటున్నట్లు తెలిసింది. మాధవరెడ్డిని పోలీసులు అదుపులోకి తీసుకొన్నారన్న వార్త డివిజన్ పరిధిలో దావాలంగా వ్యాపించడంతో వైకాపా కీలక నేతల్లోనూ,రెవెన్యూ అధికారుల్లో భయాందోళనల నెలకొంది. మదనపల్లె సబ్‌కలెక్టరేట్ అగ్నిప్రమాదంపై స్వయాన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జోక్యం చేసుకొని సీరియస్ కావడంపట్ల ఈ ఘటనపై నిగ్గు తేల్చేందుకు సిఐడి, పోలీసు, రెవెన్యూ ఉన్నతాధికారులు ముమ్మరంగా దర్యాప్తులు చేపడుతున్నారు. డిఎస్‌పి కార్యాలయంలో దర్యాప్తు చేపడుతున్నట్లు తెలిసింది. కోట్లాది రుపాయల భూములకు సంబంధించి కీలకమైన డాక్యుమెంట్లు అగ్నికి ఆహుతి కావడం పట్ల ప్రజాసంఘాలు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు కూడా తీవ్రంగా ఆరోపిస్తున్నారు. రెండు రోజుల్లో ఈ ప్రమాద ఘటనపై సిఐడి నిగ్గు తేల్చనున్నట్లు తెలుస్తోంది. అంతేకాకుండా అగ్నిమాపక, ట్రాన్స్‌కో శాఖలకు చెందిన ఉన్నతాధికారులు కూడా ఈ అగ్నిప్రమాదంపై రెండు రోజులుగా సబ్‌కలెక్టరేట్‌లో దర్యాప్తు చేస్తున్నారు. అన్నమయ్య, చిత్తూరు, అనంతపురం జిల్లాలకు చెందిన కీలకమైన అధికారులు అందరూ ఈ దర్యాప్తులో నిమగ్నమై ఉన్నారు. దర్యాప్తు సమయంలో సబ్‌కలెక్టరేట్ లోకి మీడియాను అనుమతించలేదు. చిత్తూరు జిల్లాలోని పుంగనూరు తహశీల్దార్ కార్యాలయంలో కూడా డిఎస్‌పి విష్ణురఘువీర్ ఆధ్వర్యంలో దర్యాప్తు చేపట్టారు.

# విధినిర్వహణలో నిర్లక్ష్యం వహించిన హెడ్ కానిస్టేబుల్ సస్పెన్షన్

### సిఐ, ఎస్ఐలకు మెమోలు జారీ చేసి వివరణ కోరిన తిరుపతి ఎస్పీ సుబ్బరాయుడు

**పాకాల, జులై 23, ప్రభాతవార్త** తిరుపతి జిల్లా పాకాల మండలం, పాకాల పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం టిడిపి, వైసిపి శ్రేణుల మధ్య జరిగిన ఘర్షణ సంఘటనలపై జిల్లా ఎస్పి సుబ్బరాయుడు సీరియస్ అయ్యారు. ఈ ఘటనలకు సంబంధించి ముందస్తు సమాచారాన్ని ఉన్నతాధికారులకు ఇవ్వడంలో నిర్లక్ష్యం వహించిన స్పెషల్ బ్రాంచ్ హెడ్ కానిస్టేబుల్ ఎం. సుబ్రమణ్యం రెడ్డిని జిల్లా ఎస్పి ఎల్. సుబ్బరాయుడు సస్పెండ్ చేస్తూ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. సదరు ఎస్‌బి హెడ్ కానిస్టేబుల్ విధుల్లో నిర్లక్ష్యం వహించినట్లు ప్రాథమిక విచారణలో తేలడంతో ఎస్పీ సస్పెండ్ చేశారు. అదే విధంగా జరిగిన సంఘటనలకు సంబంధించిన సమాచారాన్ని పై అధికారులకు తెలియజేయకుండా విధులలో నిర్లక్ష్యం వహించిన పాకాల ఇన్చార్జి సిఐ ఏ. శ్రీరాముడు, ఎస్ఐలు ఎస్. ఇషాక్ భాష, ఆర్. లోకేష్ కుమార్‌లకు మెమో జారీ చేసి ఘటనపై తక్షణమే వివరణ ఇవ్వాలని ఎస్పీ కోరారు. క్రమశిక్షణకు మారుపేరైన పోలీస్ శాఖలో సిబ్బంది వారి విధులు సక్రమంగా నిర్వర్తించకుండా, అలసత్వం వహిస్తే ఉపేక్షించేది లేదని ముఖ్యంగా నిర్లక్ష్యం జవాబుదారీతనం లోపిస్తే అట్టి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఇలాంటి ఘటనలు పునరావృతం కాకూడదని జిల్లా ఎస్పి సుబ్బరాయుడు హెచ్చరించారు.


ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
రహదారుల మరియు భవనముల శాఖ
నెం.4(2)/టి.ఓ./2024-25. ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు నోటీసు తేది: 18.07.2024
2024-25 సంవత్సరమునకు కోర్టు భవనాలు నిర్మాణం మరియు మరమ్మతులు నిమిత్తం మొత్తం 2 పనులకుగాను అంచనా విలువ : రూ.25.80 లక్షలకు టెండర్లు కోరడమైనది. టెండరు షెడ్యూల్ డౌన్‌లోడ్ చేసుకొనుటకు తేది: 25.07.2024 మ.3.00గం. నుండి. ఇతర వివరాలను www.eprocurement.gov.in నుండి పొందవచ్చును. ఫోన్: 08672-252500.
సం/-. కార్యనిర్వాహక ఇంజనీరు, (ర.భ) శాఖ, మచిలీపట్నం.
DIPR.No. 13744/CL/Advt/1/1/2022-23 తేది: 23.07.2024


# బాధితులకు బాసటగా.. సమస్యల పరిష్కారానికి తక్షణ పరిష్కారం

## -వెల్లువలా తరలివచ్చిన బాధితులు -'ప్రశ్నిస్తే కేసులు!..' అనేలా గతపాలన సాగింది: మంత్రి కొల్లు రవీంద్ర

**అమరావతి, జులై 23, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రశ్నిస్తే చాలు.. కేసు.. ఎదురిస్తే దాడి ..అనేలా సాగిన జగన్‌రెడ్డి అరాచకాలపై



మంగళవారం టిడిపి కేంద్ర కార్యాలయంలో ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తున్న మంత్రి కొల్లు రవీంద్ర

తక్షణ చర్యలు తీసుకోవాలని గనులు, భూగర్భ, ఎక్జైజ్‌శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అధికారులను ఆదేశించారు. మంగళవారం టిడిపి కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదర్బార్‌లో టిడిపి సీనియర్ నాయకులు, జాతీయ ఉపాధ్యక్షుడు కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డితో కలిసి నరపజాదర్బార్‌లో మంత్రి పాల్గొన్నారు. వందలాదిగా తరలివచ్చిన జగన్‌రెడ్డి ప్రభుత్వ అరాచక పాలనా బాధితులతో మాట్లాడారు. వారి నుంచి వినతులు స్వీకరించారు. ఎక్కువగా భూ ఆక్రమణలు, గనులు మైనింగ్ దోపిడీలపైనే ఫిర్యాదలు రావటం పట్ల ఆశ్చర్యం వ్యక్తం చేవారు. తప్పులు చేసి తిరిగి కేసులు పెట్టినట్టు పలువురు బాధితులు పేర్కొనటంతో మంత్రి అధికారులతో మాట్లాడారు. భీమవరం నియోజకవర్గం వీరవాసరం మండలం మత్స్యపురికి చెందిన మహిళ గల్ఫ్ దేశాల్లోని మస్కట్ ఉద్యోగం కోసం వెళ్లి గత ఏడాదిగా అక్కడే చిక్కుకుపోయింది. ఆమెను తిరిగి స్వస్థలానికి రప్పించేందుకు ఎన్నారై టిడిపి నేతలతో మాట్లాడి సమస్య వివరించారు. గురజాల నియోజకవర్గం పిడుగురాళ్లకు చెదిన కోమరగిరి శివమ్మ, రెండో కుమారుడిని ఆమె కోడలు తన ప్రియుడితో కలిసి హత్య చేయించింది. కేసు నమోదు చేయకుండా పోలీసులు తాత్సారం చేస్తుండటంతో పల్నాడు జిల్లా ఎస్పీతో మంత్రి మాట్లాడి కేసు నమోదు చేసి నిందితులను అరెస్టు చేయాలని ఆదేశించారు. పాలకొండ నియోజకవర్గం పరిధిలోని బామిని మండలి బాలేరు గ్రామ పంచాయతీలో వైసిపి నాయకులు అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్నారు. ఎపి నుంచి ఇసుక ఒడిసాకు తరలించి అమ్ముకుంటున్నారు. దాన్ని ప్రశ్నించినందుకు టిడిపి నాయకుడు గోవిందరావు అతని భార్య, కుటుంబ సభ్యులపై తప్పుడు కేసులు పెట్టి వేధిస్తున్నారు. జిల్లా కలెక్టర్‌కు విషయం వివరించి అక్రమ ఇసుక తరలింపు అడుకోవాలని, అక్రమల కేసుల విషయంలో చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. అదేసమయంలోన నామినేటెడ్ పదవులకోసం వచ్చిన పార్టీ కార్యకర్తల నుంచి వినతులు స్వీకరించారు. ప్రజలకు మెరుగైన పాలన అందింటచమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని మంత్రి అన్నారు. అధికారంలోకి వచ్చిన రోజు నుండి రాష్ట్రంలో నూతన అధ్యాయం మొదలైందన్నారు. గతంలో ప్రజల సమస్యలు పట్టించుకునే నాధుడే లేకుండఆ పోయారాని, కానీ, సిఎం చంద్రబాబునాయుడు ఆలోచన ఎపుడూ ప్రజల కోసమేనని మరోసారి నిరూపించుకున్నారని అన్నారు. మంత్రులకు ఎన్నిపనులున్నా ప్రతిరోజూ పార్టీ కార్యాలయంలో అందుబాటులో ఉండాలని నిర్ణయించటం ప్రజల పట్ల మా ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమని అన్నారు. వచ్చిన వారిలో ఎక్కువ మంది అక్రమ కేసుల బాధితులే ఉన్నారన్నారు.


भारत सरकार
कारपोरेट कार्य मंत्रालय
त्वरित कॉर्पोरेट समापन प्रसंस्करण केंद्र (सी-पेस),
आई.आई.सी.ए. बिल्डिंग, 7वीं मंजिल,
प्लाट P-6,7,8, से.-5, आई.एम.टी. मानेसर, गुड़गांव,
हरियाणा - 122050.
Email: roc.cpace@mca.gov.in

భారత ప్రభుత్వం
కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ
సెంటర్ ఫర్ ప్రాసెసింగ్ యాక్సిలరేటెడ్ కార్పొరేట్ ఎగ్జిట్ (C-PACE)
IICA బిల్డింగ్, 7వ అంతస్తు, ప్లాట్ P-6,7,8, సెక్టార్-5, IMT మనేసార్, గుర్‌గావ్, హర్యానా-122050
ఇ-మెయిల్: roc.cpace@mca.gov.in

ఫారం నం. STK-6
బహిరంగ ప్రకటన
(2013, కంపెనీల చట్టం యొక్క సెక్షన్ 248 యొక్క ఉప సెక్షన్ (4) మరియు ఉప సెక్షన్ (2)కు అనుసరించి మరియు కంపెనీల యొక్క నిబంధన 7 (కంపెనీల యొక్క రిజిస్టర్ నుండి కంపెనీల యొక్క పేర్లు తొలగింపు) నిబంధనలు, 2016)
బహిరంగ ప్రకటన: ROC/C-PACE/STK-2/248(2)/2024-25/465 తేది :- 03.07.2024
రిఫరెన్స్ :
1) కంపెనీల చట్టం, 2013 యొక్క సెక్షన్ 248 క్రింద ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కంపెనీలు (6) యొక్క పేర్లు తొలగింపు లేదా కొట్టివేయడం విషయంలో. వాటికి సంబంధించి:

| క్ర.సం. | పని వివరణ | CIN | కంపెనీ పేరు |
|---|---|---|---|
| 1 | AA8511705 | U62099AP2023PTC112541 | టామ్‌బోట్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 2 | AA8617705 | U86909AP2023PTC111306 | ప్రాజెక్ట్ క్యూర్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 3 | AA8767555 | U15130AP2021PTC119364 | క్రైండ్‌ట్రూత్ అగ్రో ప్రోడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 4 | AA8585132 | U45309AP2020PTC116699 | అర్బన్ ఎడ్జ్వైర్ బిల్డ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ |
| 5 | AA8283162 | U92419AP2018PTC109665 | రవిప్రియ ప్రోజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 6 | AA8058991 | U74999AP2017PTC107335 | AMG ఇన్నొవేషన్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ |

2) పైన పేర్కొనబడిన కంపెనీల నుండి కంపెనీల యొక్క రిజిస్ట్రార్‌కు కంపెనీల చట్టం 2013 యొక్క 248(2) సెక్షన్ క్రింద కంపెనీల యొక్క రిజిస్టర్ నుండి వారి పేరు(లు) తొలగించడానికి దరఖాస్తులు అందాయని ఇందుమూలముగా ప్రకటన ఇవ్వడమైనది. వారి కంపెనీ ఇన్‌కార్పొరేషన్ తర్వాత ఒక సంవత్సరంలోపుగా వ్యాపారం ప్రారంభించడంలో విఫలమైన కారణం కానీ లేదా ముందు వెనువెంట వచ్చే రెండు ఆర్థిక సంవత్సరాల కాలానికి ఎటువంటి వ్యాపారం లేదా నిర్వహణ నిర్వర్తించకపోవడం కారణం కానీ, మరియు అటువంటి కాలంలో నిద్రాణమైన కంపెనీ స్థితి పొందడానికి కారణంగా కానీ కంపెనీల చట్టం 2013 యొక్క 455 సెక్షన్ క్రింద ఎటువంటి దరఖాస్తు(లు) పెట్టకపోవడం కారణంగా కానీ లేదా కంపనీ(లు) నిద్రాణ కంపెనీ/చందాదారులుగా నిద్రాణ స్థితి పొంది మెమొరాండంకు కంపెనీ ఇన్‌కార్పొరేషన్ సమయంలో చెల్లించవలసిన చందా చెల్లించకపోవడం వలన కారణంగా కానీ మరియు దాని ప్రభావం కలిగించే డిక్లరేషన్ ఇన్‌కార్పొరేషన్ నుండి ఒక వంద మరియు ఎనభై రోజులలోపుగా ఫైల్ చేయకపోవడం వలన కానీ సెక్షన్ 10A/యొక్క సబ్ సెక్షన్ (1) క్రింద ఎటువంటి వ్యాపారం లేదా నిర్వహణ నిర్వర్తించకపోవడం వలన గానీ, సెక్షన్ 12 యొక్క సబ్ సెక్షన్ (9) క్రింద భౌతికంగా తనిఖీ తెలిపిన ప్రకారం ఎటువంటి వ్యాపారం లేదా నిర్వహణ చేయకపోవడం వలన కానీ, వారికి దాని/వారి కంపెనీలుగా రిజిస్ట్రేషన్ కొనసాగింపునకు ఒక కోర్కెలేదని మరియు తొలగింపు/కొట్టివేయడానికి అర్థించారని ఇందుమూలముగా ప్రకటించడమైనది.
3) ఆ ప్రకారం, కంపెనీల యొక్క రిజిస్ట్రార్ పైన పేర్కొన్న కంపెనీల పేర్లు, కంపెనీల రిజిస్టర్ నుండి తొలగించుట లేదా కొట్టివేయడం ప్రతిపాదిస్తున్నారు.
4) కంపెనీల రిజిస్టర్ నుండి కంపెనీల పేర్లు తొలగింపు లేదా కొట్టివేయడం ప్రతిపాదనపై ఏ వ్యక్తికైనా అభ్యంతరం ఉంటే అతడు లేదా ఆమె అభ్యంతరాన్ని ఈ ప్రకటన ప్రచురింపబడిన తేదీ నుండి ముప్పై రోజులలోగా పైన పేర్కొనబడిన కార్యాలయం చిరునామాకు పంపవచ్చును.
హరిహరా సాహూ
రిజిస్ట్రార్
CBC 07123/11/0228/2425 సెంటర్ ఫర్ ప్రాసెసింగ్ యాక్సిలరేటెడ్ కార్పొరేట్ ఎగ్జిట్

వార్త


స్వార్థచింతన లేనప్పుడే ఘనకార్యాలు సాధించగలం, అప్పుడే మన ప్రభావం ఇతరులపై పడుతుంది.

-ఖలీల్ బిబ్లింగ్

# వికసిత్ భారత్ పద్దు!

మూడోసారి అధికారపగ్గాలు చేపట్టిన మోడీసర్కారు ఈసారి బడ్జెట్ కూర్పులో అనూహ్యమైన జాగ్రత్తలు తీసుకుంది. వికసిత్ భారత్ లక్ష్యం ఒకవైపు, తూర్పు రాష్ట్రాల అభివృద్ధికి మరోవైపు ప్రాధాన్యతలిస్తూనే ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈసారి తొమ్మిది అంశాల ప్రాతిపదికన బడ్జెట్ రూపకల్పన చేసినట్లు స్పష్టంఅవుతోంది. పట్టణాభివృద్ధి, ఇంధన భద్రత, మౌలికరంగం,పరిశోధన, ఆవిష్కరణలు, తయారీ సేవలు,నైపుణ్యాభివృద్ధి, ఉపాధికల్పన,సామాజికన్యాయం వంటి అంశాలే ప్రామాణికంగా తీసుకుని బడ్జెట్‌ను రూపొందించారు. పన్నులపరంగా కూడా అటు కార్పొరేట్ రంగానికి, విదేశీ పెట్టుబడులకు కూడా కొంత పన్ను రాయితీలు కల్పించారు. గతంలో 40శాతం ఉన్న పన్నును ఈసారి వారికోసమే అన్నట్లుగా ఐదుశాతంతగ్గించారు. వ్యవసాయ రంగానికి ప్రాధాన్యం పెంచారు. ప్రకృతి వ్యవసాయాన్ని మరింత ప్రోత్సహించే దిశగా బడ్జెట్‌లో కేటాయింపులున్నాయి. అలాగే కూరగాయల ఉత్పత్తి, ఉద్యానవనశాఖలకు సైతం ఇతోధిక ప్రోత్సాహకాలు కల్పించి రైతేరాజ్యం అన్నస్ఫూర్తిని తీసుకువచ్చే ప్రయత్నం చేసారు. 109 రకాల కొత్త వంగడాలను సాగుకు తెచ్చారు. 32వరకూ ఉద్యానవన పంటలకు ప్రాధాన్యం ఇచ్చారు. సహకార వ్యవస్థలో స్టార్టప్‌లను ప్రోత్సహించేందుకు నిర్ణ యించారు. ఆర్థికవృద్ధి, లోటు భర్తీ వంటి అంశాలను పరిగణనలోనికి తీసుకుంటూనే బడ్జెట్‌లో కూడా సంకీర్ణ ధర్మం పాటించారు. అమరావతి కొత్త రాజధాని నిర్మాణా నికి 15 వేలకోట్ల నిధులు సమకూర్చడంతోపాటు అంత ర్జాతీయ సంస్థలనుంచి ఆర్థికసాయం అందేవిధంగా కృషి చేస్తామని తొలిసారిగా బడ్జెట్‌లో ప్రకటించారు. అదేవిధంగా మరో మిత్రుడు అయిన బీహార్‌కుసైతం 26 వేల కోట్లతో మౌలికవనరుల అభివృద్ధిచేయనున్నట్లు ప్రకటించారంటే సంకీర్ణ ధర్మాన్ని మోడీసర్కారు తు.చా తప్పకుండా పాటించినట్లు చెప్పుకోవాలి. అయితే మరో కొత్తరాష్ట్రం తెలంగాణను విస్మరించిందనే చెప్పాలి.ఎలాంటి కేటాయిం పులు ప్రత్యేకించి కనిపించలేదు. సహజంగానే సరిహద్దు ల్లో పొంచి ఉన్న ముప్పును ఎదుర్కొనేందుకుగాను రక్షణ రంగాన్ని మరింత సుసంపన్నం చేయాల్సిన అవసరం ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. అందుకే మోడీ సర్కారు తన హయాంలో రక్షణ రంగ కేటాయింపులను భారీగానే పెంచింది. ఇక తర్వాత ప్రాధాన్యం విద్యారం గానికే ఉంది. తదనంతరం మౌలికవనరుల పెంపుకోసం బడ్జెట్‌లో ఇతోధిక కేటాయింపులు కూడా జరిగాయి. ఇక అన్నింటికంటే పన్నుల విధానంపైనే అందరూ ఎంతో ఉత్కంఠగా ఎదురుచూసారు. వ్యక్తిగత ఆదాయపన్ను పరిమితి మూడు లక్షలకు పెంచడం గమనార్హం. అయితే 3 నుంచి 6 లక్షలవరకూ శ్లాబును ఇప్పుడు ఏడులక్షలకు పెంచారు. కేవలం శ్లాబుల్లోనే మార్పులు జరిగాయి. పది లక్షల వార్షికాదాయం ఉంటే పదిశాతంపన్ను ఉంటున్నది. ఆపైవారికి 30శాతం పన్ను యధాతథంగా కొనసాగించారు. బడ్జెట్‌రూపకల్పనలో ఈసారి పారిశ్రామికరంగానికి ఇతోధిక సాయం అందుతోంది. ఎంఎస్ఎంఇ రంగానికి ప్రోత్సాహకాల్లోప్రాధాన్యతను పెంచింది. ఉపాధి కల్పన, నైపుణ్యసామర్థ్యం పెంపు, మధ్యతరగతి, వేతన జీవులకు ఊరటనిచ్చే అంశాలతో ఆర్థిక మంత్రి చేసిన బడ్జెట్‌కూర్పు కొంత ఊరటనిచ్చేదిగానే ఉంది. విద్యార్థులకు భరోసా ఇచ్చేవిధంగా 7.5 లక్షలవరకూ రుణాలు ఉన్నత విద్యకు పదిలక్షలవరకూ రుణాలు వంటివి యువతను కట్టిపడేసేవిగా ఉన్నాయి. నారీశక్తికి ఎంతోప్రాధాన్యం లభించింది. మూడులక్షలకోట్ల రూపాయలను మహిళలు,బాలికలకోసం కేటాయించారు. అన్నింటికంటే కొత్తగా ఈసారి ప్రధాన మంత్రి జన్‌జాతీయ ఉన్నత్‌గ్రామ్ అభియాన్ పథకం ప్రవేశపెట్టారు. ఐదుకోట్ల గిరిజన ప్రజానీకానికిమేలుజరిగే విధంగా 63వేల గ్రామాల్లో సామాజిక ఆర్థిక పరిస్థితులను మెరుగుపరిచే పథకంతోపాటు మారుమూల ఈశాన్య ప్రాంతాలకు సైతం ఈసారి ఇండియా పోస్ట్ పేమెంట్ బ్యాంకును విస్తరించే లక్ష్యం విధించడం గమనార్హం. ఇక కేటాయింపులపరంగా చూస్తే అందరూ ఊహించినట్లుగానే రక్షణరంగానికి 4,54,773 కోట్లు సింహభాగం కేటాయించారు. ఆ తర్వాత గ్రామీణాభివృద్ధికి 2,65,808 కోట్లు, వ్యవసాయ అనుబంధ రంగాలకు 1,51,851 కోట్లు, హోంశాఖకు 1,50,983 కోట్లు కేటాయింపులు జరపడం గమనార్హం. యుపిఎ హయాంలో వచ్చిన ఎంఎన్‌రేగా పథకానికి కేటాయింపులు కూడాపెంచారు. గ్రామీణ వ్యవసాయ కూలీలకు భరోసానిచ్చేందుకుగాను వచ్చిన ఈపథకానికి ఈసారి 86వేల కోట్లు కేటాయింపులు జరిపారు. విద్యారంగానికి 1,25,638 కోట్లు,ఐటి టెలికాంరంగాలకు 1,16,342 కోట్లు,ఆరోగ్యరంగానికి 89,287 కోట్లు, ఇంధనరంగానికి 68,769 కోట్లు కేటాయింపులున్నాయి. మరీ ముఖ్యంగా చెప్పుకోవాలంటే ఇప్పుడు ప్రపంచాన్ని పట్టిపీడిస్తున్న కేన్సర్‌మహమ్మారిని సమూలంగా అరికట్టే లక్ష్యం కనిపిస్తోంది. ఇందుకోసం మూడు ప్రాణాధార కేన్సర్ మందులకు కస్టమ్స్ సుంకంనుంచి మినహాయింపులు లభించాయి. అందుబాటు ధరల్లోనే మందులు లభించేవిధంగా జనౌషధి కేంద్రాలద్వారానే పంపిణీకి కూడా శ్రీకారం చుడుతోంది.ప్రత్యేకించి మౌలిక వనరుల రంగానికి జిడిపిలో 3.4శాతం కేటాయింపులుజరిపారు. 11లక్షల 11 వేల 111 రూపాయలు కేటాయింపులు చేయడం విశేషం. రాష్ట్రాల ఆర్థిక పరిపుష్టికోసం ఈసారి 1.5 లక్షల కోట్ల రూపాయలను దీర్ఘకాలిక వడ్డీరహిత రుణాలను కల్పించేందుకు బడ్జెట్‌లో కేటాయింపులు జరిపారు. వికసిత్‌భారత్ లక్ష్యందిశగానే ఈ బడ్జెట్ కూర్పులు జరిగాయని చెప్పడంలో ఎలాంటి అతిశయోక్తిలేదు.

శ్రమ శరీరాన్ని దృఢపరిచినట్లే, కష్టాలు మనసును దృఢపరుస్తాయి.



సోక్రటీస్

ఆకలి రుచి ఎరుగనట్లే, మనకు అత్యవసరమైన దాంట్లో తప్పులు కనిపించవు.



ఆస్కార్‌వైల్డ్

# అక్రమాల విద్యావ్యవస్థకు సరైన చట్టం!

**ఒక దేశాన్ని సర్వనాశనం చేయాలంటే మిస్సైల్స్ కానీ ఆటంబాంబులు కానీ అవసరం లేదు. నాసిరకం విద్య,విద్యా ర్థులను పరీక్షల్లో కాపీ కొట్టడం లాంటి విధానాన్ని ప్రోత్సహిస్తే చాలు. భవిష్యత్తులో ఆ దేశం దానంతట అదే నాశనమైపోతుంది. అలా చదివిన డాక్టర్స్ చేతిలో రోగులు చనిపోతారు. అలా చదివిన ఇంజనీర్స్ చేతిలో కట్టడాలు కూలిపోతాయి. అలా చదివిన ఆర్థికవేత్తల చేతిలో ద్రవ్యం నష్టపోతుంది. అలా చదివిన సంఘసంస్కర్తల చేతిలో మానవత్వం మంట కలిసిపోతుంది. అలా చదివిన న్యాయమూర్తుల చేతిలో న్యాయం అన్యాయంగా మారిపోతుంది. ఏ దేశంలో విద్య నాశనం అవుతుందో ఆ దేశం పతనావస్థకు చేరుకుంటుంది. విద్య విజ్ఞానం కోసమే కానీ వ్యాపారం కోసం కాదు.**

డాక్టర్ బోరుగడ్డ సుబ్బయ్య

దేశంలో విద్యారంగం చాలా ప్రధానమైనది. ఎందుకంటే ఏ రంగానికైనా నైపుణ్యం కలిగిన విలువలతో కూడిన మానవ వనరులను అందించేది విద్యారంగం మాత్రమే.అకాడమిక్ అంటే విద్యా సంబంధమైనది అని అర్థం. ప్రాథమిక విద్య మొదలు కళాశాల ఉన్నత విద్య యూనివర్సిటీ వరకు గల విద్యావ్యవస్థకు అకాడమిక్ అని అంటారు.అకాడమిక్ అడ్మినిస్ట్రేటర్ అంటే ఈవిద్యావ్యవస్థను ప్రాథమిక స్థాయి నుండి యూనివర్సిటీ వరకు నడిపే యంత్రాంగం. భారత రాజ్యాంగం దేశంలోని ప్రతి పౌరుడికి నాణ్యమైన విద్యను సమానంగా, ఉచితంగా కచ్చితంగా అందించాలని చెబుతూఉన్నది.విద్యారంగంలో ప్రైవేట్ విద్యా సంస్థలు ప్రవేశించిన తరువాత పోటీ తత్వంతోపాటుగా విద్య పూర్తిగా కార్పొరేటీకరణ జరిగింది. ఎప్పుడైతే విద్య వ్యాపారీకరణ జరిగినదో లాభాలకోసం వీరుచేసే అక్రమాలకు అంతు లేకుండా పోయింది. ఉదాహరణకు అడ్మిషన్లు పెంచుకోవడానికి ప్రైవేట్ విద్యాసంస్థలు ర్యాంకులు సాధించినట్లు చెప్పుకుంటూ విడుదల చేసే వార్త ప్రకటనలను న్యూస్ పేపర్, టెలివిజన్ ఛానల్‌లో గమనిస్తే అర్థమవుతుంది. ఏ ప్రైవేట్ విద్యాసంస్థలు అక్రమాలు చేయాలన్నా ప్రభుత్వ విద్యావ్యవస్థలో ఉన్న అకాడమిక్ అడ్మినిస్ట్రేటర్స్ ప్రమేయం, సహకారం అవసరమవుతుంది. కనుక ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థలలో ఉన్న అకాడమిక్ అడ్మినిస్ట్రేటర్స్, ఎంట్రపెన్యూర్స్ భాగస్వామ్యంగా అవినీతి అక్రమాలు జరుగుతున్నాయి. వీరి ఫలితంగా దేశ భవిష్యత్తును నిర్మించే విద్యార్థుల జీవితాలు అగమ్యగోచరంగా అవుతున్నాయి. దేశంలో సుమారుగా 23,33,297 మంది ఇంటర్మీడియేట్ చివరి సంవత్సరం చదువుతున్న, పూర్తయిన విద్యార్థులు భారతదేశాన్ని ఆరోగ్య భద్రత కలిగిన దేశంగా చేయాలన్న సంకల్పంతో నేషనల్ ఎలిజిబిలిటీ కం ఎంట్రన్స్ టెస్ట్ రాస్తే పేపర్ లీక్ అయినది అని అహర్నిశలు శ్రమించి పరీక్షలు రాసిన విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకుంటున్నారు.యూనివర్సిటీగ్రాంట్స్ కమిషన్ నేషనల్ ఎలిజిబిలిటీ పరీక్ష దేశవ్యాప్తంగా పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేసిన విద్యార్థులు అసిస్టెంట్ ప్రొఫెసర్, జూనియర్ రీసెర్చ్ ఫెలోషిప్, డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ అడ్మిషన్, అర్హత కోసం జూన్‌లో 11,21,225 మంది పరీక్ష రాస్తే రాసిన రోజే ఆ పరీక్ష రద్దయినది. తదుపరి నీట్ పిజీ పరీక్ష కూడా వాయిదా పడింది. ఈ పరీక్షలన్నీ 2017లో స్థాపించిన నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ద్వారా నిర్వహిస్తున్నారు. ఈ ప్రశ్నపత్రాల లీకులకు బాధ్యత వహించవలసిన నేషనల్ టెస్టింట్ ఏజెన్సీ ఛైర్మన్‌ను లీకుల వ్యవహారాలపై హైపవర్ కమిటీ ఛైర్మన్‌గా నియమించడం కొసమెరుపు.ఇది ఎన్నో ఆలోచనలకు దారి తీస్తుంది. ఇండియా టుడే ఓపెన్ సోర్స్ ఇంటెలిజెన్స్ ప్రకారం 2019నుండి భారతదేశంలోని 19 రాష్ట్రాలలో కనీసం 64 ప్రధాన పరీక్ష ప్రశ్నాపత్రాలు అయినట్లు నిర్ధారించారు. వీటి వల్ల 1.7 కోట్ల మంది విద్యార్థులు ఇబ్బంది పడ్డారు. రకరకాల విద్యార్హతలు కలిగిన నకిలీ ధృవీకరణ పత్రాల స్కాం నిత్యం వెలుగులోనికి వస్తూనే ఉంటాయి. తెలంగాణలో 2014 నుండి ఇప్పటి వరకు తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా నిర్వహించిన 15 పరీక్షల ప్రశ్నాపత్రాలు లీక్ అయినవి. ఆంధ్రప్రదేశ్‌లో 2022లో 10వ తరగతి పరీక్షాపత్రాలు లీక్ అయినప్పటికీ కాంపిటేటివ్ ప్రశ్నప్రతాలు మాత్రం లీక్ కాలేదు. దానికి ప్రధాన కారణం 2014తర్వాత ఉద్యో నియామకాల ప్రకటనలు లేకపోవడం ప్రభుత్వ సంస్థల్లో కూడా పొరుగు



సేవలు, కాంట్రాక్ట్ పద్ధతిలో నియామకాలు జరుపుకుంటూ ఉద్యోగులను ఆధునిక బానిసలుగా మార్చి శ్రమదోపిడీ చేసే కొత్త అవినీతి వ్యవస్థను పాటిస్తున్నారు. ఈ పేపర్ లీకుల వెనుక వందల కోట్ల కుంభకోణాలు దాగి ఉన్నవి. వీటిని సంపద కలిగిన కుటుంబాల పిల్లల కోసం చేస్తున్నట్లు ఉన్నది. ప్రస్తుతం చిన్నారుల పాఠ్యపుస్తకాలలో సైన్స్‌కు వ్యతిరేకంగా నిరూపణ కానీ మత గ్రంథాలను పాఠ్యాంశాలుగా ప్రవేశపెట్టడం కూడా అతిపెద్ద అవినీతిగా భావించవచ్చు. దీనిలో కూడా అకాడమిక్ పరిశోధకులు, అడ్మినిస్ట్రేటర్స్ పాత్ర ఉంటుంది. ఎకనామిక్ అండ్ పొలిటికల్ వీక్లి, బిజినెస్ స్టాండర్డ్ ప్రచురించిన గణాంకాల ప్రకారం దేశంలో నల్లధనాన్ని ఉత్పత్తి చేస్తున్న వాటిలో ఎలక్షన్ ఫండింగ్, ఫార్మాసిటికల్ రంగం, రియల్ ఎస్టేట్ సరసన విద్యారంగం కూడా చేరింది అంటే విద్యావ్యవస్థలో అవినీతిని మనం అంచనా వేయవచ్చు. ప్రస్తుతం రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల్లో అకాడమిక్ అడ్మినిస్ట్రేటర్స్ రాజకీయ పలుకుబడులతో ప్రవేశించి ప్రభుత్వ అండదండలతో ఇష్టారాజ్యంగా చట్ట వ్యతిరేకంగా నియామకాలు, భవన నిర్మాణాలు, రూల్స్‌కి వ్యతిరేకంగా వారి వర్గం వారికి మేలు జరిగే విధంగా పనులు చేస్తూ అంతులేనిఅదుపులేని అవినీతిచేసి కోట్లుగడిస్తున్నారు. ప్రభుత్వాలు మారిన తర్వాత వీరి పదవులు కూడా పోతున్నాయి.కానీపదవిలో ఉండగా సంపాదించిన అక్రమ సంపాదనతో రాజకీయ రంగ ప్రవేశంచేసి విద్యావ్యవస్థలో తాము చేసిన అవినీతిని తమకున్న రాజకీయ అధికారంతో మాఫీ చేసుకుంటున్నారు. విద్యారంగంలో మరీ ముఖ్యంగా విశ్వవిద్యాలయంలో అకాడమిక్ అడ్మినిస్ట్రేటర్స్‌గా ఉండి ఎన్నో అవినీతి కార్యక్రమాలు చేసినప్పటికీ ఏ అధికారిని కూడా శిక్షించిన దాఖలాలు లేవు.అందుకే వీరి చట్టవ్యతిరేక కార్యక్రమాలు రోజురోజుకి పెరిగిపోతున్నాయి. అదేవిధంగా పారిశ్రామికవేత్తలు, శ్రామికుల శ్రమదోపిడీ చేసి సంపాదించిన మిగులు లాభాలతో రాజకీయాలలో ప్రవేశించి, అవినీతిని ప్రశ్నించకుండా కప్పిపుచ్చుకుంటున్నారు. ప్రస్తుతం మన సమాజంలో ఒక వ్యక్తి అకాడమిక్ అడ్మినిస్ట్రేటర్స్ లేదా ఎంట్రపెన్యూర్, రాజకీయ నాయకుడు, పారిశ్రామికవేత్తగా మూడు పాత్రలలో ఒక్కటే చెలామణి అవుతూ ఈ తన అధికారాన్ని అడ్డుపెట్టుకుని అవినీతిని శుద్ధి చేసుకుంటున్నారు. ఒక దేశాన్ని సర్వనాశనం చేయాలంటే మిస్సైల్స్ కానీ ఆటంబాంబులు కానీ అవసరం లేదు.నాసిరకం విద్య,విద్యార్థులను పరీక్షల్లో కాపీ కొట్టడం లాంటి విధానాన్ని ప్రోత్సహిస్తే చాలు. భవిష్యత్తులో ఆ దేశం దానంతట అదే నాశనమైపోతుంది. అలా చదివిన డాక్టర్స్ చేతిలో రోగులు చనిపోతారు.అలా చదివిన ఇంజనీర్స్ చేతిలో కట్టడాలు కూలిపోతాయి. అలా చదివిన ఆర్థికవేత్తల చేతిలో ద్రవ్యం నష్టపోతుంది. అలా చదివిన సంఘసంస్కర్తల చేతిలోమానవత్వం మంట కలిసిపోతుంది. అలా చదివిన న్యాయమూర్తుల చేతిలో న్యాయం అన్యాయంగా మారిపోతుంది. ఏ దేశంలో విద్య నాశనం అవుతుందో ఆ దేశం పతనావస్థకు చేరుకుంటుంది.విద్య విజ్ఞానం కోసమే కానీ వ్యాపారం కోసం కాదు. అదే విధంగా విద్యావ్యవస్థలో చాలా మంది అకాడమిక్ అడ్మినిస్ట్రేటర్స్, ఎడ్యుకేషనల్ ఎంటర్ప్యూర్స్ నిజాయితీగా పనిచేసేవారు కూడా ఉన్నారు. ప్రస్తుతం చట్టప్రకారం పని చేయడం కూడా చాలా కఠినమైనటువంటి ప్రక్రియగా ఉన్నది. ఎందుకంటే ఒకపక్క రాజకీయ ఒత్తిడిలు మరొకపక్క అవినీతిపరమైనటువంటి విధానాలు వీటి నుండి నిజాయితీగా పనిచేసే విద్యావేత్తలను అడ్మినిస్ట్రేటర్స్‌ను ఎంటర్పెన్యూర్స్‌ను రక్షించుకోవాల్సిన బాధ్యత కూడా ప్రభుత్వాల మీద సమాజం మీద ఉన్నది. ఎందుకంటే వీరు సమాజహితం కోసం పనిచేసే మేధావులు. భవిష్యత్తు తరాల కోసం వీరికి రక్షణ కల్పించడం మన బాధ్యత. కావున అకాడమిక్ అడ్మినిస్ట్రేటర్, ఎంటర్ప్యూర్స్ (రెగ్యులేషన్, ప్రొహిబిషన్) చట్టం తక్షణమే తీసుకువచ్చి పతనమవుతున్న విద్యావ్యవస్థను కాపాడటానికి, అవినీతి, అక్రమాలు, చట్ట వ్యతిరేకత, రాజ్యాంగ వ్యతిరేక కార్యక్రమాలు చేసేవారిని చట్ట ప్రకారం శిక్షించాలి. చట్టప్రకారం బాధ్యతగా పనిచేస్తున్న వారికి రక్షణ కల్పించి విద్యావ్యవస్థ ప్రమాణాలు, నైతిక విలువలు పెరిగే విధంగా పెంపొందించి అంతర్జాతీయ స్థాయిలో పోటీపడే విధంగా విద్యావ్యవస్థను అభివృద్ధి చేసుకోవాలి. ●

# తెలుగు నేల మీద కునారిల్లుతున్న తెలుగు పాలన

ఒబ్బిని సన్యాసిరావు

ఈ ప్రపంచం అన్ని రంగాల్లో సర్వ అనార్థలతో కునారిల్లుతుంది. మనిషి అస్తిత్వ వాస్తవాలపై కనీస ఇంగితం కూడా చూపించకుండా, అన్ని విధాలా ప్రజల జీవన మనుగడని దెబ్బతీసే విధానాలే సర్వే సర్వత్రా వ్యాపార ప్రపంచంగా మారిన వ్యవస్థలో రాజకీయంగా అమలు చేయబడుతున్నాయి. ఈ కోవకి చెందిన అంశమే మన మాతృభాష తెలుగు దీనావస్థ. ఇప్పటికే యునెస్కో భాషల గుండె చప్పుళ్లు పసిగట్టి ప్రకటించిన అల్పాయువు కలిగిన భాషల పట్టికలో తెలుగు కూడా చేరిపోయింది. 'మనదేశంలో కూడా మన తెలుగు స్థానం రెండు నుంచి నాలుగికి దిగజారిపోయింది. మాతృభాషలు జ్ఞానాన్ని ప్రోది చేసి బతకడం నేర్పిస్తాయి. తెలుగు ఉపాధ్యాయులు విద్యార్థులకు వ్యక్తిత్వ వికాస గురువులు. ఇలా ఎన్నో భాషా సంస్కృతులకి సంబంధించిన విజ్ఞుల నిర్వచనాలు గాలిలో కలిపేస్తున్నారు. తెలుగుభాష ఎన్నికల అంశంగా కూడా మారిన విషయం మనందరికి తెలిసిందే. ఈ నేపథ్యంలో ప్రస్తుతం అధికారంలోకి వచ్చిన పార్టీలు మనసా, వాచా, కర్మణా, తెలుగుని పాలనా భాషగా, బోధనా భాషగా అమలు చేయాలి. ప్రభుత్వాలదే పైచేయి అవ్వాలి గాని, కార్పొరేట్‌లది పైచేయి అవకూడదు. ప్రభుత్వ పాఠశాలలు కాని, ప్రైవేట్ పాఠశాలలు గాని ప్రభుత్వ ఆధీనంలోనే చట్టాలకు లోబడేఉండాలి. బాలల విద్యా హక్కు చట్టాల ప్రకారం మాతృభాషల్లోనే బోధన జరిగేటట్టు చూడాలి. విద్యావ్యవస్థ మొత్తం వ్యాపారమైపోయింది. చదువు మెరుగైన జీవితాలకి చుక్కాని అంటూనే దాన్ని పోషించడంలో చులకన చూపిస్తున్నారు.సరిపడా వసతులు కల్పించబడవు. తగినంత మంది ఉపాధ్యాయులు ఉండరు. చదువు కూడా సహజసంపదల కన్నా అధికప్రాముఖ్యం గల సహజ సంపద.ఒపక్క ప్రాంతీయ భాషల్లో ఉన్నత చదువుల బోధనకి శ్రీకారం జరుగుతున్నా మన తెలుగు నేల మీదమాత్రం దాని నామ రూపాలు లేకుండా, ఉనికికే ప్రమాదం వచ్చేటట్టు కార్యకలాపాలు సాగుతున్నాయి. తెల్లవారిన దగ్గర్నుంచి పరస్పర ఆర్థిక నేరాల అవినీతి ఆరోపణలు, దూషణలతోనే కాలం గడుస్తుంది.ఇటు చూస్తే విశ్వవిద్యాలయాల స్థాయిలోనూ తెలుగు భాష పట్టింపూ ఏ మాత్రం జరగడం లేదు. అలాగే సాహితీరంగంలో కూడా ఆదిశగా ఆలోచనలే జరగడంలేదు. తెలుగు ప్రజలుతెలుగు పాలన కోరుకుంటున్నారు. ప్రపంచీకరణ మూలంగా అన్నీవ్యవస్థలు అసత్యాలతో నిండిపోయి అక్రమార్గనే ప్రథమార్గంగా భావిస్తున్నాయి. ప్రజాస్వామ్య వ్యవస్థ పరిపుష్టి చెందాలన్నా, దేశసమగ్రత కాపాడాలన్నా,సమైక్యత పెంపొందాలన్నా, అభివృద్ధిసాధించబడాలన్నా ప్రజల భాషలలోనే పరిపాలన సాగాలి.సచివాలయం మొదలు, సమితి కార్యాలయం వరకు అన్నీ స్థాయిలలో ప్రభుత్వ కార్యాలయాలన్నింటిలో తక్షణం తెలుగు ఏకైకఅధికార భాషగా పరిగణించబడి తెలుగుభాషలోనే రాష్ట్రప్రభుత్వ పాలన సాగాలి. దిగువ న్యాయస్థానాలు మొదలు రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం వరకు అన్నీ స్థాయిల్లో తెలుగు భాషలోనే కార్యకలాపాలు జరగాలి. ప్రాథమిక పాఠశాలలు మొదలు, విశ్వవిద్యాలయాల వరకు అన్నీ స్థాయిలలో తెలుగుభాషే బోధనా భాషగాగుర్తించబడాలి.ఇంకా కేంద్ర,రాష్ట్రప్రభుత్వాల మధ్య ఉత్తర ప్రత్యుత్తరాలు తెలుగులోనే జరగాలి. ●

# ప్రజావాక్కు



## జగన్ రహస్య అజెండా!

రెండువేల పదహారవ సంవత్సరంలో విశాఖలో రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు పారిశ్రామికవేత్తల సదస్సు నిర్వహిస్తున్న సందర్భంలో కాపులకు రిజర్వేషన్ కావాలన్న ఆందోళన ముసుగులో తునిలోవిధ్వంసం సృష్టించి రత్నాచల్ ఎక్స్‌ప్రెస్ రైలు బోగీలను తగులబెట్టి రాష్ట్రంలో శాంతి భద్రతలు లేవన్న దుష్ప్రచారం చేశారు. వై.ఎస్. జగన్.మరల అధికారం కోల్పోవడంతో పాతవికృత విన్యాసాలకు తెరతీశారు.అధికారంలో కొనసాగిన అయిదు సంవత్సరాల్లో రాష్ట్రంలో శాంతి భద్రతలు లేవు. పరిశ్రమలు లేవు. యువతకు ఉపాధి లేదు. ఆ దిశగా ప్రయత్నాలు చేయకపోగా రౌడీలను,అసాంఘిక శక్తులను చేరదీసి అరాచక పాలనకొనసాగించారు. ఈనేపథ్యంలో వినుకొండలో ఇద్దరు నేరగాళ్ల మధ్య తలెత్తిన వివాదం హత్యకు దారి తీస్తే, దీన్ని సాకుగా చూపి రాష్ట్రంలో శాంతి భద్రతలు లేవన్న దుష్ప్రచారానికి దిగజారారు. ప్రజలు బుద్ధి చెప్పినా ఆయన ఎంజెడా మారలేదు. ప్రజలు ఇటువంటి ఉన్మాదుల వికృత చేష్టలను గట్టిగా ప్రతిఘటించాలి.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

## అందరికి న్యాయం చేయాలి

కేంద్రప్రభుత్వం త్వరలో పూర్తిస్థాయి బడ్జెట్‌నీ ప్రవేశపెట్టింది. ఉద్యోగుల జీతభత్యాలు, సర్వీస్ నియమాలు ఎంతో కాలంగా వాయిదా వేస్తున్నా ఎన్నోపెండింగ్ సమస్యలు ముందున్నాయి. పిల్లలనిరుద్యోగంతో, ఆర్థికఒత్తిడితో ఉద్యోగులు సతమతమవుతున్నారు.కుమార్తెలవివాహాలు చేయలేకపోతున్నారు. వీటికితోడు వైద్యంకోసం ఖర్చు విపరీతంగా పెరిగింది. రాయితీ ఉన్నా దాన్ని పూర్తిగా పొందలేకపోతున్నారు. పింఛనుదార్ల పరిస్థితి మరీ ఘోరంగా ఉంది. ఇప్పటికీ వారిపై నిరుద్యోగులు భారం ఉంది.అందరికి న్యాయం జరగాలి.

-బొల్లోజు మేఘనాథమ్, విశాఖపట్నం

## రాయితీలపై విత్తనాల సరఫరా చేయాలి

రాష్ట్రంలో ప్రతిపంటకి సోకుతున్న గులాబిపురుగు విజృంభించి పంట దిగుబడి బాగా పడిపోతున్నది.ఈ చీద నివారణకు మందు మార్కెట్లో దొరికేవి పనిచేయక కొత్త నష్టం వస్తోంది.ఇది కేంద్ర వ్యవసాయ పరిశోధన సంస్థలు కృషి వల్ల సాధ్యం కావొచ్చు.రాయితీపై పత్తి విత్తనాలను అందచేస్తే చాలా మెరుగవుతుంది.

-కె.రామకృష్ణ సూర్యాపేట జిల్లా

## రైళ్లలో రాయితీలు పునరుద్ధరించాలి

కరోనా కలంలో సీనియర్ సిటిజన్లకు రైళ్లలో మగవాళ్లకు నలభై శాతం, ఆడవారికి ఎనభైశాతం ఇచ్చిన రాయితీలు తీసివేయడం జరిగింది. కరోనా పోయిన తర్వాత తిరిగి ఇవ్వటం జరుగుతుందని కేంద్రప్రభుత్వం వాగ్దానం చేసింది. కానీ ఇంతవరకు అడిగినా ఆ ఊసేఎత్తటం లేదు. ఛార్జీలు ఎక్కువగా ఉన్నందున చాలా మంది బీదాబిక్కి, మధ్యతరగతి వృద్ధులు దూరప్రాంతాల వారు ప్రయాణాలు అర్జెంటయినా మానుకోవాల్సి వస్తోంది. దయచేసి ఈ 2024 బడ్జెట్ రూపకల్పనలోనైనా రైళ్లలో గతంలో ఇచ్చిన రాయితీలు పునరుద్ధరించాలి.

-ఎన్.రామలక్ష్మి, సికింద్రాబాద్

## పేదలకు ఇళ్ల పంపిణీ ఎప్పుడు?

చింతకుంట, ఆరెపల్లి, కమానపూర్, బహుపేట, ఎలాగందుల డబుల్ బెడ్రూం ఇండ్ల తాళాలు వేసినవి పగులగొట్టి వేరే వాళ్ల అక్రమంగా ప్రవేశించారు.కొన్నిఇండ్ల కిటికీలను దొంగిలించారు. ఈ ఇండ్లు పేదవారికి ఎప్పుడు కేటాయిస్తారని బీద ప్రజలు కళ్లల్లో ఒత్తులు వేసుకొని తమకు ఇండ్లు కేటాయించాలని ఎదురుచూస్తున్నారు. ఇండ్లునిర్మించి ఐదేళ్ల అవుతున్నా లబ్ధిదారులకు ఎందుకు ఇవ్వడం లేదని అనోటా, ఈనోటా ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడు నెలలు గడిచినా ఇప్పటివరకు ఇండ్ల పంపిణీ చేయడం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తపరుస్తున్నారు.తెలంగాణరాష్ట్రంలో ఏర్పడినసూతన కాంగ్రెస్ ప్రభుత్వం డబుల్ బెడ్ ఇండ్లు కేటాయించాలని ప్రజలకు ఇండ్ల ప్రవేశం కల్పించాలని కోరుతున్నారు.

-సింగు లక్ష్మీనారాయణ, చింతకుంట, కరీంనగర్‌జిల్లా

## నాడు వాదులాటలు నేడు కొట్లాటలు

గత చట్టసభలో నాటి నాయకులు సమస్యలపై పరస్పరం వాదులాడుకునే వారు. అధికార పక్షంపై ప్రతిపక్షం మాటల యుద్ధం చేసేది.ప్రతిపక్షానికి అధికారపక్షం అంతే రీతిన సమాధానం ఇచ్చేది. ఇది ఒకప్పటి మాట. మరి నేడు అధికార, ప్రతిపక్ష సభ్యులు మాటలు మానేసి, కొట్లాటకు కాలుదువ్వుతున్న పరిస్థితులు దాపురించాయి. ఇక దూషణలైతే మామూలే. నేటి రాజకీయ నాయకుల వ్యవహారశైలి చూసి పార్టీల కార్యకర్తలేగాదు, ప్రజలు కూడా విస్తుపోతున్నారు. ఇప్పటి మన నేతలు నాటి నాయకుల ప్రవర్తనా శైలిని ఆదర్శంగా తీసుకుంటే రాజకీయాల్లో ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతుంది.

-పి.తులసీమోహన్ తాతినేని, గుంటూరుజిల్లా

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# అమెరికాలోనూ భారత సంతతికే అగ్రతాంబూలం!



రావులపాటి సీతారాంరావు

అమెరికా అధ్యక్ష ఎన్నిక నుంచి ప్రస్తుత అధ్యక్షుడు బైడెన్ వైదొలగక తప్పనిపరిస్థితి ఏర్పడింది. 81 సంవత్సరాల వయసులో ఉన్న ఆయన ఆరోగ్య పరిస్థితి అయోమయంగా ఉండడంతో డెమాక్రటిక్ పార్టీ వారే బైడెన్ తప్పుకోవాలని బాహాటంగా కోరటం అందరికీ తెలిసిందే. అధ్యక్ష ఎన్నికల నుంచి తప్పుకోవాలంటే, నేను అనారోగ్యం బారిన పడటమో, రైలు ఢీకొని చనిపోవటమో జరగాలి అంటూ నిన్నమొన్నటి వరకూ భీష్మించుకున్న బైడెన్ ఒక్కసారిగా మనసు మార్చుకోక తప్పలేదు. ఆదివారం నాడు తాను పోటీ నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించారు. డెమాక్రాట్ సీనియర్ల ఒత్తిడిని గౌరవిస్తున్నానని కూడా ఆ ప్రకటనలో తెలిపారు. జాతినుద్దేశించి ఈవారం చివరన ప్రసంగించనున్నట్లు కూడా అమెరికన్ ప్రజలనుద్దేశించి తెల్పారు. డొనాల్డ్ ట్రంప్ పూర్వం అధ్యక్షుడు రిపబ్లికన్ అధ్యక్ష అభ్యర్థితో జరుగుతున్న డిబేట్లలో బైడెన్ పేలవమైన పోటీ ఇవ్వటమే కాకుండా పొంతనలేని విధంగా మాటలతోపాటుచేతలు కూడా ప్రదర్శించడంతో బలవంతుడైన అభ్యర్థిగా పరిగణింపబడ్డ బైడెన్ ఒక్కసారిగా బలహీనుడిగా మారిపోవటమే కాకుండా ట్రంప్ మీద జరిగిన హత్యాప్రయత్నం తర్వాత ఏ మాత్రం పోటీ ఇవ్వలేని అశక్తుడైన అభ్యర్థిగా ప్రజలూ,అతని పార్టీ వారూ పరిగణించసాగారు. అందుకే ఆయనకు 'బై బైడెన్'అని అనాల్సివచ్చింది. బైడెన్ తనప్రకటనలో మాత్రం జనవరి 2025 వరకు అంటే తన పదవి ముగిసేంతవరకూ అధ్యక్ష పదవిలోనే కొనసాగుతానని స్పష్టపరిచారు. బైడెన్ తన ఎక్స్‌ఖాతాలో ఇచ్చిన ప్రకటనను బైడెన్ ఇచ్చిన ప్రకటనగానే వైట్‌హౌస్ ధృవీకరించింది.అధ్యక్షుని ఎన్నికలు దగ్గర పడుతున్నవేళ ఈ విధంగా అధ్యక్ష అభ్యర్థి ఎన్నికల నుంచి తప్పుకోవటం జరగలేదు. ఒకేఒక సంఘటన ఈ సందర్భంగా చాలామందికి స్ఫురిస్తున్నది. వియత్నాం యుద్ధం జరుగుతున్నప్పుడు అప్పటి ప్రసిడెంట్ లిండన్ జాన్సన్ 1968 మార్చిలో తాను మరొకసారి ఎన్నికలలో పోటీచేయనని ప్రకటించారు. అదొక్కటే ఈ విధమైన అనుభవాన్ని అమెరికన్ ప్రజలకు గుర్తుకు తెచ్చే అరుదైన సంఘటన. 52 యేళ్ల బైడెన్ రాజకీయ జీవితానికి ఈ విధంగా ముగింపు రావటం ఆశ్చర్యకరమైన విషయంగా చరిత్రలో ఈవిధంగా మిగిలిపోతుంది. జూన్ 27న ట్రంప్‌తో జరిగిన డిబేట్‌లో బైడెన్ ఘోరంగా తడబడ్డారు. ఆసక్తిగా అందరూ గమనిస్తున్న ఆ చర్చలో ట్రంప్‌దే పైచేయి అయింది. ఆ తరువాత జరిగిన డిబేట్లలో బైడెన్ తడబాట్లు ఎక్కువయ్యాయి. తప్పులు డిబేట్లలో దొర్లటం పెచ్చుమీరాయి.ట్రంప్ ఎన్ని అసందర్భ వాదనలు వినిపించినా బైడెన్ తిప్పికొట్టలేకపోయారు. మానసికంగా స్థిరత్వం లోపిస్తున్నదని, నరాల సమస్యతో బాధపడుతున్నారని సొంత పార్టీ వారే విమర్శలు మొదలుపెట్టారు. బైడెన్ పరిస్థితి డిబేట్లలో అగమ్యగోచరంగా మారింది. ఒక సమావేశంలో ట్రంప్‌ను ఉపాధ్యక్షుడని అన్నారు. బ్యాలెట్ ఫైట్ బదులుగా బాటిల్ ఫైట్ అని మరో డిబేట్‌లోఅందరూ నవ్వే విధంగా తడబడ్డారు. ఈ తడబాట్లతో తప్పుల తడకలతో ఆయన అధ్యక్ష రేసులో ఉంటే ఓటమిఖాయం అనిడెమాక్రటిక్ పార్టీ నేతలు డీలాపడ్డారు. అటు తర్వాత బైడెన్ రేసు నుంచి తప్పుకోవాలని ఒత్తిడి పెంచసాగారు.



పూర్వా ధ్యక్షుడు ఒబామా ఈ ఒత్తిడి తేవడంతో డెమాక్రాట్ సెనేట్ మెజార్టీ లీడర్ చక్షు మోర్, హౌస్ లీడర్ హకీమ్ డొఫ్రీస్ గట్టిగా ముందడుగు వేశారు. ఒకరు కాదు ఇద్దరు కాదు 30 మంది కాంగ్రెసు సభ్యులు అదే అభిప్రాయాన్ని పదేపదేపార్టీ కార్యకర్తల ముందు ప్రజల ముందు పంచుకోసాగారు. విస్తృ తంగా బైడెన్ తప్పుకోక తప్పదు అనే అభిప్రాయం ఎల్లెడెలా బహిర్గతమైంది. దీంతో బైడెన్ తలొగ్గక తప్పలేదు. బైడెన్ రేస్‌నుంచి తప్పుకుంటూ భారతీయులకు ఒక తీయనికబురు అంత తడబాటులోనూ అమెరికన్ ప్రజలతో పాటు అందిం చారు. అధ్యక్ష పదవికి అభ్యర్థిగా ప్రస్తుత ఉపాధ్యక్షురాలు కమలాహారిస్ అభ్యర్థిత్వానికి మద్దతిస్తానని చెప్పారు.అయితే అది ఆయన అభిప్రాయం మాత్రమే. అభ్యర్థిగా ఎవరు ఉండాలనేది పార్టీ డెమాక్రట్లందరూ కలిసి తీసుకోవాల్సిన నిర్ణయం. ఆమె అభ్యర్థిత్వాన్ని అంత తేలికగా పార్టీలోని వారు ఒప్పుకోకపోవచ్చు. ఇప్పటికే కొందరు డెమాక్రాట్‌లు బహిరం గంగానే వ్యతిరేకిస్తున్నారు. బైడెన్‌ను వ్యతిరేకించడం కమలా హారిస్‌ను ఒప్పుకోవడానికి కాదన్నట్లుగా ప్రకటనలు ఇస్తున్నారు.ఎవరు అభ్యర్థిగా ఉండాలన్నది అమెరికాలో పార్టీ లు, ప్రిమరీలు, కాకస్‌లు తెలుస్తాయి.బ్యాలెట్ ద్వారా జరిపే ఓటింగ్‌ను ప్రైమరీలు,కాకస్ చర్చల ద్వారా జరిపే ఓటింగ్‌ను నిర్ణయిస్తాయి. డెమాక్రటిక్ సభ్యులలో అధిక మద్దతు ఎవరికి ఉందో ప్రైమరీలు కాకస్‌ల ద్వారా తేలిపోతుంది. తర్వాత పార్టీ జరిపే జాతీయస్థాయిలో అత్యధికులు ఒప్పుకున్నఅభ్యర్థి పేరు ప్రకటించబడుతుంది. ఆగస్టు 19న జాతీయ సదస్సు జరుగుతుంది. ఇదివరకటి నిర్ణయం ఇప్పుడు మార్చుకోవాల్సిన అవసరం డెమాక్రటిక్ పార్టీకి వచ్చింది. అందువల్ల సమయం తక్కువగా ఉండే పరిస్థితి ఏర్పడటంతో అన్ని రాష్ట్రాలలో ప్రైమరీలు నిర్వహించడం సాధ్యంకాదు. కొన్ని రాష్ట్రాలలో ఇప్పటికే ఈసందర్భంగా చర్చలు జరుపుతున్నట్లుగా డెమాక్రాట్లు చెబుతున్నారు. మిషిగన్ గవర్నర్ గ్రెచెన్ విట్మర్, క్యాలిఫోర్నియా గవర్నర్ గవిన్‌న్యూసమ్ అభ్యర్థిత్వ పోటీలో ఉన్నారని చెప్పుకుంటున్నారు. ఉపాధ్యక్షురాలిగా, మంచి పేరు తెచ్చుకున్న కమలాహారిస్‌ను పక్కనపెట్టిమరొక అభ్యర్థిని రేసులో ఉంచుతారా అన్న అనుమానం కూడా ఉంది. చాలా మంది డెమాక్రట్ల మద్దతు ఆమెకే ఉందన్న అభిప్రాయం కూడా వినపడుతున్నది. కమలాహారిస్ రేసులో ముందున్నది అని ఎక్కువ మంది అనుకుంటున్నారన్న వార్త కూడా అమెరికా నుంచి బయటకు పొక్కింది. మిషెల్ ఒబామా పేరు కూడా వినపడుతుండటంతో కమలాహారిస్‌కు అభ్యర్థిత్వం దక్కుతుందా అన్న సందేహం కూడా కొందరిలో పొడచూపుతున్నది. అంతిమంగా ఎవరు ఎంపిక కాబోతున్నారో ఆగస్టు 19న జరిగే జాతీయ సదస్సులో బహిర్గతమవుతుంది. అమెరికాలో భారతీయ మూలాలు కలిగిన మహిళ అధ్యక్ష పదవికి పోటీలోఉంటేబ్రిటిష్ మాజీ ప్రధాని రిషీసునాక్ ఎంపికతో పోల్చదగ్గ చారిత్రక అంశంగా మిగిలిపోతుంది. నిజంగానే కమలాహారిస్ ఎన్నికలలో విజయం పొందుతే,భారతీయులకు అంతకంటే గొప్పవరం ఈ దశాబ్ద కాలంలో మరొకటి ఉండదేమో. ఏదిఏమైతేనేం అత్యంత బలమైన దేశంగా పేరు పొందిన యు.యస్.ఏకు కూడా అనుకోని కష్టాలు ఈ విధంగా రావటం ఎవరూ ఊహించని విషయం. దేశాల చరిత్రలలో సంభవించే విషయాలు విభ్రమం కలిపే విధంగా కొన్నిసార్లు జరుగుతాయి. కొన్ని దశాబ్దాలకిందట అమెరికాలో భారతీయ మూలాలుకలిగినమహిళ అధ్యక్ష స్థానానికి పోటీపడే అవకాశం వస్తుందని ఎవరైనా ఉంటే నవ్వుల పాలయ్యే పరిస్థితి వారికి ఉండేది. భారత సంతతి అన్నిరంగాలలో అంతర్జాతీయ స్థాయిలో దూసుకొని పోవడం ఒక ఎత్తయితే రాజకీయంగా కూడా తమ విలక్షణ స్థానాన్ని నిరూపించుకొనే దశకు చేరిందను కోవడం ఇతర దేశవాసులందుకోలేని మరొకఎత్తుగా చెప్పుకోక తప్పదు. ●

july 24MN 5 PG-bz.qxd:july 24MN 5 PG-bz.qxd 01/01/01 7:59 AM Page 1



# అమరావతి వార్త



## ముగిసిన శాకాంబరి ఉత్సవాలు

నందిగామ, జూలై 23, (ప్రభాతవార్త): నందిగామ మండలం పరిధిలోని అంబారుపేట గ్రామం నందు వేంచేసి ఉన్న శ్రీ సత్యమ్మ అమ్మవారి ఆలయం లో శాకంబరీ ఉత్స వాలు మంగళవారం ఘనంగా ముగిశాయి. ఆలయ ఈవో పామర్తి సీతారామయ్య పర్యవేక్షణలో ఆలయ అర్చక స్వాముల నందిగామ సుబ్బారావు శర్మ ఆధ్వర్యంలో వేదమంత్రోచ్ఛారణ నడుమ శ్రీ సత్యమ్మ అమ్మవారి కి ప్రత్యేక



అలంకరణలు కుంకుమార్చన పూజలు వైదిక సాంప్రదాయ పద్ధతిలో నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో శాకంబరి ఉత్స వాలు ముగింపు సందర్భంగా అన్న వితరణ కార్యక్రమాన్ని మాజీ హోం మంత్రి వసంత నాగేశ్వరరావు ప్రారంభించారు. ముందుగా శ్రీ సత్యమ్మ అమ్మవారిని దర్శించుకున్న వసంతకు ఆలయ ఈవో సీతారామయ్య అమ్మవారి పట్టు వస్త్రం, ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పలు ప్రాంతాల భక్తులు పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## పత్తి, మిర్చి రైతులకు వ్యవసాయ శాస్త్రవేత్తల సూచనలు

వత్సవాయి, జూలై 23, (ప్రభాతవార్త): డాక్టర్ కే ఎల్ కృషి విజ్ఞాన కేంద్ర వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్తలు, వ్యవసాయ శాఖ అధికారులు సంయుక్తంగా అధిక వర్షపాతంలో తేమ వల్ల పత్తి పైరుకు నష్ట నివారణ కు సంరక్షణ చర్యలు, జాగ్రత్తలు గురించి రైతులకు సూచనలు చేశారు. మక్కపేట, పెనుగంచిప్రోలు, షేర్ మహమ్మద్ పేట గ్రామ ప్రాంతాలలో రైతు పొలాలను సందర్శించి అధిక వర్షాల వలన ప్రతి పైరు బరువు నేలల్లో వల్లపు ప్రాంతంలో అధిక తేమ వలన ఎర్రబడినట్లు



గుర్తించారు. రైతులు వర్షం తగ్గిన వెంటనే ఎకరానికి 25 కిలోల యూరియా మరియు 20 కిలోల పొటాష్ ఎరువులను అందించాలి. ఆ తర్వాత సూక్ష్మ పోషక లోప నివారణ కొరకు మల్టీక, ఫార్ములా 4, పొటాషియం నైట్రేట్ వంటి సూక్ష్మ పోషకాలు కలిగిన ఎరువులను పై పాటుగా పిచికారి చేయాలి. మిరప నారు మడులలో నారు నుండి తెగులు గమనించినట్లయితే లీటర్ నీటికి రెండున్నర గ్రాముల లైటాక్స్ కలిపి పిచికారి చేయాలి. వరి నారుమడులలో వర్షం తగ్గిన వెంటనే ఐదు సెంట్ల డాక్టర్ కృష్ణం రాజు, డాక్టర్ శివప్రసాద్, డాక్టర్ రాజశేఖర్, వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్త డాక్టర్ వెంకటేశ్వర్లు లు వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీమతి సి.భవాని, రైతులు, వ్యవసాయ విస్తరణ సిబ్బంది పాల్గొన్నారు.

## మందులు, వైద్య పరికరాల ధరల తగ్గుదల



వత్సవాయి, జులై 23, ప్రభాతవార్త: పార్లమెంట్‌లో కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను బడ్జెట్ ప్రవేశ పెట్టారనీ, ఈ బడ్జెట్‌లో అందరూ ఊహించినట్టుగానే పలు కీలక ఉత్పత్తులపై కేంద్ర ట్యాక్స్, జీఎస్టీని తక్కువ చేసింది. అలాగే పలు ముఖ్యమైన వాటిపై పూర్తిగా కేంద్ర పన్నును రద్దు చేసిందనీ జగ్గయ్యపేట నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ కన్వీనర్ మన్నే శ్రీనివాసరావు తెలిపారు. దీంతో దేశవ్యాప్తంగా పలు వస్తువులు ధరలు తగ్గనున్నాయి అని పేర్కొన్నారు. ఈ కారణంగా మందులు, వైద్య పరికరాలు, మొబైల్ ఫోన్లు, చార్జర్లు, సోలార్ ప్యానెళ్ల, దిగుమతి చేసుకునే బంగారం వెండి, సముద్రపు ఆహారం, లెదర్, టెక్స్ టైల్స్, చెప్పులు, షూస్, దుస్తులు, బ్యాగుల ధరలు తగ్గే అవకాశం ఉంది అని ఆయన తెలిపారు.

## 'కేంద్ర బడ్జెట్లో రాష్ట్రానికి కేటాయింపులు హర్షణీయం'

వత్సవాయి, జులై 23, ప్రభాతవార్తం అన్ని ప్రాంతాల, అన్ని రంగాల అభివృద్ధికి, కేంద్రం నుంచి భారీగా నిధులు కూటమి ప్రభుత్వం నిధులను రాబట్టినట్లు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ పాలిట్ బ్యూరో



సభ్యులు టీడీ జనార్ధన్ తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఢిల్లీ పర్యటనలు ఫలించాయని, కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి తగు హామీలు లభించాయన్నారు. దీనిలో భాగంగా ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి రూ.15వేల కోట్ల ఆర్థిక సాయం, రాష్ట్ర జీవనాడి పోలవరం పూర్తికి అధిక నిధులు రాయలసీమ, ప్రకాశం, ఉత్తరాంధ్ర జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ, పారిశ్రామికాభివృద్ధికి హైదరాబాద్-బెంగుళూరు పారిశ్రామిక కారిడార్ అభివృద్ధి, విశాఖ-చెన్నై పారిశ్రామిక కారిడార్‌లోని నోడ్‌లకు ప్రత్యేక సాయం, కొప్పర్తి, ఓర్వకల్లు పారిశ్రామిక కేంద్రాల అభివృద్ధి విశాఖ-చెన్నై కారిడార్‌లో కొప్పర్తికి, హైదరాబాద్ బెంగుళూరు కారిడార్‌లో ఓర్వకల్లుకు నిధులు, నీరు, విద్యుత్, రైల్వే, రోడ్ల ప్రాజెక్టులకు ప్రత్యేక నిధులు విభజన చట్టంలో ఉన్న హామీల అమలు, పూర్వోదయ పథకం ద్వారా ఆంధ్రప్రదేశ్‌కి ప్రత్యేక ప్రాజెక్టు ఉన్నట్లు తెలిపారు.

## 25 నుండి అమేజాన్ ప్రత్యేక వేడుక

విజయవాడ, జూలై 23, ప్రభాతవార్త : లో రియల్ ప్రొఫెషనల్ మరియు లవ్‌బ్యూటీ అండ్ ప్లానెట్‌తో కలిసి లోరియల్ పారిస్ సమర్పించిన ది బ్యూటీసేల్ ప్రముఖ బ్యూటీ బ్రాండ్లపై 60శాతం తగ్గింపు అందిస్తున్నట్లు అమేజాన్ సంస్థ ప్రతినిధులు ప్రకటించారు. లోరియల్ పారిస్, లోరియల్ ప్రొఫెషనల్, లవ్‌బ్యూటీ మరియుప్లానెట్, మేబిలైన్, లాకే మ్, షుగర్ కాస్మెటిక్స్, కలర్‌బార్, ఇన్నిసర్వ్, సెరావీ, జగువార్ 03+ మరియు 250+ ప్రముఖ బ్యూటీ బ్రాండ్లనుండి 8000+ డీల్స్‌ను అందిస్తున్నామన్నారు.

## మత్స్యకార కమీషనర్ నియామకంపట్ల హర్షం

విజయవాడ, జూలై 23, ప్రభాతవార్త :మత్స్యకార కమీషనర్‌గా మత్స్యకార అధికారిని నియమించడంపై ఏపి ఫిషర్‌మెన్ జెఎసి హర్షం వ్యక్తం చేసింది. మంగళవారం విజయవాడలో ఏపి ఫిషర్‌మెన్ జెఎసి చైర్మన్ సైకం రాజశేఖర్ మీడియాతో మాట్లాడుతూ అతి సామాన్యకుటుంబం నుండి వచ్చిన డోలా శంకర్‌ను మత్స్యకార కమీషనర్‌గా నియమించడంపట్ల హర్షం వ్యక్తం చేశారు.



సివిల్ సర్వీస్ అధికారి అయిన డోలా శంకర్ ఇండియన్ ఆర్డినెన్స్ ఫ్యాక్టరీస్‌సర్వీసెస్‌లో పలు విభాగాల్లో సమర్దవంతంగా విధులు నిర్వహించారని, కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో సముద్ర ఉత్పత్తులను ఎగుమతి చేసే మెరైన్ ప్రొడక్ట్స్ ఎక్స్‌పోర్ట్స్ డెవలెప్‌మెంట్ కేరళ రాష్ట్రవిభాగంల డైరెక్టర్‌గా విశేష గుర్తింపు పొందారన్నారు. డోలా శంకర్‌ను మత్స్యకార కమీషనర్‌గా నియమించినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌కు, కొల్లురవీంద్రకు, వనమాడి కొండబాబుకు, బొమ్మిడి నారాయణ నాయకర్‌లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. జెఎసి నేతలు జి గంగాధర్, నడికుదిటి అర్జున, పెదసింగు ఆదినారాయణ పాల్గొన్నారు.

## 'ఆయిల్‌పామ్‌పై అపోహలు విడనాడాలి'

విజయవాడ, జూలై 23, ప్రభాతవార్త : దేశీయంగా ఆయిల్ పామ్ రైతుల శ్రేయస్సు దృష్ట్యా రాష్ట్రప్రభుత్వాలు, పరిశ్రమ మరింత కలిసికట్టుగా పనిచేయాల్సిన సమయామసన్నమైందని ఇటీవల న్యూఢిల్లీలో నిర్వహించిన ఇండియన్ వెజిటెబుల్ ఆయిల్ ప్రొడ్యూసర్స్ అసోసియేషన్ సదస్సులో గోద్రేజ్ ఆగ్రోవెట్‌లో (జివిఎల్) భాగమైన ఆయిల్ పామ్ ప్లాంటేషన్ బిజినెస్ విభాగం తెలిపింది. ఆయిల్‌పాం సాగువల్ల అడవుల నరికివేత, ఎక్కువ నీటివినియోగం, ఆరోగ్యం నుండి రైతుల ఆదాయం వరు పలు అపోహలున్నాయని వాటిని పరిశ్రమగా అంతా కలిసి పారద్రోలాల్సిన బాధ్యత మనపై వుందని వారు తెలిపారు. సదస్సులో పాల్గొన్న సందర్భంగా గోద్రేజ్ ఆగ్రోవెట్ లిమిటెడ్‌లో భాగమైన ఆయిల్ పామ్ బిజినెస్ సిఇఒ సౌగత నియోగి తెలిపారు.

## కేంద్ర బడ్జెట్‌లో ఏపీకి ప్రాధాన్యం చంద్రబాబు సమర్థతకు నిదర్శనం: జీవి



వినుకొండ, జులై23, ప్రభాతవార్త: కేంద్ర బడ్జెట్ కేటాయింపుల్లో ఏపీకి ప్రాధాన్యం ఇవ్వడం ఆహ్వానించతగ్గ శుభపరిణామం అని సీఎం చంద్రబాబునాయుడు సమర్ధతకు ఇది తార్కాణం అని వినుకొండ ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు అన్నారు. ఈ మేరకు మంగళవారం విడుదల చేసిన ఒక ప్రకటన ద్వారా కేంద్రానికి కృతజ్ఞతలు తెలియజేశారు. సమర్థత గల నాయకుడు ఉంటే ఏదైనా సాధ్యమే అని సీఎం చంద్రబాబు నిరూపించారని చెప్పారు. కేంద్ర బడ్జెట్‌లో అమరావతికి రూ. 15వేల కోట్లు కేటాయించడం, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి, పోలవరం వంటి వాటిని ప్రాధాన్యత దక్కడం ప్రస్తుత పరిస్థితుల్లో ఏపీకి ఎంతో అవసరమన్నారు. ఐదేళ్ళ అధికారం వెలగబెట్టిన జగన్ కేంద్రం నుంచి ఏమీ సాధించలేకపోయారని విమర్శించారు. అక్రమ కేసులు, దోపిడి తప్ప ఏనాడు రాష్ట్ర ప్రయోజనాల కోసం జగన్ పోరాడలేదన్నారు. కూటమి ప్రభుత్వంపై ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని సీఎం చంద్రబాబునాయుడ, డిప్యూటి సీఎం పవన్‌కళ్యాణ్‌లు నిలబెడుతున్నారన్నారు.

# 'అమరావతి', 'పోలవరం'పై మాట నిలబెట్టుకున్న కేంద్రం

అమరావతి, జూలై 23, ప్రభాతవార్త ప్రతినిధి: కేంద్రం ప్రవేశపెట్టిన వార్షికబడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వటాన్ని జనసేన పార్టీ మనస్ఫూర్తిగా స్వాగతిస్తుందని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతికి, ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.15 వేలకోట్లు కేటాయించటం, రాష్ట్ర జీవనాడి పోలవరం ప్రాజెక్టు పూర్తికోసం సంపూర్ణ సహకారం అందిస్తామని కేంద్ర ప్రకటించటంపై జనసేన పార్టీ శాసన సభ పక్షం తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని

**-కేంద్ర బడ్జెట్‌ను మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నాం**
**-బడ్జెట్‌లో రాష్ట్రానికి ప్రత్యేక ప్రాధాన్యత హర్షణీయం**
**-అసెంబ్లీ మీడియా పాయింట్‌లో మంత్రి నాదెండ్ల మనోహర్ స్పందన**




అన్నారు. తమ పార్టీ అధినేత, డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్ ఏదైతే ఆశించి 2020లో బిజెపితో పొత్తు పెట్టుకున్నారో ఆ దిశగా అడుగులు పడటం శుభసూచకమని అన్నారు. మంగళవారం అసెంబ్లీ సమావేశాల అనంతరం మీడియా పాయింట్‌లో మంత్రి మనోహర్ మాట్లాడారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలి.. ప్రజలకు మేలు జరగాలి.. మన ప్రాంతానికి పెట్టుబడులు రావాలనే ఉద్దేశ్యంతో జనసేన పార్టీ అధ్యక్షుడు, డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్ 2020 జనవరిలో బిజెపితో పొత్తుపెట్టుకున్నారని తెలిపారు. ఆ రోజు ఆయన కేంద్ర నాయకత్వాన్ని కోరింది ఒక్కటేనని, వైసిపి అరాచకాలు పెరిగిపోయాయి.. స్వలాభం కోసం వాళ్ల అనుసరించే విధానాల వల్ల రాష్ట్రానికి తీవ్ర నష్టం జరుగుతోంది.. అమరావతి రైతులు రోడ్డున పడ్డారు..దయచేసి పట్టించుకోండి..అని ఆ రోజున కోరారని మంత్రి నాదెండ్ల గుర్తుచేశారు. టిడిపి, జనసేన, బిజెపి పార్టీలు కూటమిగా ఏర్పడిన తర్వాత జరిగిన చర్చల్లో భాగంగా సిఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సిఎం పవన్, బిజెపి అగ్రనాయకత్వానికి అమరావతి నిర్మాణానికి సాయం అందించాలని అన్నారని తెలిపారు. రాష్ట్రానికి జీవనాడి పోలవరం ప్రాజెక్టును వీలైనంత త్వరగా పూర్తిగా చేసేలా సహకరించాలని విజ్ఞప్తి చేశారన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంపై కేంద్రం వివక్ష చూపించిందనే భావన కలగకుండా మనందరం కలిసి పనిచేద్దామన్నారు. దీనికి కేంద్ర నాయకత్వం కూడా సానుకూలంగా స్పందించిందని అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ఇవాళ వార్షిక బడ్జెట్‌లో రాష్ట్రానికి మేలుజరిగేలా నిర్ణయం తీసుకున్నారని అన్నారు. పారిశ్రామికంగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేసేందుకు ఈ బడ్జెట్ ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. రాబోయే రోజుల్లో రాజధాని అమరావతిని అద్భుతంగా తీర్చిదిద్దటంతోపాటు ఈ ప్రాంతానికి పెట్టుబడులు వచ్చి ఉపాధి అవకాశాలు మెరుగయ్యే విధంగా కృషిచేస్తామని, ఎలాంటి స్వార్థం లేకుండా రాష్ట్ర ప్రజల ప్రయోజనాలకోసం అంకిత భావంతో పనిచేస్తామని మనోహర్ తెలిపారు.

## వర్సిటీ ఓఎస్డీగా ప్రొఫెసర్ రవికుమార్

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,జూలై 23,ప్రభాతవార్త : ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ ఓఎస్డీగా ప్రొఫెసర్ ఆర్‌విఎస్ఎస్ఎన్ రవికుమార్ (ఫిజిక్స్) నియమితులయ్యారు.అలాగే రూసా కోఆర్డినేటర్‌గా ప్రొఫెసర్ ఎస్.మురళీమోహన్ బాధ్యతలు చేపట్టారు.మంగళవారం ఉదయం ఇన్‌చార్జ్ విసి ప్రొఫెసర్ కంచర్ల గంగాధరరావు ఇరువురికి నియామక పత్రాలు



అందజేశారు.అనంతరం ఓఎస్డీగా రవికుమార్ బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంలో ఇన్‌చార్జ్ రెక్టార్ ఆచార్య రత్న షీలా మణి,ఇన్‌చార్జ్ రిజిస్ట్రార్ ఆచార్య జి.సింహాచలం,దూరవిద్య కేంద్రం డైరెక్టర్ ప్రొఫెసర్ వి.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

**--నేడు బాధ్యతలు చేపట్టనున్న పలువురు**

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో నూతనంగా పదవి బాధ్యతలు తీసుకున్న పలువురు అధికారులు బుధవారం విధుల్లో చేరనున్నారు.దూరవిద్య కేంద్రం డైరెక్టర్‌గా ప్రొఫెసర్ వి.వెంకటేశ్వర్లు (సోషియాలజీ) దూరవిద్య కేంద్రం పరీక్షలకు ఆర్డినేటర్‌గా ప్రొఫెసర్ డి.రామచంద్రన్ (కెమిస్ట్రీ),సిడిసి డీన్‌గా ప్రొఫెసర్ వి.రవికుమార్ (ఫిజిక్స్) లు నేడు బాధ్యతలు సీ్వకరించనున్నారు.

## హారిక కుటుంబానికి రాజకుమారి పరామర్శ

తెనాలి, జులై 23, ప్రభాతవార్త : ఉన్నత చదువులకని అమెరికా వెళ్ళి రోడ్డు ప్రమాదంలో అనంత లోకాలకు వెళ్ళిన జెట్టి హారిక కుటుంబాన్ని మాజీ మహిళా కమీషన్ ఛైర్‌పర్సన్ నన్నపనేని రాజకుమారి, కాంగ్రెస్ పార్టీ ఓబిసి స్టేట్ వైస్ ఛైర్మన్ గుర్రం ద్వారకా శ్రీనివాసులు మంగళవారం పరామర్శించారు. ప్రమాదానికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ఆ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉండే విధంగా సమస్యను ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తన వంతుగా తీసుకువెళతానని అన్నారు.



మృతదేహాన్ని తీసుకురావడానికి ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తుందన్నారు. గురువారం మృతదేహం తెనాలి వచ్చే అవకాశం ఉన్నట్లుగా రాజకుమారి తెలిపారు. ద్వారకా శ్రీనివాస్ మాట్లాడుతూ హారిక కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని, ఆ కుటుంబానికి కలిగిన నష్టం ఎవరూ పూడ్చలేనిదని భగవంతుడు వారికి అండగా ఉండాలని, అదే విధంగా ప్రభుత్వం హారిక కుటుంబ పరిస్థితిని గమనించి త్వరిత గతిన హారిక భౌతిక కాయం తెనాలి వచ్చేందుకు తోడ్పడాలని కోరారు. అనంతరం ద్వారకా శ్రీనివాస్ మాట్లాడుతూ అమెరికాలో చదువుకోవడానికి వెళ్ళి ఐతానగర్ ప్రాంతానికి చెందిన ఇద్దరు వారం రోజుల వ్యవధిలో మృతి చెందడం దురదృష్టకరమన్నారు. రవితేజ తల్లి కష్టంతోనే అప్పులు చేసి అమెరికాకు పంపడం జరిగిందని, ప్రయోజకుడు అయ్యి కొడుకు తిరిగి వస్తాడన్న ఆ తల్లి ఆకాంక్ష నెరవేరకపోవడం అత్యంత బాధాకరమన్నారు.

## ప్రతిభ...సుదీర్ఘ అనుభవంతో రెక్టార్ పదవి


ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,జూలై 23,ప్రభాతవార్త : ప్రతిభ...సుదీర్ఘ అనుభవం ఆచార్య కె.రత్న షీలామణి కి ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఇన్‌చార్జ్ రెక్టార్ పదవిని వరింప చేశాయి.ఇన్‌చార్జ్ ఉపకులపతి ఆచార్య గంగాధరరావు నూతన ఇన్‌చార్జ్ రెక్టారుగా అచార్య రత్న షీలామణి ని నియమించడంతో సమన్యాయం పాటించడంతో పాటు ఆమెకు



ఉన్న సుదీర్ఘ అధ్యాపక అనుభవంకు పెద్దపీట వేసినట్లయింది.నేటికి సీనియర్ అధ్యాపకురాలిగా 37సంవత్సరాల 6నెలలు సర్వీసు పూర్తి చేసుకున్న ఆమె విశాఖపట్నం ఆంధ్ర విశ్వవిద్యాలయం నుంచి ఎంఏ ఆంగ్లం కోర్సును,అన్నా విశ్వవిద్యాలయం నుండి ఎంఫిల్,నాగార్జున విశ్వవిద్యాలయం నుంచి పిహెచ్‌డి పట్టాను పొందారు.తిరుపతి పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో అధ్యాపక వృత్తిని ప్రారంభించిన ఆమె అనంతరం ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో అధ్యాపకురాలిగా సేవలను ప్రారంభించారు.లింగ్విస్టిక్ స్,అప్లైడ్ లింగ్విస్టిక్స్,ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచింగ్ స్పెషలైజేషన్స్‌లో పరిశోధనలు చేయటంతో పాటు పరిశోధన పత్రాలు సమర్పించడం జరుగుతుంది.ఆమె 2016లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుంచి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును,1989లో హైదరాబాద్‌లోని కేంద్రీయ విశ్వవిద్యాలయం నుంచి పిజిడిటిఇ,సిఐఈఎఫ్ఎల్ కోర్సులు పూర్తిచేసి ఉత్తమ పార్టిసిపెంట్ గాను,విశాఖపట్నంలోని ఆంధ్ర విశ్వవిద్యాలయం నుంచి బిఏ కోర్సులో అత్యంత ప్రతిభ కనబరిచి 1982లో బంగారుపతకం,కెవిఆర్ ఎడ్యుకేషనల్ ట్రస్టు నుంచి 2020లో సావిత్రిభాయి ఫూలే విశిష్ట పురస్కారం అవార్డును,అదే ట్రస్ట్ నుంచి 2014లో ఉత్తమ మహిళా అధ్యాపకురాలు పురస్కారం పొందారు.

## 'మధుమేహ వ్యాధిగ్రస్తుల్లో 17శాతం భారతీయులే'

విజయవాడ, జూలై 23, ప్రభాతవార్త: మధుమేహ వ్యాధిగ్రస్తులు తమ నేత్రాలపట్ల జాగ్రత్తలు తీసుకోవాలని, ఒకవేళ మధుమేహం కలిగినట్లయితే కంటి పరీక్షలు చేయించుకోవాలని ఎల్వీ ప్రసాద్ ఐ ఇన్‌స్టిట్యూట్, కోడె వెంకటాద్రి ప్రాంగణం



రెటీనా స్పెషలిస్టు డాక్టర్ ఆదిత్య కపూర్ పేర్కొన్నారు. మంగళవారం విజయవాడ కోడె వెంకటాద్రి చౌదరి ప్రాంగణం ఎల్వీ ప్రసాద్‌నేత్ర వైద్య విజ్ఞాన సంస్థలో ఆయన మాట్లాడారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న మధుమేహ వ్యాధికలిగిన వారిలో 17శాతం మంది భారతదేశంలో ఉన్నారన్నారు. సుమారు 77 మిలియన్ల మంది భారతీయులు మధుమేహంతో బాధపడుతున్నారనిచెప్పారు.2045 నాటికి 125 మిలియన్లకు చేరవచ్చని భావిస్తున్నారని అన్నారు. డయాబెటిక్ రెటినోపతి అనేదికళ్లను ప్రభావితం చేసే ఒక తీవ్రమైన సమస్యగా గుర్తించినట్టు పేర్కొన్నారు. సకాలంలో చికిత్స అందించకపోతే దృష్టిని కోల్పోవచ్చని అన్నారు. చక్కెర స్థాయి రక్తంలోఎక్కువ కావటం వలన రెటీనా రక్తనాళాలు దెబ్బతినటం వల్ల కాంతిని గ్రహించే శక్తిని కోల్పోతారని తెలిపారు.

## ఐడిబిఐ బ్యాంక్ తొలి త్రైమాసికంలో రూ.1,719 కోట్ల నికరలాభం

విజయవాడ, జూలై 23, ప్రభాతవార్త : తొలి త్రైమాసికంలో ఐడిబిఐ బ్యాంక్‌కు రు.1,719 కోట్ల నికర లాభాలు వచ్చాయని ఐడిబిఐ బా ంక్ ప్రతినిధులు ప్రకటించారు. ఇది ఏడాది నుండి ఏడాదికి 40శాతం బలమైన వృద్ధి నమోదుతో పాటు నిర్వహణ లాభం రు.2,076కోట్లు అని, మొత్తం వడ్డీ రాబడి 4.18శాతం నమైదైందని, క్యూ1-2024లో రు.3,998కోట్ల నుండి క్యూ1-2025లో నికరవడ్డీ ఆదాయం రు.3,233 కోట్లు వుందన్నారు. ఏడాది నుండి ఏడాదికి 209 బిపిఎస్ వృద్ధితో సిఆర్ఏఆర్ 22.42శాతం వద్ద వుందన్నారు. రిటర్న్ ఆన్ ఈక్విటీ 19.87శాతం కాగా ఏడాదినుండి ఏడాదికి ఇది 123 బిపిఎస్ వృద్ధి అన్నారు.

## 'నకిలీలపై పియాజియో ఉక్కుపాదం'

విజయవాడ, జూలై 23, ప్రభాతవార్త : తమ కంపెనీకి సంబంధించిన నకిలీ విడిభాగాలను ఉత్పత్తి చేస్తున్న వారిపై కఠినంగా వ్యవహరిస్తూ, చట్టపరమైన దాడులు నిర్వహించినట్లు పియాజియో ఇండియా సంస్థ ప్రతినిధులు ప్రకటించారు. తమ కస్టమర్ల శ్రేయస్సు దృష్ట్యా ఇటీవల విజయవాడలో నగర పోలీస్ కమీషనర్ మార్గదర్శకత్వంలో స్థానిక పోలీసుల సహకారంతో దాడులు నిర్వహించి 350 నకిలీ విడిభాగాలను ఉత్పత్తి చేస్తున్న నిందితులను అరెస్టు చేసినట్లు తెలిపారు. ఆయా విడిభాగాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారన్నారు


**SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, 54-20-1B/3F/U6, 3వ అంతస్తు, కెఫ్‌సి మేడమీద, సూర్యప్రకాష్ స్క్వేర్, గురునానక్ నగర్ రోడ్డు, విజయవాడ-520008, ఎన్.టి.ఆర్.జిల్లా, ఆంధ్రప్రదేశ్. ఫోన్ :0866-2546922

**అమ్మకము కొరకు ముందస్తు ప్రకటన**

**సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 యొక్క రూల్స్ లోని రూల్ 9(1)/8 (6) నిబంధనల అనుసరించి జారీ చేయడమైనది.**

తేది: 18-07-2024

టు, ఋణగ్రహీత'ల చిరునామా: **1. శ్రీ దుర్గాసి రమేష్,** తండ్రి : రాంబాబు, డోర్ నెం.9-31-19, రాయన చిట్టిబాబు వీధి, కొత్తపేట, విజయవాడ - 520002. **వేరొక చిరునామా: శ్రీ దుర్గాసి రమేష్,** తండ్రి : రాంబాబు, 2వ ఫ్లోర్, హనుమాన్ రెసిడెన్సీ, సెయింట్ జాన్స్ స్కూల్ దగ్గర, ఎన్‌టిఆర్ కాలనీ, గుణదల, విజయవాడ - 520008. **2. శ్రీమతి దుర్గాసి రాధిక,** భర్త : రమేష్, డోర్ నెం.9-31-19, రాయన చిట్టిబాబు వీధి, కొత్తపేట, విజయవాడ - 520002. **వేరొక చిరునామా : శ్రీమతి దుర్గాసి రాధిక,** భర్త : రమేష్, 2వ ఫ్లోర్, హనుమాన్ రెసిడెన్సీ, సెయింట్ జాన్స్ స్కూల్ దగ్గర, ఎన్‌టిఆర్ కాలనీ, గుణదల, విజయవాడ - 520008.

**సర్ / మేడమ్**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (2002 యొక్క 54) లోని సెక్షన్ 13(2) దీనితో చదువుకోలసిన సదరు రూల్స్‌లోని రూల్ 3 ప్రకారం ఋణగ్రహీతలకు **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** యొక్క అధీకృత అధికారి **తేది.24-05-2023న** జారీచేసిన డిమాండ్ నోటీసులో తెలిపిన విధంగా **తేది.22-05-2023** నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.1,33,84,070/-** (అక్షరాల ఒక కోటి ముప్పై మూడు లక్షల ఎనభై నాలుగు వేల డెబ్బై రూపాయలు మాత్రమే) + కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు వసూలు నిమిత్తం పైన తెలిపినట్లు 60 రోజులలోగా చెల్లించవలసినదిగా తెలియజేయడమైనది.

మీరు మొత్తం ఋణాలను తిరిగి చెల్లించడంలో విఫలమైనందున సదరు ఆస్తులను సెక్షన్ 13(4) దీనితో సదరు రూల్స్‌లోని రూలు 8(1) ప్రకారం అధీకృత అధికారి సదరు తనఖా ఆస్తిని **తేది.25.07.2023న** స్వాధీనం చేసుకున్నారు. సదరు స్వాధీనత నోటీసును **తేది.30-07-2023న (ఈనాడు : (తెలుగు దినపత్రిక)** మరియు **ది న్యూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్: (ఇంగ్లీష్ దినపత్రిక))** లలో రూలు 8(2) ప్రకారము ప్రచురించడమైనది.

తనఖా ఉంచిన దిగువ తెలిపిన ఆస్తులపై గల **తేది.24-05-2023న** డిమాండ్ నోటీసులో పేర్కొన్న బకాయి మొత్తమును ఈ నోటీసు తేది నుండి 15 రోజులలోగా చెల్లించవలెను. లేని యెడల సదరు ఆస్తులు విక్రయించుటకు బహిరంగ వేలం కొరకు టెండర్లు / కొటేషన్లు సాధారణ ప్రజానీకం వద్ద నుండి ఆహ్వానించబడును.

**స్థిరాస్తి వివరములు**

**ఆస్తి నెం.1 :** విజయవాడ, గుణదల, ఎన్‌టిఆర్ కాలనీ, సెయింట్ జాన్స్ స్కూల్ దగ్గర, సమీప డోర్ నెం.52-1/7-3, ప్లాట్ నెం.47, ఆర్.ఎస్.నెం.404/3, 404/4 లోని 145.2/3 చ॥గ॥ల మొత్తం స్థలంలో 36.0 చ॥గ॥ల అవిభాజ్యపు వాటా విస్తీర్ణంలో నిర్మించిన ఆర్‌సిసి భవనంతో కూడిన హనుమాన్ రెసిడెన్సీ, మొత్తం 3వ అంతస్తు నందు 1100 చ॥అ॥ల ప్లింత్ ఏరియా, 180 చ॥అ॥ల కామన్ ఏరియా, 120 చ॥అ॥ల కార్ పార్కింగ్ ఏరియాతో గల ఆస్తి విజయవాడ, గుణదల జె ఎస్ఆర్ఓ వద్ద తేది.12.11.2020 నాడు రిజిష్టరు కాబడిన రిజిష్టర్డు సేల్ డీడ్ నెం.6655/2020 ప్రకారం శ్రీమతి దుర్గాసి రాధిక, భర్త: రమేష్ గారికి చెందినది. **భవనం హద్దులు : తూర్పు :** యలమంచిలి సుధారాణి గారి ప్లాట్ నెం.59 ఆస్తి, **దక్షిణం :** ప్లాట్ నెం.48, **పడమర :** 33 అ॥ల రోడ్డు, **ఉత్తరం :** శివకుమార్ గారి ఆస్తి. **మూడవ అంతస్తు హద్దులు : తూర్పు :** లిఫ్ట్, మెట్లు & వరండా, **దక్షిణం :** ఓపెన్ టు స్కై, **పడమర :** ఓపెన్ టు స్కై, **ఉత్తరం :** ఓపెన్ టు స్కై.

**ఆస్తి నెం.2:** విజయవాడ, గుణదల, ఎన్‌టిఆర్ కాలనీ, సెయింట్ జాన్స్ స్కూల్ దగ్గర, సమీప డోర్ నెం.52-1/7-3, ప్లాట్ నెం.47, ఆర్.ఎస్.నెం.404/3, 404/4 లోని 145.2/3 చ॥గ॥ల మొత్తం స్థలంలో 36.0 చ॥గ॥ల అవిభాజ్యపు వాటా స్థల విస్తీర్ణంలో నిర్మించిన ఆర్‌సిసి భవనం, హనుమాన్ రెసిడెన్సీ, మొత్తం 2వ అంతస్తు నందు 1100 చ॥అ॥ల ప్లింత్ ఏరియా, 180 చ॥అ॥ల కామన్ ఏరియా, 120 చ॥అ॥ల కార్ పార్కింగ్ ఏరియాతో గల ఆస్తి విజయవాడ, గుణదల జె ఎస్ఆర్ఓ వద్ద తేది.17.10.2020 నాడు రిజిష్టరు కాబడిన రిజిష్టర్డు సేల్ డీడ్ నెం.5836/2020 ప్రకారం శ్రీ దుర్గాసి రమేష్, తండ్రి : రాంబాబు గారికి చెందినది. **భవనం హద్దులు : తూర్పు :** యలమంచిలి సుధారాణి గారి ప్లాట్ నెం.59 ఆస్తి, **దక్షిణం :** ప్లాట్ నెం.48, **పడమర :** 33 అ॥ల రోడ్డు, **ఉత్తరం :** శివకుమార్ గారి ఆస్తి. **రెండవ అంతస్తు హద్దులు : తూర్పు :** లిఫ్ట్, మెట్లు & వరండా, **దక్షిణం :** ఓపెన్ టు స్కై, **పడమర :** ఓపెన్ టు స్కై, **ఉత్తరం :** ఓపెన్ టు స్కై.

తేది: 23-07-2024
ప్రదేశం: విజయవాడ

సం/- అధీకృత అధికారి,
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

july 24MN 6 PG-GNT.qxd:july 24MN 6 PG-GNT.qxd 01/01/01 6:53 AM Page 1



## రాష్ట్ర ప్రతిష్టను దిగజార్చేందుకే జగన్ ఢిల్లీ నాటకం : బాలాజీ

చిలకలూరిపేట,జులై23,ప్రభాతవార్త: ప్రజా సమస్యలను పరిష్కరించే వేదిక అసెంబ్లీకి హాజరుకాకుండా వైసిపి అధినేత జగన్, ఆ పార్టీ ప్రజాప్రతినిధులు కొత్తగా ఢిల్లీ డ్రామాలుమొదలుబెట్టారని జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్రా కో కన్వీనర్ పెంటేల బాలాజీ ఆరోపించారు.



మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో వైసిపిని ప్రజలు ఘోరంగా ఓడించారని, అయినా ఆ పార్టీ నాయకులకు ఇంకనూ సిగ్గురాలేదని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత హత్యాచారాలు ఎక్కువయ్యాయంటూ గగ్గోలు చేస్తూ రాష్ట్ర ప్రతిష్టను దిగజార్చేందుకే జగన్‌రెడ్డి ఢిల్లీ వీధులలోకెళ్లి కొత్తనాటకం ఆడేందుకు మొదలుపెట్టారని బాలాజీ ధ్వజమెత్తారు. రాష్ట్రంలో అసెంబ్లీ సమావేశాలు జరుగుతుంటే వాటిని వదిలేసి ఢిల్లీ వచ్చి ధర్నా చేస్తానని చెబుతున్న జగన్ తనపై ఉన్న కేసులనుంచి తప్పించుకునేందుకే ఈ నాటకాలు ఆడుతున్నారని బాలాజీ అన్నారు. రాష్ట్ర సమస్యలపై అసెంబ్లీలో చర్చిస్తే ఆంధ్రప్రజలు వింటారని, ఢిల్లీ వచ్చి నాటకాలు అడతామంటే విశ్వసించరని స్పష్టం చేశారు. ఐదేళ్లలో చేసిన తప్పులు బయటకు వస్తామనే భయంతో వాటినుంచి తప్పించుకోవడానికి జగన్ ఢిల్లీలో డ్రామాలు చేయాలని చూస్తున్నారని విమర్శించారు. ప్రస్తుత ప్రభుత్వం చేస్తున్న అభివృద్దిని జీర్ణించుకోలేక విమర్శలు చేయడం, రాష్ట్రపతి పాలన కోరడం, దొంగే దొంగ అన్నట్లు ఉందని అన్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతల సమస్యలు, ప్రజాసమస్యలు అయినా అసెంబ్లీలో చర్చించే అవకాశం ఉండగా తమ ఉనికి కాపాడుకోవడానికి ఢిల్లీలో ధర్నాలు అంటూ పలాయనం చిత్తగించడం శోచనీయమని బాలాజీ తెలిపారు.

## అమరావతి నిర్మాణానికి కేంద్ర బడ్జెట్‌లో రూ 15వేల కోట్ల కేటాయింపు శుభపరిణామం: షేక్ జరీనా సుల్తానా

చిలకలూరిపేట,జులై23,ప్రభాతవార్త: కేంద్ర బడ్జెట్‌లో మంగళవారం కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ రాష్ట్రంలో రాజధాని అమరావతి నిర్మాణానికి రూ 15వేల కోట్లు నిధులు కేటాయించడం పట్ల టిడిపి రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి షేక్ జరీనా సుల్తానా హర్షం వెలిబుచ్చారు.



మంగళవారం పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్ట్‌ను పూర్తి చేయడానికి మొత్తం కేంద్రమే నిధులు సమకూరుస్తుందని తెలపడం, చెన్నై నుంచి వైజాగ్ ఇండస్ట్రీరియల్ కారిడార్‌కు ప్రత్యేకంగా నిధులు మంజూరు చేయడం, వెనుకబడిన 7 జిల్లాలకు నిధులు మంజూరు చేస్తామనడం ఎంతో శుభపరిణామని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ ముందు చూపుతో ఎన్‌డిఎలో చేరడమే దీనికి ప్రధాన కారణమని అన్నారు. ప్రజాస్వామ్యం గురించి పోలీసుల తలమీద టోపిలో ఉన్న మూడు సింహాల గురించి మాట్లాడుతున్న జగన్మోహన్‌రెడ్డి ఇప్పటికైనా ప్రజాస్వామ్యం గుర్తుకు తెచ్చుకోవాలని అన్నారు. ప్రజాసమస్యలు పరిష్కారం కావాలంటే వాటిని శాసనసభలో చర్చించాలి కానీ, ఢిల్లీ వెళ్లి తన ఉనికి కోసం ధర్నాలు చేయడం ఏమిటని ఆమె ప్రశ్నించారు. శాసనసభలో మాట్లాడే ధైర్యం లేకనే తన అనుచరులతో ఢిల్లీ వెళ్లి తన ఉనికిని కాపాడుకోవడం కోసం ప్రయత్నం చేయాలని చూడటం రాష్ట్ర ప్రజలందరూ గమనిస్తున్నారని ఆమె వివరించారు. ఇప్పటికైనా జగన్ తన పద్దతి మార్చుకొని ప్రజాస్వామ్య పద్దతిలో శాసనసభకు వచ్చి ప్రజాసమస్యలపై చర్చించాలని ఆమె హితవు పలికారు.

## ప్రాంతీయ పార్టీల సారధ్యంలో 'ప్రత్యేక హోదా' సాధన పగటికలే : కాంగ్రెస్ నేత రాధాకృష్ణ

చిలకలూరిపేట,జులై23,ప్రభాతవార్త: ఎన్నికల ముందు ప్రత్యేక తరగతి హోదా సాధన తమ లక్ష్యమని అందుకోసం ఎటువంటి త్యాగానికైనా సిద్ధమని ప్రగల్బాలు పలికే ప్రాంతీయ పార్టీలు రెండూ ఎన్నికలు పూర్తయిన తరువాత కుంటిసాకులు చెపుతూ రెండు నాలుకల ధోరణి అవలంభిస్తున్నాయని రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, చిలకలూరిపేట నియోజక వర్గ ఇన్‌చార్జి యం రాధాకృష్ణ విమర్శించారు.



వైఎస్ఆర్‌సిపి కేవలం ఎన్‌డిఎ కూటమి రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణలో విఫలమైన అంశాన్ని ప్రధానంగా తీసుకొని ఢిల్లీస్థాయి లో ఉద్యమం చేపట్టాలని తీర్మానించగా, తెలుగుదేశం పార్లమెంటరీపార్టీ జగన్‌రెడ్డి పోరాటాన్ని ధీటుగా ఎదుర్కొని తిప్పికొట్టాలని దిశ నిర్దేశం చేశారే తప్ప ప్రత్యేక హోదా గురించి రెండు పార్టీలు కూడా తమ పార్లమెంట్ సభ్యులతో ఒక్క మాటకూడా మాట్లాడకపోవడం ఆ పార్టీల విధానాలను ప్రతిబింబిస్తున్నాయని రాధాకృష్ణ అన్నారు. రాష్ట్ర సమస్యల పరిష్కార సంజీవిని అయిన ప్రత్యేక హోదాసాధన ఈ రెండు పార్టీ నేతృత్వంలో అందని ద్రాక్షేనని అన్నారు. ఈ ప్రాంతీయ పార్టీలకు ప్రత్యామ్నాయం పక్షిష్ట నాయకత్వంలోని కాంగ్రెస్ పార్టీనేనని, హోదా ఇచ్చినా, తెచ్చినా కాంగ్రెస్‌కే సాధ్యమని తెలిపారు.

## 'ప్రత్తిపాటి' ఆదేశాలతో పట్టణంలో త్రాగునీరు, పారిశుద్ధ్యం, వీధిలైట్ల పరిపరిశీలన

చిలకలూరిపేట,జులై23,ప్రభాతవార్త: మాజీమంత్రి, టిడిపి సీనియర్ శాసనసభ్యుడు ప్రత్తిపాటి పుల్లారావు గత నెలరోజులనుంచి మున్సిపాలిటీలో ఉన్న సమస్యలపై పలుమార్లు మున్సిపల్ కమీషనర్, ఇంజనీరింగ్, పారిశుద్ధ్య అధికారులతో సమీక్ష, సమావేశాలు నిర్వహించారు. వాటిపై యుద్ధ ప్రాతిపదికన దృష్టి సారించి వాటిని పరిష్కరించాలని ఆదేశించారు. దీనితో బాగంగా ముఖ్యంగా పట్టణంలో త్రాగునీరు, వీధి దీపాలు, పారిశుధ్య పరిస్థితిపై మున్సిపల్ కమీషనర్ చక్రాల గోవిందరావు, అధికారులు దృష్టి సారించారు.



మంగళవారం ఉదయం 6గంటలనుంచి కమీషనర్ పట్టణంలో పారిశుధ్య పనితీరుపై ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. శారదా హైస్కూలు వద్దనున్న స్మశానం, వేలూరు రోడ్, మార్కెట్ సెంటర్, అడ్డరోడ్డు సెంటర్, పురుషోత్తమపట్నంలోని పశువుల ఆసుపత్రి వద్ద ప్రధాన మురుగుకాలువలను పరిశీలించారు. ఈ సందర్భంగా పారిశుధ్య అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ప్రతిపక్ష నాయకుడు గంగా శ్రీనివాసరావు, పట్టణ టిడిపి అధ్యక్షుడు పఠాన్ సమద్‌ఖాన్, అధికార ప్రతినిధి మురకొండ మల్లి బాబు, షేక్ అజారుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

## నేడు నాదెండ్ల మండలంలో విద్యుత్ సరఫరా నిలిపివేత

నాదెండ్ల,జులై23,ప్రభాతవార్త: మండలంలోని కనపర్రు గ్రామంలో బుధవారం విద్యుత్ లైన్ల మరమ్మత్తుల కారణంగా ఆ గ్రామం మొత్తం ఉదయం 9గంటలనుంచి మధ్యాహ్నం 2గంటలవరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని విద్యుత్‌శాఖ డిఈఈ ఆర్ అశోక్‌కుమార్ మంగళవారం తెలిపారు. కావున విద్యుత్ వినియోగదారులందరూ సహకరించ వలసినదిగా ఆయన కోరారు.

## పత్తిలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి : 'ఏరువాక' శాస్త్రవేత్తలు

యడ్లపాడు, జులై 23, ప్రభాతవార్త : కురుస్తున్న వర్షాలకు రైతులు వెంటనే పత్తి పొలాలలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలని ఏరువాక శాస్త్రవేత్తల బృంధం తెలిపారు. మండల పరిధిలోని లింగారావుపాలెం, సొలస గ్రామాలలో మంగళవారం వారు పర్యటించారు. లింగారావుపాలెం గ్రామంలోని కటా హరిబాబు, సొలస గ్రామంలో దావల కోటయ్య పొలాలను పరిశీలించారు. ఏరువాక ఇన్‌చార్జి కోఆర్డినేటర్ ఎమ్ నగేష్ రైతులతో మాట్లాడుతూ ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు



ప్రత్తి పొలాలలో సస్యరక్షణ చర్యలు చేయాలని, త్వరితగతిన అంతర కృషి చేసుకొని మల్టీటెక్ ఎకరానికి రెండు కిలోలచోప్పున రెండు వందల లీటర్ల నీటిలో కలుపుకొని పిచికారి చేసుకోవాలని, తరువాత 30రోజుల గడచిన పైరులో ఎకరాకు ఒక బ్యాగ్ యురియా, డిఎపి మరియు 25కెజీల పోటాష్ వేసుకోవాలని తెలిపారు. రంగు పీల్చు మందు మోనోక్రోటోఫాస్ ఒకటి ఈష్టు నాలుగు నిష్పత్తిలో కాడంపూత ద్వారా నివారించుకోవచ్చునని తెలిపారు. లాంఫాం ఏరువాక శాస్త్రవేత్త ఎన్ వెంకటలక్ష్మి మాట్లాడుతూ పూత పిందె రాలకుండా ఉండుటకు 45,60 మరియు 80 రోజుల కాలవ్యవధిలో బోరాన్ లీటర్ నీటికి 1.5గ్రాముల చోప్పున పిచికారీ చేయాలని, అలాగే అందరూ తప్పని సరిగా లింగాకర్షక బుట్టలు ఏర్పాటు చేసుకొని గులాభిరంగు పురుగు ఉధృతిని గమనిస్తూ తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఏరువాక విస్తరణ శాస్త్రవేత్త ఎమ్ వెంకటరాములు వివరిస్తూ ప్రత్తిలో స్వల్పకాలిక పెసర లేదా కొర్ర, మినుము రకాలను అంతర పంటలుగా వేసుకొని అధిక దిగుబడులు సాధించవచ్చునని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా వనరుల కేంద్రం డిడిఎ ఎమ్ శివకుమారి, నరసరావుపేట ఎడిఎ పి మస్తానమ్మ, మండల ఎవో సిహెచ్ సరిత మరియు గ్రామ వ్యవసాయ సహాయకులు షేక్ హజరభీ, రైతులు పాల్గొన్నారు.

## పట్టపగలు ఇంట్లో చోరీ

యడ్లపాడు, జులై 23, ప్రభాతవార్త : మండల కేంద్రం యడ్లపాడు గ్రామంలో పట్టపగలు అదీను పోలీస్ ష్టేషన్‌కు కూతవేటు దూరంలో గృహంలో చోరీ జరిగిన సంఘటన మంగళవారం మధ్యాహ్నం సమయంలో చోటుచేసుకుంది. సంఘటనకు సంబంధించి స్థానిక పోలీసులు తెలిపిన ప్రకారం దేరంగుల శివయ్య అతని భార్య దేవి పొలం పనులకు వెళ్లగా కుమార్తె కాలేజికి




వెళ్లిందని, అయితే కుమారుడు అడుకుంటానికి వెళుతూ ఇంటికి తాళం వేయ కుండా వెళ్లాడని, వీరి అనుమానం చెత్త ఏరుకుంటానికి వచ్చిన గుర్తుతెలియని వ్యక్తులు తాళం వేయకుండా ఉండటాన్ని గమనించి ఇంట్లోకి ప్రవేశించి బీరువా తాళం పగలగొట్టి 5శవర్ల బంగారం, 30వేల నగదు తీసుకుపోవటం జరిగిందని తెలిపారన్నారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేయటం జరిగిందని, సంఘటన స్థలాన్ని రూరల్ సిఐ పి శ్రీనివాసరెడ్డి పరిశీలించటం జరిగిందని, అయితే దొంగ తను తిరిగిన ప్రాంతము అంతా అదారాలు లభ్యం కాకుండా ఉండేందుకు నీటిని చల్లటం జరిగిందని ఎస్సై శామ్యూల్ రాజీవ్ కుమార్ తెలిపారు.

# పల్నాడు జిల్లా వార్త



## త్వరలోనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం : ఎమ్మెల్యే డాక్టర్ అరవింద్‌బాబు

నరసరావుపేట, జులై 23 ప్రభాతవార్త : రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని త్వరలోనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలోని ప్రభుత్వం కల్పిస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. మంగళవారం నరసరావుపేట ఆర్టీసీ డిపో పరిధిలో మూడు నూతన ఆర్టీసీ బస్ సర్వీసులను ఆయన ప్రారంభించారు.



అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ అరవింద్‌బాబు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇచ్చిన మాట ప్రకారం సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రజా రవాణా వ్యవస్థను పటిష్ఠం చేస్తామన్నారు. ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. గతంలో బస్సులు అధ్వాన్నంగా నడిచేవన్నారు. కొత్త బస్సులు అనే మాటే గత ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. ఆర్టీసీ బస్ ప్రయాణం అంటే ప్రజలు గడిచిన ఐదేళ్ల కాలంలో ఎన్నో ఇబ్బందులు పడేవారన్నారు. ప్రజల గురించి ఆలోచించే ప్రభుత్వం కనుకనే బస్ సర్వీసులను నూతనంగా ఏర్పాటు చేస్తున్నామన్నారు. అదే విధంగా ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు అన్ని పథకాలు ప్రజలకు ఖచ్చితంగా అందుతాయన్నారు. ఆర్టీసీ బస్ సౌకర్యాలను, సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు కోరారు. కార్యక్రమంలో ఆర్టీసీ డిపో బత్తుల వీరాస్వామి, పార్టీ నాయకులు విశ్వేశ్వరరావు, మాబు తదితరులు పాల్గొన్నారు.

## షాదీఖానా కమిటీ ఛైర్మన్‌గా రెహమాన్ షరీఫ్

రొంపిచర్ల, జులై 23 ప్రభాతవార్త : పట్టణంలోని షాదీఖానా కమిటీ ఛైర్మన్‌గా షేక్.రెహమాన్ షరీఫ్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఛైర్మన్ షరీఫ్ మాట్లాడారు. కమిటీ ఛైర్మన్‌గా తనపై నమ్మకంతో



శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు షాదీఖానా కమిటీ ఛైర్మన్‌గా నియమించారని తెలిపారు. ఆయనకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే డాక్టర్ అరవింద్‌బాబు ఆదేశాల మేరకు కమిటీ సభ్యుల నియామకం జరిగిందన్నారు. అందరి సహకారంతో షాదీఖానాను అభివృద్ధి చేస్తామన్నారు. ముస్లిం సోదరులకు అవసరమైనటువంటి సేవలు, సౌకర్యాలు షాదీఖానాలో కల్పించడం జరుగుతుందన్నారు. ముస్లిం సోదరుల సహకారంతో షాదీఖానా అభివృద్ధికి ముందుకు వెళ్తామని ఛైర్మన్ రెహమాన్ షరీఫ్ తెలిపారు.

## సాగర్ కుడి కాలువను బాగు చేసేందుకు నిధులు కేటాయించాలి : ఎమ్మెల్యే డాక్టర్ అరవింద్‌బాబు

నరసరావుపేట, జులై 23 ప్రభాతవార్త : సాగర్ కుడి కాలువను బాగు చేసేందుకు నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు కోరారు. మంగళవారం ఆయన అసెంబ్లీలో మాట్లాడారు. గతంలో టిడిపి ప్రభుత్వం రూ.5 వేల కోట్లతో ఆధునీకరణ పనులు చేపట్టిందన్నారు. గడిచిన ఐదేళ్ళ కాలంలో వైకాపా ప్రభుత్వం కాలువ పనులను ఎంతమాత్రం



పట్టించుకోలేదన్నారు. దీంతో రైతులు ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నట్లు తెలిపారు. కుడి కాలువ నిర్వహణ పూర్తిగా లేకుండా పోవడంతో సాగునీరు చివరి భూములకు వెళ్లే పరిస్థితి లేదన్నారు. వేలాది ఎకరాలను సస్యశ్యామలం చేసే కుడి కాలువ ఆధునీకరణపై ప్రత్యేక దృష్టి అవసరమన్నారు. 136 కిలో మీటర్ల మేర రైతులు సాగునీరు తీసుకొని పంటలు పండిస్తున్నారన్నారు. 2014 - 2019 మధ్యకాలంలో రూ.5 వేల కోట్లతో కాలువ పనులను ప్రారంభించడం జరిగిందన్నారు. అయితే 2019 నుండి 2024 మధ్యకాలంలో వైకాపా ప్రభుత్వం ఎంతమాత్రం నిధులు కేటాయించలేదన్నారు. కనీసం రైతులు సాగునీరును ఏ విధంగా వినియోగించుకుంటారో కూడా ఆలోచన చేయలేదన్నారు. రాష్ట్రంలోని అన్ని వ్యవస్థలతో పాటు సాగునీటి వ్యవస్థను వైకాపా ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం చేసిందన్నారు. కాలువలలో పూడిక, తూటికాడ, చెట్లు పెరిగిపోయి నీరు పారే అవకాశం లేకుండా పోయిందన్నారు. రైతులు వ్యవసాయాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత తెలుగుదేశం ప్రభుత్వం తీసుకుంటుందనే నమ్మకాన్ని అన్నదాతలు వ్యక్తం చేస్తున్నారన్నారు. అదే విధంగా పోలవరాన్ని పూర్తి చేసేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు ఈ సందర్భంగా తెలియజేశారు.

## పత్తి పొలాలను పరిశీలించిన శాస్త్రవేత్తలు

నకరికల్లు, జులై 23 ప్రభాతవార్త : నరసరావుపేట వ్యవసాయ సబ్ డివిజన్ పరిధిలో అధిక వర్షాలకు దెబ్బతిన్న పత్తి పొలాలను శాస్త్రవేత్తలు పరిశీలించారు. మంగళవారం కేతముక్కల అగ్రహారం, చిరుమామిళ్ళ, సొలస, లింగారావుపాలెం తదితర గ్రామాలలో వారు పర్యటించారు. కోఆర్డినేటర్ డాక్టర్ ఎం.నగేష్, డాక్టర్ ఎన్.వెంకటలక్ష్మి, డాక్టర్ వెంకటరాములు, వ్యవసాయ అధికారులు ఎం.శివకుమారి,



పి.మస్తానమ్మ, వి.నరేంద్రబాబు, ఎ.హరిప్రసాద్, సరిత ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పొలంలో కాలువలు చేసి నీటిని తొలగించాలన్నారు. పొటాషియం నైట్రేట్ పత్తిపంటపై పిచికారి చేయాలన్నారు. యూరియా వెద పెట్టుకోవాలన్నారు. పురుగులు, పేలు బంక నివారణకు మోనోక్రోటోఫాస్ వాడుకోవాలన్నారు. తేమ ఆరిన తర్వాత గుంటకలతో యాజమాన్యం చేసుకోవాలని శాస్త్రవేత్తలు సూచించారు.

## మండల పరిషత్ కార్యాలయంలో సమీక్ష

నరసరావుపేట టౌన్, జులై 23 ప్రభాతవార్త : నరసరావుపేట మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఎంపిడిఓ రవికాంత్ అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. పారిశుద్ధ్యం, త్రాగునీటి సరఫరాపై మాట్లాడారు. గ్రామాలలో వర్షాల వలన వచ్చే



ఇబ్బందులను తొలగించాలన్నారు. ఎటువంటి పారిశుద్ధ్య లోపం లేకుండా చూడాలన్నారు. పైపులైన్ లీకులు బాగు చేయాలన్నారు. త్రాగునీటిని క్లోరినేషన్ చేయాలని ఎంపిడిఓ రవికాంత్ సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శులు కె.వి.శివప్రసాద్, సతీష్, విజయసుందరరాజు, స్వర్ణలత, శివయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసుల పంపిణీ

నరసరావుపేట, జులై 23 ప్రభాతవార్త : ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న పేద విద్యార్థులకు మంగళవారం రాష్ట్ర బులియన్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు కపలవాయి విజయ్‌కుమార్ ప్లేట్లు,



గ్లాసులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉర్దూ పాఠశాల విద్యార్థులతో పాటు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే చిన్నారుల కోసం ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. మధ్యాహ్న భోజన పథకానికి సంబంధించి విద్యార్థులు ప్లేట్లు, గ్లాసులు లేకపోవడంతో ఇబ్బంది పడుతున్నారని ఉపాధ్యాయులు తన దృష్టికి తీసుకురావడం జరిగిందన్నారు. దీనిపై స్పందించి రూ.10 వేలు విలువ చేసే ప్లేట్లు, గ్లాసులను విద్యార్థులకు పంపిణీ చేశామన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో పేదరికంలో ఉన్నప్పటికీ ప్రతిభ ఉన్న విద్యార్థులు ఎందరో చదువుకుంటూ ఉంటారన్నారు. వారికి తన వైపుగా ఏదైనా అవసరం వస్తే ఉచితంగా చేయూతను అందిస్తానని ఈ సందర్భంగా కపలవాయి విజయ్‌కుమార్ తెలియజేశారు.

## ఏపీకి ప్రాధాన్యం హర్షణీయ: బిజెపి

వినుకొండ,జులై23,ప్రభాతవార్త: కేంద్ర బడ్జెట్‌లో ఏపీకి ప్రాధాన్యం ఇవ్వడం పట్ల పట్టణ బీజేపీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. రాజధాని అమరావతి నిర్మాణానికి రూ. 15వేల కోట్లు, పోలవరంకు సాయం, వెనుకబడిన ప్రాంతాలకు ప్యాకేజీ, పారిశ్రామిక కారిడార్ల అభివృద్ధికి నిధులకు



కేటాయించడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు లెనిన్, రాఘవులు, మేడం రమేష్, చందలూరి సుబ్బారావు, సుధాగణేష్, గర్రె అనిల్, సుధాకర్, రాజా తదితరులు పాల్గొన్నారు.

## బొందిలిపాలెం పేరంటాలమ్మ దేవాలయంలో చోరీ

వినుకొండ, జులై 23, ప్రభాతవార్త: శావల్యాపురం మండలం బొందిలిపాలెం గ్రామంలోని అడవి పేరంటాలమ్మ దేవాలయంలో సోమవారం అర్ధరాత్రి చోరీ జరిగింది. గుడి తాళాలు పగలకొట్టి లోనికి ప్రవేశించిన దుండగులు దేవాలయంలోని రెండు హుండీలు పగలకొట్టి అందులోని



నగదు, బీరువాలోని అమ్మవారి చీరెలు, 4సీసీటీవీ కెమెరాలు వాటికి అమర్చిన టీవీలను దోచుకెళ్లారు. ఈ మేరకు సమాచారం అందుకున్న ఎస్ఐ చల్లా సురేష్, క్లూస్‌టీం సంఘటన స్థలాన్ని పరిశీలించి ఆధారాలు సేకరించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. గతంలో కూడా ఇదే దేవాలయంలో చోరీ జరగడంతో గ్రామస్తులు, భక్తులు ఆందోళన చెందుతున్నారు.

## విత్తన,ఎరువు దుకాణాల్లో అధికారుల తనిఖీ

వినుకొండ,జులై23,ప్రభాతవార్త: మండలంలోని విత్తన దుకాణాలను కమీషనర్ కారా ్యలయం నుంచి సిబ్బంది, స్థానిక వ్యవసాయాధికారులు మంగళవారం తనిఖీ చేశారు. తనిఖీల్లో భాగంగా నాలుగు లక్షల ఐదువేలు ఎనిమిది వందల యాభై రూపాయలు విలువ కలిగిన విత్తనాలకు తగిన బిల్లులు స్టాక్ రిజిస్టర్ నందు వ్యత్యాసాలను గమనించి స్టాప్ సేల్ స్ ఇవ్వడం జరిగింది.



కార్యక్రమంలో వినుకొండ ఏడిఏబి రవిబాబు, స్థానిక వ్యవసాధికారి కె. అంజిరెడ్డి, జిలా ్ల అధికారులు ఏడిఏ సిహెచ్ రవికుమార్, సిహెచ్ శ్రీనివాసరావు, డిడిఏ రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు. దుకాణ యజమానులు తప్పనిసరిగా రైతులకు బిల్లులు చెల్లించాలని చెప్పారు. అనంతరం చీకటీగలపాలెం మిరప షేర్‌నెట్ నర్సరీలను సందర్శించారు.

## ప్రజల దృష్టిని మరల్చడానికే జగన్ ధర్నా: కాంగ్రెస్ ఇన్‌చార్జి డాక్టర్ రామచంద్రారెడ్డి

మాచర్ల, జులై 23 ప్రభాతవార్తః గత ఐదేళ్లలో చేసిన తప్పిదాలను కప్పిపుచ్చుకొని ప్రజల దృష్టిని మరల్చడానికే మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఢిల్లీలో ధర్నా నిర్వహిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ మాచర్ల నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ యరమల రామచంద్రారెడ్డి అన్నారు. వైసీపీ హయాంలో ఎమ్మెల్యేలు, మంత్రులు, ఎంపీలను దూరంగా ఉంచి, వారి సలహాలకు జగన్ ఏమాత్రం విలువ ఇవ్వలేదని ఆరోపించారు.



ఐదేళ్లలో ఎప్పుడైనా రాష్ట్ర ప్రయోజనాల కోసం ఢిల్లీలో ధర్నాగానీ, నిరసన గానీ చేశారా అని ప్రజలు విస్తుపోతున్నారన్నారు. నెలకూడా పూర్తిగా గడవని ప్రభుత్వంపై శాంతిభద్రతల సాకుతో ధర్నా చేయడం విడ్డూరంగా ఉందన్నారు. కోర్టు, పోలీసు విచారణ నుంచి తప్పించుకోవడానికి చేస్తున్న ప్రయత్నంగా ఉందన్నారు. ఆయన వెంట రాగిడి ప్రతాప్‌బాబు, గాదె పుల్లారెడ్డి, చిమటా వెంకటేశ్వర్లు, కొమ్ము కోటేశ్వరరావు, ఆదం తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ ఆశయాలను కొనసాగిస్తున్న సిఎం చంద్రబాబు: 'యాగంటి'

మాచర్ల, జులై 23 ప్రభాతవార్తః సంక్షేమ కార్యక్రమాలకు రూపకల్పన చేసిన వ్యక్తి స్వర్గీయ నందమూరి తారక రామారావు అని, ఆయన ఆశయాలను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కొనసాగిస్తున్నారని టీడీపీ సీనియర్ నేత, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ యాగంటి మల్లికార్జునరావు అన్నారు. మంగళవారం పట్టణంలో ఆర్యవైశ్యులు విజయవంతంగా నిర్వహిస్తున్న అన్నా క్యాంటీన్‌ను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా యాగంటి ఆర్యవైశ్యులకు అభినందనలు తెలిపారు.



యాగంటి మాట్లాడుతూ ఆగస్టు 15వ తేదీన రాష్ట్రంలో 150 అన్నా క్యాంటీన్లు ప్రభుత్వం ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. త్వరలోనే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం ఏర్పాటవుందని, ప్రతి నెలా ఒకటో తేదీనే పింఛన్ అందుతుందని, నిరుద్యోగ భృతి కింద రూ. 3 వేలు అందుతాయని చెప్పారు. మహిళలందరికీ మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందిస్తామన్నారు. ప్రతి రైతుకు ఏడాదికి రూ. 20 వేలను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రైతుల బ్యాంకు ఖాతాల్లో జమచేస్తారన్నారు. అలాగే రైతులకు సబ్సిడీపై విత్తనాలు, వ్యవసాయ పనిముట్లు, పురుగు మందులు, ఎరువులు అందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో విడేల రామకృష్ణ, పోలా సత్యం, దారువేముల రామకృష్ణ, చీదెళ్ల ఆంజనేయులు, నియోజకవర్గ కాపు నేత జక్కా నరసింహారావు, మాచర్ల పట్టణ తెలుగు మహిళా నాయకురాలు పద్మారెడ్డి, భవానిబాయి, తిక్కా కొండలు, దుర్భాకుల ప్రసాద్, పిన్నంశెట్టి కృష్ణ, మేకల సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రాభివృద్ధికి కేంద్రం నిధులు హర్షణీయం: 'జనసేన' అధికార ప్రతినిధి ప్రసాదరావు

మాచర్ల, జులై 23 ప్రభాతవార్తః రాష్ట్రాభివృద్ధికి కేంద్రం నిధులు విడుదల చేయడం హర్షణీయమని జనసేన పార్టీ అధికార ప్రతినిధి నక్షత్రపు ప్రసాదరావు అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ అమరావతి రాజధానికి రూ. 15 వేల కోట్లు బడ్జెట్లో కేటాయించారన్నారు. పోలవరం నిర్మాణానికి, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి, విశాఖపట్నం - చెన్నై రహదారికి భారీగా నిధులు కేటాయించారని చెప్పారు. జనసేన అధినేత పవన్‌కల్యాణ్ రాష్ట్రాభివృద్ధి కోసం పదేళ్లుగా ఎంతగానో శ్రమించారన్నారు. దాని ఫలితంగా ఎన్డీఏ భాగస్వామ్యంతో రాష్ట్రాభివృద్ధికి కేంద్రం నిధులు విడుదల చేసిందన్నారు. అలాంటి నాయకుని సారథ్యంలో పనిచేయడం జనసైనికులుగా గొప్పవరంగా బావిస్తున్నామన్నారు. రాష్ట్రం కోసం పవన్‌కల్యాన్ ఎన్నో త్యాగాలు చేశారని, ఆ త్యాగాలను గుర్తించి టీడీపీ నేతలు జనసైనికుల్ని కలుపుకొని పోవాలని నక్షత్రపు ప్రసాదరావు కోరారు.




## ఆధార్ అప్‌డేషన్ క్యాంపులను విజయవంతం చేయాలి: మున్సిపల్ కమిషనర్

మాచర్ల, జులై 23 ప్రభాతవార్తః మాచర్ల పట్టణంలో బుధవారం నుంచి ఈనెల 27వ తేది వరకు జరగనున్న ఆధార్ అప్‌డేషన్ క్యాంపును విజయవంతం చేయాలని మున్సిపల్ కమిషనర్ వెంకటదాసు సిబ్బందికి సూచించారు. చాటింపు ద్వారా ప్రజలకు దీనిపై అవగాహన కల్పించాలన్నారు.

## చదరంగంలో విద్యార్థి ప్రతిభ

రెంటచింతల, జులై 23 ప్రభాతవార్తః రెంటచింతలకు చెందిన ఉడుముల సాంబశివారెడ్డి మనువడు 9వ తరగతి చదువుతున్న పర్వతరెడ్డి అజయ్ సంతోష్ చదరంగంలో అంతర్జాతీయ ప్రమాణాన్ని సాధించాడు. ఈనెల 9 నుంచి 17వ తేదీ వరకు స్లోవేకియాలో జరిగిన అంతర్జాతీయ ఓపెన్ చెస్ టోర్నమెంట్ అజయ్‌సంతోష్ 2400 ఫిడే ఎల్లో రేటింగ్ అవరోధాన్ని అధిగమించాడు. జూన్ 2024లో కజకిస్తాన్ దేశంలోని అల్మటి నగరంలో జరిగిన ఆసియా యూత్ ఛాంపియన్‌షిప్ అండర్-18 విభాగంలో దేశానికి ప్రాతినిద్యం వహించాడు. అజయ్ చూపిన ప్రతిభతో భారత జట్టు ఓపెన్, ర్యాపిడ్ విభాగాల్లో రజత పతకాన్ని సాధించింది. ఈ సందర్భంగా రెంటచింతల



గ్రామ పెద్దలు, వివిధ క్రీడా సంఘాల ప్రతినిధులు అజయ్‌సంతోష్‌ను అభినందించారు. అజయ్ సంతోష్ తండ్రి వెంకట మయూర్‌బాబు నోయిడాలో ఓ సొంత సివిల్ కన్సల్టెన్సీ నిర్వహిస్తున్నారు. పోటీల్లో బంగారు, రజత, కాంస్య పతకాలతోపాటు నగదు బహుమతులను నిర్వాహకులు చీఫ్ ఆర్బిటర్ దివియక్, రస్టిస్లావ్ అందించారని అజయ్ సంతోష్ తాత ఏపీఎస్‌ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగి ఉడుముల సాంబశివారెడ్డి తెలిపారు.

## బాలిక అదృశ్యంపై ఫిర్యాదు

యడ్లపాడు, జులై 23, ప్రభాతవార్త : మండల పరిధిలోని తిమ్మాపురం గ్రామానికి బాలిక మిస్సింగ్ అయిందని ఎస్సై శామ్యూల్ రాజీవ్ కుమార్ తెలిపారు. గ్రామానికి చెందిన రాయపాటి జాన్,రూప కుమార్తె మిస్సింగ్ అయిందని ఫిర్యాదు చేయటం జరిగిందని, తల్లి రూప ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు నిర్వహించుతున్నామని తెలిపారు. అయితే ఉదయం ఎవరికి తెలపకుండా ఇంటిలో నుండి బట్టలు సర్దుకొని వెళ్లిపోవటం జరిగిందని తెలిపారన్నారు. అయితే ప్రాదమిక సమాచారం మేర అమెకు వివాహ ప్రయత్నాలలో ఉన్నందున వారు చూస్తున్న వివాహ సంబంధం ఇష్టంలేక ఇంటిలోనుంచి వెళ్ళిపోయినట్లు తెలుస్తుందన్నారు.

## 'నూరు శాతం సబ్సిడీపై పండ్ల తోటల పెంపకం'

రెంటచింతల, జూలై 23 ప్రభాతవార్త: మండలంలోని పండ్ల తోటల పెంపకంపై ఆసక్తి ఉన్న రైతులకు జాతీయ ఉపాధిహామీ పథకం ద్వారా వందశాతం సబ్సిడీపై ప్రభుత్వం మొక్కలను అందిస్తుందని ఎంపీడీవో శంకరరావు పేర్కొన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పండ్ల తోటల పెంపకానికి రైతులకు ప్రభుత్వం నూరుశాతం సబ్సిడీతో చిన్న, సన్న కారు రైతులకు మామిడి, చీని, నిమ్మ, సన్న నిమ్మ, జామ, సపోట, కొబ్బరి, సీతాఫలం, దానిమ్మ, నేరేడు, ఆపిల్ బేర్, డ్రాగన్ ఫ్రూట్స్ వంటి తదితర రకాల పండ్ల మొక్కలను అందిస్తుందన్నారు. రైతులు సంబంధిత ఫీల్డ్ అసిస్టెంట్లను సంప్రదించి ఉపాధిహామీ జాబ్‌కార్డులు, పట్టాదారు పాసను పుస్తకం, సన్న, చిన్నకారు రైతు పత్రం జిరాక్స్ కాపీలు అందించి పండ్ల మొక్కలను నాటుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీవో జయచంద్ర, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య పనులు చేపట్టాం: పంచాయతీ కార్యదర్శి కోటేశ్వరరావు




రెంటచింతల, జూలై 23 ప్రభాతవార్త: గ్రామాల్లో పారిశుధ్య పనులు చేపట్టామని మేజర్ పంచాయతీ కార్యదర్శి జి కోటేశ్వరరావు చెప్పారు. మంగళవారం రెంటచింతల పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామీణులు ఇంటి పరిసరాల్లో నీటి నిల్వలు లేకుండా చూడాలన్నారు. తాగునీటి పైపులైన్లు మరమ్మతులు చేసి, కలుషితం కాకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రస్తుత వర్షాలకు సీజనల్ వ్యాధులు ప్రభలే ప్రమాదముందని, గ్రామాల్లో బ్లీచింగ్ చేస్తున్నామని చెప్పారు. మంచినీటి పైపులు లీకేజీలు లేకుండా మరమ్మతులు చేశామని, తాగునీరు కలుషితం కాకుండా జాగ్రత్తలు పాటిస్తున్నామన్నారు. ప్రతి 15 రోజులకోసారి వాటర్ ట్యాంకులను బ్లీచింగ్ చేయిస్తున్నామన్నారు.

## విద్యుత్ శాఖ నిర్లక్ష్యంతో రైతు మృతి

విజయపురిసౌత్, జులై 23 ప్రభాతవార్త: వర్షాలు కురుస్తున్నాయి పొలంలో అరకులు చేస్తూ ఈ సంవత్సరం మంచి పంట వేద్దామనుకున్న ఆ రైతు ఆశలు అడియాశలయ్యాయి. పొలంలో పనిచేస్తున్న సమయంలో విద్యుత్తు తీగలు తెగి పడటం వల్ల రైతు మృతి చెందిన సంఘటన మాచర్ల మండలం పశువేముల గ్రామంలో జరిగింది. గ్రామానికి చెందిన దోసపాటి శ్రీహరి (63) ఎప్పటిలాగే తన పొలంలో పనుల్లో నిమగ్నమయ్యాడు. పొలానికి పనికోసం వచ్చే కూలీలు ఇంకా రాలేదని వారిని పిలిచే





క్రమంలో నాలుగు అడుగులు ముందుకు వేశాడు. అంతే విద్యుత్తు రూపంలో మృత్యువు కబళించింది. పక్కనే విద్యుత్తు వైరు తెగి పొలంలో పడి ఉంది. అది గమనించని శ్రీహరి కాలికి తగిలి షాక్ కొట్టి అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న విజయపురిసౌత్ ఎస్సై పట్టాభిరామయ్య సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు. పోస్టు మార్టం నిమిత్తం మాచర్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతుని బంధువులు ఇది కేవలం విద్యుత్తు శాఖ నిర్లక్ష్యం వల్లే జరిగిందని వాపోయారు.

## అక్రమ మద్యం పట్టివేత

విజయపురిసౌత్, జులై 23 ప్రభాతవార్త: అక్రమంగా మద్యాన్ని తరలిస్తున్న వ్యక్తులను అంతర్ రాష్ట్ర



చెక్‌పోస్టు వద్ద స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో సబ్ ఇన్‌స్పెక్టర్ రవీంద్ర సిబ్బందితో కలిసి పట్టుకున్నారు. మాచర్ల లింగాపురానికి చెందిన బద్దెల చిన్నయ్య, నక్కా రామయ్యలు ద్విచక్రవాహనంపై తెలంగాణ నుంచి 29 మద్యం బాటిల్స్ తీసుకొని వస్తున్న క్రమంలో సరిహద్దు చెక్‌పోస్టు వద్ద తనిఖీల్లో పోలీసులు పట్టుకున్నారు. బాటిళ్లను స్వాధీనం చేసుకొని నిందితులను మాచర్ల స్టేషన్ హౌస్ ఆఫీసర్‌కు అప్పగించి కేసు నమోదు చేశారు.

## సీజనల్ వ్యాధులపై ప్రత్యేక గ్రామసభలు

కారంపూడి, జులై 23 ప్రభాతవార్త: కారంపూడి మండలంలోని వేపకంపల్లి, పెద్దకొదమగుండ్ల, గాదెవారిపల్లె, చినకొదమగుండ్ల గ్రామాల్లో స్వచ్ఛభారత్ జలజీవన్ మిషన్ సీజనల్ వ్యాధులపై ప్రత్యేక గ్రామసభలు ఏర్పాటు చేశారు. ఈఓపీఆర్డీ సత్యప్రసాద్ మాట్లాడుతూ గ్రామాల్లో 100 శాతం మరుగుదొడ్లు వినియోగించుకోవాలన్నారు. తడి, పొడి చెత్తలను విడివిడిగా సేకరించి ఎరువుల తయారీకి వినియోగించాలన్నారు. గ్రామ






పంచాయతీల్లో మురుగు కాలువల్లో పూడికలు ఎప్పటికప్పుడు తీయించాలన్నారు. వాటర్ ట్యాంకులు శుభ్రం చేయించాలని, ఫాగింగ్ మిషన్లతో దోమలు రాకుండా చేయాలన్నారు. పెద్దకొదమగుండ్లలో జరిగిన గ్రామసభకు లక్ష్మయ్య అధ్యక్షత వహించారు. వేపకంపల్లి గ్రామసభలో గ్రామపెద్దలు కోటేశ్వరరావు, మల్లయ్య, శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఆయా గ్రామసభలలో స్వచ్ఛభారత్ మండల కోఆర్డినేటర్ సుబ్బారావు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు రాజు, కరుణాకర్, పంచాయతీ కార్యదర్శులు రామరాజు, రాజేష్‌బాబు, చెన్నకేశవరెడ్డి, వెంకటరమణ, సచివాలయ సిబ్బంది, పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## 'ప్రతిఇంటికీ మరుగుదొడ్డి తప్పనిసరి'

దుర్గి, జూలై 23, ప్రభాతవార్త : ప్రతి ఇంటికి మరుగుదొడ్డి తప్పనిసరని ఐవిఆర్పి ఎంపిడిఓ శివ ప్రసాద్ అన్నారు. మరుగుదొడ్ల ఆవశ్యకతపై సోమవారం అడిగొప్పల, ధర్మవరం గ్రామాలలో జరిగిన గ్రామసభలలో పాల్గొన్నారు. ప్రతి గ్రామంలోను నూటికినూరుశాతం మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టాలన్నారు. గ్రామాలలో పారిశుధ్య చర్యలు చేపట్టాలని ఇంటి పరిసరాలలో మురుగు చేరకుండా



చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి ఇంటికి మరుగుదొడ్డి సౌకర్యం కల్పించే విధంగా చేపట్టడం జరుగుతుందన్నారు. మరుగుదొడ్ల నిర్మాణంపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు నలబోతుల వెంకటేశ్వర్లు(చిన్నబ్బాయి), జానకిరామయ్య, గ్రామ కార్యదర్శులు హాజీఉద్దీన్, శివకుమార్, స్వచ్ఛభారత్ మండల కోఆర్డినేటర్ బెంజిమెన్, ఎంపిడిఓ కార్యాలయ జూనియర్ అసిస్టెంట్ మనోజ్, ఇంజినీరింగ్ అసిస్టెంట్ శివతేజ, దుర్గారావు, సుబ్బారావు, బత్తుల శ్రీను, గౌరిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి పాలనలో విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం

### --జనసేన మంగళగిరి ఇన్‌చార్జి చిల్లపల్లి శ్రీనివాసరావు

మంగళగిరి, జూలై 23,ప్రభాతవార్త : తిరుపతి పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో 2020-23 విద్యాభ్యాసం చేసిన విద్యార్థులు తమకు జరిగిన అన్యాయానికి న్యాయం చేయాలని కోరుతూ చిల్లపల్లి శ్రీనివాసరావుకు వినతిపత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా చిల్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎస్సీ,ఎస్టీ విద్యార్థులకు ఉపయోగకరంగా ఉండే ఎపిఎస్ ఐపిఎస్ కోర్సు తోపాటు ఫీజు రీయింబర్స్‌మెంట్ ప్రవేశపెట్టి చంద్రబాబు ఎంతోమేలు చేశారన్నారు.జగన్ పరిపాలనలో ఎస్సీ ఎస్టీ విద్యార్థుల రీయింబర్స్‌మెంట్ సదుపాయాలు కల్పించలేదని ఆగ్రహం వ్యక్తంచేశారు.2020-23 కోర్సు




ఆయిపోయిన విద్యార్థుల సర్టిఫికేట్లు అడిగితే మీకు ఫీజు రీయింబర్స్‌మెంట్ లేదు సర్టిఫికేట్లు పొందాలంటే పూర్తిగా డబ్బులు చెల్లించాలని డిమాండ్ చేసినట్లు చెప్పారు.పద్మావతి మహిళా విద్యార్థులకు జరుగుతున్న అన్యాయానికి వ్యతిరేకంగా ఆందోళన కార్యక్రమాలు చేపట్టినట్లు చెప్పారు.సచివాలయ సిబ్బంది ఉన్నతాధికారులతో ఎన్నోసార్లు కలసి సమస్య విన్నవించుకున్నా ఎవరూ పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తంచేశారు.ఇప్పటికైనా మాకు న్యాయం జరుగుతుందనే ఆశతో పవన్ కళ్యాణ్,నారా లోకేష్ లను కలసి సమస్యను పరిష్కరించాలని ఆశిస్తున్నట్లు తెలిపారు.వారి సమస్యను డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ దృష్టికి మరియు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్ళి సమస్య పరిష్కారం దిశగా కృషిచేస్తానని చిల్లపల్లి శ్రీనివాసరావు హామీ ఇవ్వడం జరిగింది.

## సమీకృత కలెక్టరేట్ భవనానికి అవసరమైన స్థలాన్ని పరిశీలించిన కలెక్టర్

బాపట్ల,జులై23,ప్రభాతవార్త: బాపట్ల జిల్లా కలెక్టరేట్ నూతన భవన నిర్మాణానికి అవసరమైసన ప్రభుత్వ స్థలాలను జిల్లా కలెక్టర్ .జె వెంకట మురళీ మంగళవారం పరిశీలించారు.ప్రస్తుతం కలెక్టరేట్ కొనసాగుతున్న ప్రాంతం 57.17 ఎకరాల వీస్తీర్ణంలో ఉందని కలెక్టర్‌కు అధికారులు వివరించారు.



కలెక్టరేట్ పరిదిలోని భూమికి సంబందించిన దస్త్రాలు,మ్యాప్‌లను ఆయన పరిశీలించారు.ప్రస్తుతం కలెక్టరేట్ భవనం 57 ఏకరాలలో విస్తరించి ఉండటంతో ఆ భూమి సరిహద్దులలో ఆయన పర్యటించారు. అనంతరం ప్యాడిసన్ పేటలో ఖాళీగా ఉన్న 54,16 ఎకరాల ప్రభుత్వ భూమిని ఆయన పరిశీలించారు.మూలపాలెంలో ని వైద్య కళాశాల భవనం వద్ద ఉన్న భూమిని,కర్లపాలెం సత్యవతిపేటలోని తాటితోపు స్థలాన్ని పరిశీలించారు. ఆయన వెంట జిల్లా రెవిన్యూ అదికారి సిహెచ్ సత్తిబాబు,ఆర్డీవో జి.రవీందర్,సర్వే ల్యాండ్ రికార్డ్స్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి ఇతర మత్తు పదార్ధాలను కట్టడి చేయడానికి ప్రత్యేక చర్యలు : ఎస్పీ

బాపట్ల,జులై23,ప్రభాతవార్త: మహిళలు,చిన్నారుల భద్రతకు అధిక ప్రాదాన్యతనిస్తూ నేరాలను నియంత్రించడానికి జిల్లాలో పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని జిల్లా ఎస్పీ తుషార్ డూడి తెలిపారు.స్థానిక జిల్లా పోలీస్ కార్యాలయంలో మంగళవారం ఎస్పీ తుషార్‌డూడి మాట్లాడుతూ అసాంఘీక కార్యకలాపాలను కట్టడి చేయడానికి గంజాయి ఇతర మత్తు పదార్థాల అక్రమ రవాణాను ,నిల్వలను ,వినయోగాన్ని అరికట్టడానికి అకతాయి అగడాలను కట్టడి చేయడానికి జిల్లా వ్యాప్తంగా



పోలీస్ సిబ్బంది పగటి పూట గస్తీనిర్వహించడం జరగిందన్నారు.నిర్మాణుష ప్రదేశాలలో అకతాయిలు ఎక్కువగా ఉండటానికి,నేరాలు జరగడానికి అవకాశం ఉనన ప్రదేశాలలో పోలీస్ సిబ్బంది విస్తృతంగాగస్తీ నిర్వహించారన్నారు. ప్రధాన కూడళ్ళలో,పాఠశాలలు కళాశాలల వద్ద ముఖ్యమైన ప్రదేశాలలో పెట్రోలింగ్ నిర్వహించారన్నారు.జిల్లాలో ఎవరైనా,ఎక్కడైనా మహిళల పట్ల చిన్నారుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తే చట్ట పరంగా తీవ్రమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. గంజాయి ఇతర మత్తు పదార్థాలను రవానా చేసిన కల్గి ఉన్నా,విక్రయంచినా అట్టివారిపై కఠిన చర్యలు తీసుకోవడంజరుగుతుందన్నారు. గంజాయి,మత్తు పదార్థాలకు బానిసలైన వారు వాటి బారినుంచి బయట పడాలనే ఉద్ధేశంఉంటే పోలీస్ శాఖను సంప్రదించాలని సూచించారు.అటువంటి వారికి రిహాబిటేషన్‌సెంటర్‌లకు పంపి కౌన్సిలింగ్ నిర్వహించడం జరుగుతుదని ఆయన తెలిపారు. జిల్లాలో జిల్లా ఎస్పీ తుషార్ డూడి అదేశాల మేరకు నిర్మానుష ప్రదేశాలలో,ముఖ్యమైన ప్రాంతాలలో పోలీస్ సిబ్బంది గస్తీ నిర్వహించి అనుమానిత ప్రదేశాలలో సోదాలు నిర్వహించారు.

## రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది: అన్నం సతీష్ ప్రభాకర్

బాపట్ల,జులై23,ప్రభాతవార్త: ఆంధ్రరాష్ట్ర అభివృద్ధికి బిజెపిప్రభుత్వం చిత్తశుద్ధితో ముందుకు వెళుతుందని భారతీయ జనతాపార్టీ నాయకులు,మాజి శాసన మండలి సభ్యులు అన్నం



సతీష్‌ప్రభాకర్ అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ సమావేశాలలో తలపెట్టిన బడ్జెట్ సమావేశంలో ఏపి రాజధాని అభివృద్ధికి రూ.15వేల కోట్లు రూపాయలు మంజూరు చేస్తున్నామని,అవసరమైన నిధులను మరింత మంజూరు చేస్తామని ప్రకటిచటండం అభినందనీయమన్నారు. గత ఐదు సంవత్సరాల పాలనలో అభివృద్దిలో వెనకడుగులో ఉన్న ఏపిని మరింత అభివృద్ధి చేసేందుకు ఐదు సంవత్సరాలలో పూర్తి స్థాయిస్థాయిలో సహాకరిస్తామని చెప్పడం సంతోకరమన్నారు. సాద్యమైనంత వరకు పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని కేంద్ర ప్రభుత్వం ప్రకటించిందని ,అదే విధంగా రాయలసీమ,ఉత్తరాంధ్ర ,ప్రకాశం,అభివృద్దికి నిదులు కేటాయిస్తున్నట్లు ప్రకటించారన్నారు. విశాఖ చెన్నై, ఓర్వకల్లు బెంగుళూరు పారిశ్రామిక కారిడార్ కు నిధులు కేటాయిస్తుననట్లు ప్రకటించడం గొప్ప విషయమని ఆయన తెలిపారు. ఏపిలో పరిశ్రమల ఏర్పాటుకు తొడ్పాటు ఆందిస్తామని,ఉద్యోగాలు,నైపుణ్య అవకాశాలు కల్పించెందుకు పూర్తి స్థాయిలో ఆంధ్రప్రదేశ్‌కు సహకరిస్తామని కేంద్ర ప్రభుత్వం ప్రకటించిదన్నారు. ప్రధానంగా విభజన చట్టానికి కట్టుబడి ఉండటంతో పాటు ఏపిలో ప్రత్యేక అభివృద్ధి పనులు చేపట్టినట్లు పార్లమెంట్‌లో ఆర్థిక శాఖ మంత్రి నిర్మలాసీతారామన్ ప్రకటించారన్నారు. దేశవ్యాప్తంగా 500 కంపెనీలలో కోటి మంది నిరుద్యోగులకు ప్రధానమంత్రి నరేంద్రమోడీ అధ్వర్యంలో ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో కేంద్ర ప్రభుత్వం ముందుకు వెళుతుందని ఆయన తెలిపారు.

## 'అన్ని దానాల్లోకెల్లా విద్యాదానం గొప్పది'

బాపట్ల,జులై23,ప్రభాతవార్త: విద్యాదానం అన్ని దానాలలో కన్నా గొప్పదని మండల విద్యాశాఖాధికారి ఎస్ నిరంజన్ తెలిపారు. మండల పరిదిలోని చెరువు జమ్ములపాలెం ఎన్‌చర్చి మండల ప్రాథమిక పాఠశాల విద్యార్థు లకు దాత పానకాల రాయుడు అధ్వర్యంలో మంగళవారం విద్యార్థులకు నోటు పుస్తకాలు,పెన్నులను పంపిణి చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా



పాల్గొన్న ఎంఈవో నిరంజన్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన పుస్తకాలను దాత ఎన్‌జివోస్ అసోసియేషన్ కోశాధికారి పానకాల రాయుడు అందజేయడం అభినందనీయమన్నారు. విద్యార్థులు బాగా చదువుకుని జీవితంలో ఉన్నతంగా ఎదగాలని ఆయన తెలిపారు. విద్యతోనే ఉన్నత విలువలు,స్థాయి లభిస్తుందన్నారు. దాతల సహాయం పొందిన విద్యార్థులు భవిష్యత్‌లో 10 మందికి దానం చేసే విధంగా ఉద్యోగ,ఉపాధి పొందాలంటే విద్యతోనే సాధ్యమన్నారు. దాత పానకాల రాయుడు మాట్లాడుతూ ప్రతి ఏడాది ప్రభుత్వ పాఠశాలలకు తాను పుస్తకాలు అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో బాపట్ల రెడ్‌క్రాస్ సోసైటీ కార్యదర్శి నారాయణభట్టు, ఉపాధ్యాయులు జోగి శ్యామ్‌సుందరీ,కన్నెగంటి జాన్‌వేస్లీ,తదితరులు పాల్గొన్నారు.

## జిబిసి రోడ్డుపై డివైడర్ మార్క్ఏర్పాటు: 'వార్త' ప్రభావం

పొన్నూరు, జూలై 23,ప్రభాతవార్త: ఎట్టకేలకు ఆర్అండ్‌బి అధికారులు వార్త కథనానికి స్పందించారు. ఆదివారం అర్ధరాత్రి చీరాల నుంచి హైదరాబాదు వెళ్ళే ఆరంజ్ ట్రావెల్స్‌కు సంబంధించిన ప్రైవేట్ బస్సు పొన్నూరులో డివైడర్‌ను ఢీకొట్టింది. దీనిపై మంగళవారం నాడు వార్త దినపత్రికలో డివైడర్‌ను



ఢీ కొట్టిన ట్రావెల్స్ బస్సు అనే శీర్షిక కథనం ప్రచురించింది. పట్టణంలో రోడ్ల విస్తరణ సందర్భంగా జీబిసి రోడ్డుపై డివైడర్‌ను ఏర్పాటు చేశారు. అయితే సదరు డివైడర్ ఏర్పాటు చేసిన అధికారులు అక్కడ డివైడర్ ఉన్నట్లు ఎలాంటి సూచికలు ఏర్పాటు చేయకపోవడంతో వాహనదారులకు అక్కడ డివైడర్ ఉన్నట్లు తెలియడం లేదు. మరీ రాత్రి సమయం, వర్షం పడే సందర్భంగా అసలు డివైడర్ ఉన్నట్లు తెలియదు. డివైడర్ ప్రారంభంలో డివైడర్ ఉన్నట్లు సూచిక ఏర్పాటు చేయకపోవడం వల్లే ప్రమాదం జరిగిందని పలువురు పౌరులు, ప్రయాణీకులు ఆవేదనను వెళ్ళగక్కారు. ప్రయాణీకుల అవస్థలను గుర్తించిన వార్త దినపత్రికలో కథనాన్ని ప్రచురించింది. దీంతో ఆర్అండ్‌బి అధికారులు స్పందించి డివైడర్ వద్ద డివైడర్ ఉన్నట్లు సూచికను ఏర్పాటు చేశారు. సూచిక ఏర్పాటుకు కృషి చేసిన వార్త దినపత్రిక యాజమాన్యానికి ప్రయాణీకులు, పౌరులు కృతజ్ఞతలు తెలిపారు.

## దెబ్బతిన్న వెదసాగు పంట పొలాలను పరిశీలించిన అధికారులు

అమృతలూరు, జూలై 23, ప్రభాత వార్త: ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మండలంలోని పలు గ్రామాల్లో వర్షపు నీరు నిలిచి దెబ్బతిన్న వెద వరిసాగు పంట పొలాలను జిల్లా వ్యవసాయాధికారులు,



శాస్త్రవేత్తలు మంగళవారం మోపర్రు, పెదపూడి గ్రామాల్లో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయాధికారి వై.రామకృష్ణ ఆయా గ్రామాల రైతులతో మాట్లాడుతూ వర్షాలకు దెబ్బతిన్న వెద వరిసాగు రైతులకు ప్రభుత్వం ద్వారా విత్తనాలు సరఫరా చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. రైతులు అధైర్యపడవద్దని చెప్పారు. ఏరువాక కేంద్రం శాస్త్రవేత్తలు డా. ఎం.ఉష, డా. ఎన్.కామాక్షి, బాపట్ల ఉప్పునీటి పరిశోధన కేంద్రం సీనియర్ శాస్త్రవేత్త డా. మృదుల, ఏడిఏ టి.రత్నకుమారి దెబ్బతిన్న వరి పంట పొలాలు పరిశీలించి రైతులకు పలు సలహాలు ఇచ్చారు. పొలాల్లో నిల్వ ఉన్న నీటిని బయటకు తీసి 25-30రోజులు పైరులకు ఎకరాకు 20కేజీలు యూరియా చల్లాలని, 20-25రోజులున్న వెదసాగు పైరుల్లో కలుపు నివారణకు నామిని గోల్డ్ ఎకరాకు 100ఎంఎల్, రైస్ స్టార్ ఎకరాకు 330ఎంఎల్ నీటిలో కలిపి పిచికారి చేయాలని తెలిపారు. పంటల పరిశీలలో ఎఓ వి.లోకేశ్వరి, ఎఇఓ ఐ.శ్రీకాంత్, విఏఏలు పాల్గొన్నారు.

## పలు రైళ్ళకు నిడ్రోలులో హాల్ట్‌సౌకర్యం కల్పించాలి: డిఆర్ఎంకు బిజెపి నేతల వినతి

పొన్నూరు, జూలై 23,ప్రభాతవార్త: భారతీయ జనతాపార్టీ పొన్నూరు మండల అధ్యక్షుడు గోవాడ వెంకటకృష్ణారావు ఆధ్వర్యంలో గుంటూరు రైల్వే డిఆర్ఎంను కలిసి వినతిపత్రం అందజేశారు. బిజెపి



జిల్లా అధ్యక్షుడు వనమా నరేంద్ర నేతృత్వంలో మంగళవారం గుంటూరు రైల్వే డిఆర్ఎంను కలిసి వినతిపత్రం అందజేశారు. నిడుబ్రోలు రైల్వే స్టేషన్‌లో జన శతాబ్ది, శేషాద్రి, సింహపురి ఎక్స్‌ప్రెస్ రైళ్ళకు హాల్ట్ సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌చార్జి చెరుకూరి తిరుపతిరావు, పొన్నూరు నియోజకవర్గ కన్వీనర్ వరికూటి సుధాకర్, సురేష్, సోమేశ్వరరావు, జనార్ధనరావు, గురుబాలు, శ్రీనివాస్, లక్ష్మీపార్వతి తదితరులున్నారు.

## దోమల నివారణా మందు పిచికారీ: మునిసిపల్ కమిషనర్

పొన్నూరు, జూలై 23,ప్రభాతవార్త: పట్టణంలోని పలువురు పౌరులు కోరిన మీదట దోమల నివారణకు మురుగు కాలువలను శుభ్రం చేస్తున్నట్లు మునిసిపల్ కమిషనర్ సీఎంఎ నయీం అహ్మద్ తెలిపారు. పట్టణ పౌరులు కూడా కాలువల్లో చెత్తా చెదారాన్ని పడవేయవద్దని కోరారు. ప్రస్తుతం వర్షాకాలం కావడంతో కురుస్తున్న వర్షాలకు కలువల్లో మురుగునీరు పారుదల కాకపోవడంతో దోమల



ఉత్పత్తికేంద్రాలుగా మారాయన్నారు. దోమలనివారణకు కాలువల్లో సిల్ట్‌ను తొలగించి ఆయిల్ బాల్స్‌ను వేయడంతో పాటు, దోమల నివారణా మందును పిచికారి చేస్తున్నట్లు చెప్పారు. పట్టణ పరిధిలోని ఫైర్ స్టేషన్ రోడ్డు, బంగ్లారోడ్డు, ఎరుకలవాడ రోడ్డు, మార్కెట్ ఎదురు రోడ్డు, మసీదు కార్నర్‌రోడ్డు,విద్యానగర్ మెయిన్ రోడ్డు శ్రీలక్ష్మీ థియేటర్ రోడ్డు తదితర చోట్ల కాలువల్లో సిల్ట్‌ను తొలగించి ఆయిల్ బాల్స్‌ను వదలడంజరిగిందన్నారు. పట్టణ పౌరులు కుడా తడి, పొడి చెత్తలను వేర్వేరుగా మునిసిపల్ పుష్‌కార్ట్స్‌కు అందించాలని కమిషనర్ కోరారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ టివిఎస్ఎన్ ప్రసాద్, పలువురు శానిటేషన్ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

## గొయ్యి తవ్వారు....వదిలేశారు!

### -పట్టించుకోని మునిసిపల్ అధికారులు-ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రజల గగ్గోలు

పొన్నూరు, జూలై 23,ప్రభాతవార్త: మునిసిపల్ అధికారులు చేస్తున్న నిర్వాకానికి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఏదైనా సమస్య వచ్చినప్పుడు సమస్యను తక్షణమే పరిష్కరించే విధంగా మునిసిపల్ అధికారులు ఆలోచన చేయకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. పట్టణంలోని విద్యానగర్



సాయి రెసిడెన్సీ సమీపంలో మంచినీటి పైపు లైన్‌కు మరమ్మత్తులు చేసేందుకు పెద్ద గొయ్యి తవ్వారు. సమస్య పరిష్కారం అయ్యాక మళ్ళీ గొయ్యిని పూడ్చకుండా వదిలేశారు. దీంతో ఇటీవల కురిసిన వర్షానికి మట్టి మొత్తం రోడ్డుపైకి ప్రజలకు ఇబ్బంది కరంగా మారింది. ద్విచక్రవాహనదారులు, ముసలివారు జారీ కిందపడిన సందర్భాలు కోకొల్లలని ఆ ప్రాంత వాసులు చెప్తున్నారు. గొయ్యి తవ్వినప్పుడు సంబంధిత ప్రాంతంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవపోవడంతో రాత్రి వేళ విద్యుత్ పోయిన సందర్భంలో వాహనదారులు గొయ్యిలో పడిన సందర్భాలు కూడా ఉన్నాయంటున్నారు. ఇప్పటికైనా మునిసిపల్ అధికారులు ఇలాంటి గొయ్యిలు తవ్వినప్పుడు తక్షణమే పూడ్చేవిధంగా చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో ఆ ప్రాంతంలో ప్రమాద సూచికలను ఏర్పాటు చేయాలని ప్రజానీకం కోరుతున్నారు.

## అంకెల గారడీతో ప్రజలను మభ్యపెడుతున్న బిజెపి: జక్కా రవీంద్రనాథ్

పొన్నూరు, జూలై 23,ప్రభాతవార్త: గత పదేళ్ళుగా కేంద్రంలోని భారతీయ జనతాపార్టీ అంకెల గారడీ బడ్జెట్‌ను ప్రవేశపెట్టి ప్రజలను మభ్యపెడుతుందని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి జక్కా రవీంద్రనాథ్ ధ్వజమెత్తారు. మంగళవారం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టి బడ్జెట్ అంతా అంకెల గారడీ తప్ప



మరోకటి కాదన్నారు. బిజెపి ప్రభుత్వం ఒట్టిమాటలు కట్టిపెట్టి గట్టిమేల్ తలపెట్టాలని సూచించారు. ఏపికి 15వేల కోట్లు కేటాయించడంపై జక్కా స్పందించారు.2014నుంచి ఇప్పటి వరకు ఇది 11వ బడ్జెట్ అని అన్ని బడ్జెట్‌లలో రాష్ట్రానికి బిజెపి ఇచ్చింది శూన్యమన్నారు. ఏపి రీఆర్గనైజేషన్ యాక్టు ప్రకారం రాష్ట్రానికి రూ.15లోల కోట్లు అవసరం ఉండగా అది నేడు 20లక్షల కోట్లకు చేరిందన్నారు. కేంద్రం ప్రకటించిన రూ.15వేల కోట్లు ఏ మూలకు వస్తాయన్నారు. కేవలం ఏపి ఎంపీలతో మూడోసారి అధికారంలోకి వచ్చామన్న కృతజ్ఞతను కూడా బిజెపి చూపించకపోవడం ధారుణమన్నారు. ఈ ఐదేళ్ళలో సంవత్సరానికి రూ.2లక్షల కోట్లు కేటాయించి రాష్ట్రం నిలదొక్కుకోవడానికి ప్రయత్నించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని కూటమి పార్టీలు నిధుల కోసం కేంద్రంపై ఒత్తిడి తేవాలని, ఉద్యమ స్ఫూర్తితో నిధులను రాబట్టాలని జక్కా హితవు పలికారు.

## విద్యార్థులు అభ్యాసన నైపుణ్యాలు సాధించేలా కృషిచేయాలి: ఎంఇఒ

పొన్నూరు, జూలై 23,ప్రభాతవార్త: అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థుల్లో అభ్యాన నైపుణ్యాలను సాధించే విధంగా కృషి చేయాలని మండల విద్యాశాఖాధికారి కె.శ్రీనివాసరెడ్డి సూచించారు. మండల పరిధిలోని బ్రాహ్మణకోడూరు గ్రామంలో మంగళవారం జరిగిన శిక్షా సప్తాహ్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ



ప్రభుత్వం ప్రవేశపెట్టి శిక్షా సప్తాహ్ కార్యక్రమం విజయవంతం అయ్యేవిధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. వారం రోజులపాటు జరిగే ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం సూచించిన షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు, విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలను పెంపొందించేందుకు సంబంధించిన ప్రతిజ్ఞను ఉపాధ్యాయులచే చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పిబిఎన్‌లో నూతన కోర్సు ప్రారంభం: కరస్పాండెంట్ నన్నపనేని అన్నారావు

పొన్నూరు, జూలై 23,ప్రభాతవార్త: నిడుబ్రోలు పిబిఎన్ కళాశాలలో 2024-25 సంవత్సరం నుండి భారత ప్రభుత్వ నైపుణ్య రంగ సంస్థ, పిబిఎన్ కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో డిగ్రీలో బ్యాంకింగ్ ఫైనాన్షియల్ సర్వీసెస్, ఇన్స్యూరెన్స్ నూతన కోర్సును ప్రవేశపెట్టినట్లు కళాశాల కరస్పాండెంట్ నన్నపనేని అన్నారావు, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్.శివకుమారి తెలిపారు. జిల్లాలో బికాం-బిఎఫ్ఎస్ఐ కోర్సుకు అనుమతి పొందిన ఏకైక కళాశాల పిబిఎన్ మాత్రమేనన్నారు. మూడవ సంవత్సరములో ఆయా రంగాలలో శిక్షణా సమయంలో స్టైఫండ్ సదుపాయం ఉన్నట్లు చెప్పారు. ప్రభుత్వ ఫీజు రీఎంబర్స్‌మెంట్ ఈ కోర్సుకు కూడా వర్తిస్తుందన్నారు. కోర్సు పూర్తి చేసిన విద్యార్థులకు ఖచ్చితమైన ఉద్యోగ అవకాశాలు ఉంటాయన్నారు. ఆసక్తి కలిగిన విద్యార్థులు ఈ అవకాశాన్ని సది్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

## భవిష్యత్తులో ఈవీ ఇండ్రస్టీలో మిలియన్ ఉద్యోగాలు: డాక్టర్ వి.సందీప్

పొన్నూరు, జూలై 23,ప్రభాతవార్త: భవిష్యత్తులో ఈవీ(ఎలక్ట్రిక్ వెహికల్) ఇండస్ట్రీలో మిలియన్ ఉద్యోగాలు క్రియేట్ చేయబడుతాయని ఎన్ఐటి ఏపి అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ వి.సందీప్ అన్నారు. చేబ్రోలు మండలం, వడ్లమూడి విజ్ఞాన్స్ లారా ఇంజనీరింగ్ కళాశాలలో వైబ్రంట్ అడ్వోకసీ ఫర్ అడ్వాన్స్‌మెంట్ అండ్ నర్చరింగ్ ఆఫ్ ఇండియన్ ల్యాంగ్వేజస్(ఏఐసీటిఈ-వాణి) ఆర్థిక సహకారంతో




విద్యుదీకరణ చలనశీలత ఎలక్ట్రిక్ వాహనాలతో భవిష్యత్‌ను రూపొందించడం అనే అంశంపై మూడు రోజుల పాటు నిర్వహించ నున్న వర్క్‌షాప్‌ను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ వి.సందీప్ మాట్లాడుతూ భవిష్యత్ అంతా ఎలక్ట్రిక్ వెహికల్స్‌దేనని పేర్కొన్నారు. ఎలక్ట్రిక్ వెహికల్స్ డిజైనింగ్‌ను ఎలక్ట్రికల్, మెకానికల్ విభాగాలు కలిసి పనిచేయాలన్నారు. ఇప్పటికే సెంట్రల్ గవర్నమెంట్ ఎలక్ట్రికల్ వెహికల్స్‌ను కొనేవారికి రాయితీలు ఇవ్వడం ద్వారా ప్రోత్సహిస్తుందన్నారు. కాబట్టి విద్యార్థులందరూ ఎలక్ట్రిక్ వెహికల్స్‌లో వినియోగించే టెక్నాలజీల మీద పట్టు సాధించినట్లయితే ఉజ్వల భవిష్యత్ ఉంటుందన్నారు. ముఖ్య అతిథిగా హాజరైన విజ్ఞాన్స్ విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య మాట్లాడుతూ బ్యాటరీ యొక్క పనితనం, స్టోరేజ్ గురించి విద్యార్థులకు వివరించారు. బ్యాటరీ నుంచి వచ్చేటటువంటి వ్యర్థాలను విసర్జించడం ఒక సవాల్ అని తెలిపారు. భవిష్యత్‌లో హైడ్రోజన్‌తో పనిచేసే వాహనాలు వినియోగంలోకి వచ్చే అవకాశం ఉందని తెలిపారు. రాబోవు 50సంవత్సరాలలో విద్యుత్ వాహనాలకు సంబంధించి మరింత సాంకేతికత అందుబాటులోకి వస్తుందని చెప్పారు. ప్రిన్సిపాల్ డాక్టర్ కె.ఫణీంద్రకుమార్, ఆయా విభాగాల డీన్లు, విభాగాధిపతులు, రీసెర్చ్ స్కాలర్స్ పాల్గొన్నారు.

# ప్రతిష్టాత్మక చిత్రం బిఎస్ఎస్12



యాక్షన్ – హల్క్ బెల్లం కొండసాయి శ్రీనివాస్ 12వ సినిమాని లెజండరీ కోడి రామకృష్ణ 75వ జయంతి సందర్భంగా ఆయన్ని స్మరించుకుంటూ అఫీషియల్‌గా అనౌన్స్ చేశారు. పరిశ్రమలోకి అడుగుపెట్టి 10 సంవత్సరాలు పూర్తి చేసుకున్న బెల్లం కొండ సాయి శ్రీనివాస్‌కి బిఎస్ఎస్12 ప్రతిష్టాత్మక చిత్రం బిఎస్ఎస్ 12 హైబడ్జెట్, అత్యుత్తమ సాంకేతిక విలువలతో మ్యాసీవ్ స్కేల్ రూపొందుతోంది. ఈ చిత్రానికి డెబ్యూటెంట్ లుధీర్ బైరెడ్డి దర్శకత్వం వహిస్తుండగా, మూన్‌షైన్ పిక్చర్స్ మహేష్ చందు నిర్మిస్తున్నారు. శివన్ రామకృష్ణ సమర్పిస్తున్న ఈ చిత్రం బెల్లం కొండ సాయి శ్రీనివాస్‌కి మోస్ట్ ఎక్స్‌పెన్సీవ్ మూవీ. 400 ఏళ్లనాటి గుడి నేపథ్యంలో ఒకల్ట్ థ్రిల్లర్‌గా రూపొందుతున్న ఈ చిత్రం బెల్లం కొండ సాయి శ్రీనివాస్‌ను మునుపెన్నడూ చూడని అవతార్‌లో ప్రెజెంట్ చేస్తోంది. అనౌన్స్‌మెంట్ పోస్టర్‌లో హీరో పురాతన ఆలయం ముందు నిలబడి ఉన్నాడు. గుడిపై సూర్యకిరణాలు పడడంతో పోస్టర్‌మొత్తం డివైన్ వైబ్ కనిపించింది. బెల్లం కొండ సాయి శ్రీనివాస్ తుపాకీ పట్టుకుని గుడిని చూస్తున్నారు. పోస్టర్ అదిరిపోయింది, గొప్ప ఇంపాక్ట్ క్రియేట్ చేసింది. లుధీర్ బైరెడ్డి అన్ని కమర్షియల్ అంశాలతో కూడిన ఇంట్రస్టింగ్, పవర్‌ఫుల్ స్క్రిప్ట్‌ను సిద్ధం చేశారు. ఇప్పటికే షూటింగ్ ప్రారంభమైన ఈ సినిమా రేపటి నుంచి రెండో షెడ్యూల్ ప్రారంభం కానుంది. ఈ చిత్రానికి అత్యుత్తమ టెక్నీషియన్లుగా పని చేస్తున్నారు. శివేంద్ర కెమెరామ్యాన్, లియోన్ జెమ్స్ సంగీతం అందిస్తున్నారు. కార్తీక శ్రీనివాస్ ఆర్ ఎడిటర్, శ్రీ నాగేంద్ర తంగాల ఆర్ట్‌డైరెక్టర్. తారాగణం: బెల్లం కొండ సాయి శ్రీనివాస్. సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: లుధీర్ బైరెడ్డి, నిర్మాత: మహేష్ చందు, సహ నిర్మాత: సాయి శశాంక్, బ్యానర్: మూన్‌షైన్ పిక్చర్స్, సమర్పణ: శివన్ రామకృష్ణ, డీవీపీ: శివేంద్ర, సంగీతం: లియోన్ జేమ్స్, ఎడిటర్: కార్తీక శ్రీనివాస్ ఆర్, ఆర్ట్: శ్రీనాగేంద్ర తంగాల, పబ్లిసిటీ డిజైనర్: అనంత్ కంచెర్ల, పీఆర్వో: వంశీ–శేఖర్, మార్కెటింగ్: వాల్స్ అండ్ ట్రెండ్ తదితరులు.

# 'శివం భజే' ట్రైలర్ విడుదల

ప్రపంచ వ్యాప్తంగా ఆగస్టు 1న విడుదలకి సిద్ధంగా ఉన్న గంగా ఎంటర్టైన్‌మెంట్స్ 'శివం భజే' చిత్రం ట్రైలర్ నేడు విడుదల చేశారు. ఇటీవల విడుదలైన 'రం రంగ ఈశ్వరం' పాట లిరికల్ వీడియోకి ఇప్పటికే సామాజిక మాధ్యమాల్లో అనూహ్య స్పందన లభించడంతో చిత్ర నిర్మాత మహేశ్వరరెడ్డి రెట్టింపు ఉత్సాహంతో ఈ రోజు ట్రైలర్ లాంచ్ ఈవెంట్ గ్రాండ్‌గా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా హీరో విశ్వక్‌సేన్, దర్శకుడు అనిల్ రవిపుడి, సంగీత దర్శకుడు తమన్ హాజరవ్వగా ట్రైలర్ అద్భుతంగా ఉందంటూ వాళ్లు ప్రశంసలు కురిపించారు. ట్రైలర్ చూస్తే ఇంటర్నేషనల్ క్రైమ్, మర్డర్ మిస్టరీ, సీక్రెట్ ఎజెంట్, శివుడి ఆటలాంటి అనేక అంశాలతో ఆద్యంతం ఆసక్తికరంగా ఉంది. వికాస్ బడిస నేపథ్య సంగీతం కొన్ని సన్నివేశాలని ఎలివేట్ చేయగా శివేంద్ర విజువల్స్ మరికొన్ని చోట్ల హైలైట్ అయ్యాయి. హీరో అశ్విన్ నటనలో విశ్వరూపం చూపించేలా ఉన్నారు. అప్సర్ దర్శకత్వంలో తెరకెక్కనున్న ఈ న్యూఏజ్ డివైన్ సస్పెన్స్ థ్రిల్లర్ చిత్రంలో అశ్విన్ సరసన, దిగంగనా సూర్యవంశీ హీరోయిన్‌గా నటించారు. అర్బాజ్ ఖాన్, దిగంగనా సూర్యవంశీ, హైపర్ ఆది, మురళీశర్మ, సాయిధీన, బ్రహ్మాజీ, తులసి, దేవి ప్రసాద్, అయ్యాప్ప శర్మ, శకలక శంకర్, కాశీ విశ్వనాథ్, ఇనాయ సుల్తాన తదితరులు ఇందులో ప్రధాన పాత్రలు పోషించారు. ఈ సందర్భంగా చిత్ర నిర్మాత మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, 'మా శివం భజే' ట్రైలర్ ఈవెంట్‌కి ముఖ్యఅతిథులుగా విచ్చేసిన హీరో విశ్వక్‌సేన్‌కి దర్శకుడు అనిల్ రవిపుడికి, సంగీత దర్శకుడు తమన్‌కి ధన్యవాదాలు. విడుదలైన కాసేపటికే విజువల్స్, సంగీతం, నిర్మాణ విలువల గురించి ప్రశంసలు రావడం చాలా సంతోషంగా ఉంది. ఇటీవల విడుదల చేసిన మా మొదటి పాట 'రం రం ఈశ్వరం' కి వైపులా నుండి అద్భుతమైన స్పందన లభించింది. మా మ్యూజిక్ డైరెక్టర్ వికాస్ బడిస నేపథ్య గీతం, పాటలు ఈ చిత్రానికి చాలా బలమయ్యాయి. హీరో అశ్విన్‌బాబు నటనలో విశ్వరూపం చూపించారు. సినిమాటోగ్రాఫర్ శివేంద్ర దాశరథి విజువల్స్ ఇండస్ట్రీ అగ్ర నిపుణులు, ఉన్నతమైన సాంకేతిక విలువలతో మా సంస్థ గంగా ఎంటర్‌టైన్‌మెంట్స్ మొదటి చిత్రం ప్రతిష్టాత్మకంగా చిత్రీకరించాం. దర్శకుడు అప్సర్‌వినూత్న కథ, కథనాలు అద్భుతంగావచ్చాయి. ఈ చిత్ర విజయంపై మేము పూర్తిగా నమ్మకంతో ఉన్నాం. ఆ మహేశ్వరుడి దీవెనలు, అన్ని వర్గాల ప్రేక్షకుల ఆశీస్సులతో ఆగస్టు 1న ఈ చిత్రాన్ని ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేయడానికి సిద్ధంగా ఉన్నాం' అని అన్నారు. సాంకేతిక సిబ్బంది: ఎడిటర్: ఛోటా కె ప్రసాద్, ప్రొడక్షన్ డిజైనర్: సాహిసురేష్, మ్యూజిక్ డైరెక్టర్: వికాస్ బడిస, ఫైట్ మాస్టర్: పృథ్వీ, రామకృష్ణ, డీఓపి: దాశరథి శివేంద్ర, పిఆర్ఒ: నాయుడు సురేంద్ర కుమార్ – ఫని కందుకూరి (బియాండ్ మీడియా) మార్కెటింగ్: టాక్ స్కూప్, నిర్మాత, మహేశ్వర రెడ్డి మూలి, దర్శకత్వం: అప్సర్ తదితరులు.



## ప్రేక్షకుల ప్రశంసలు అందుకుంటున్న నభానటేష్

హీరోయిన్ నభానటేష్ మంచి పర్ ఫార్మర్ అనే పేరు అటు ప్రేక్షకుల్లో ఇటు చిత్ర పరిశ్రమలో ఉంది. తన రీసెంట్ మూవీ 'డార్లింగ్'తో ఈ గుర్తింపును మరింత పెంచుకుంది నభానటేష్. ఈ సినిమాలో స్ప్లిట్ పర్సనాలిటీ క్యారెక్టర్‌లో నభానటేష్ నటన అందరినీ ఆకట్టుకుంటోంది. ఐదారు వేరియేషన్స్‌లో నటించిన ప్రేక్షకుల్ని ఇంప్రెస్ చేస్తోంది నభా. ఆమె పాత్రకు ప్రేక్షకులు థియేటర్స్‌లో బాగా కనెక్ట్ అవుతున్నారు. కెరీర్ స్టారింగ్ లోనే నభాకు ఇలాంటి మంచి క్యారెక్టర్ దొరకడం ఆ క్యారెక్టర్‌లో ఆమె మెప్పించేలా పర్‌ఫార్మ్ చేయడం విశేషమనే చెప్పుకోవాలి. 'డార్లింగ్' సినిమా ట్రైలర్ రిలీజ్ నుంచే నభానటేష్ యాక్టింగ్‌కు అప్రిషియేషన్స్.. వచ్చాయి. ఇలాంటి పాత్రలో నటించాలనేది తన డ్రీమ్‌గా చెప్పుకుంది హీరోయిన్. 'డార్లింగ్' సినిమాలో ప్రియదర్శితో కలిసి నభానటేష్ నటించింది. ఈ చిత్రానికి అశ్విన్‌రామ్ దర్శకత్వం వహించారు. రొమాంటిక్ కామెడీగా ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై కె నిరంజన్ రెడ్డి, శ్రీమతి చైతన్య నిర్మించారు. గత వారం 'డార్లింగ్' సినిమా థియేటర్స్‌లోకి వచ్చింది.

# ఐదు భాషల్లో 'డబుల్ ఇస్మార్ట్'



ఉస్తాద్ రామ్ పోతినేనిన్, డాషింగ్ డైరెక్టర్ పూరి జగన్నాథ్ డెడ్లీ కాంబినేషన్‌లో మోస్ట్ ఎవైటెడ్ పాన్ ఇండియా మూవీ డబుల్ ఇస్మార్ట్ చుట్టూ బజ్ చాలా స్ట్రాంగ్‌గా ఉంది. పోస్టర్‌లు, టీజర్, పాలకు ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. ఇది మ్యాసీవ్ బ్లాక్ బస్టర్ ఇస్మార్ట్ శంకర్‌కి సీక్వెల్, ప్రోమోలు ప్రామిస్ చేసినట్లు ఈమూవీలో మాస్, యాక్షన్, డ్రామా, ఎంటర్‌టైన్‌మెంట్ డబుల్ డోస్ ఉంటుంది. డబుల్ ఇస్మార్ట్ ఆగస్టు 15న థియేటర్లలో ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈ మూవీ గురువారం స్వాతంత్ర్య దినోత్సవం, సోమవారం రక్షా బంధన్ హాలీడేస్‌తో 5 రోజుల వీకెండ్ అడ్వాంటేజ్ ఉంటుంది. మేకర్స్ ప్రైమ్ షో ఎంటర్‌టైన్‌మెంట్‌తో కొలాబరేట్ అయ్యారు. డబుల్ ఇస్మార్ట్ తెలుగు, హిందీ, తమిళం, మలయాళం, కన్నడ ఐదు భాషలు వరల్డ్ వైడ్ థియేట్రికల్ రైట్స్‌ని ప్రైమ్ షో ఎంటర్‌టైన్‌మెంట్ నిరంబన్ రెడ్డి అండ్ చైతన్య రెడ్డి సొంతం చేసుకున్నారు. పాన్ ఇండియా బ్లాక్‌బస్టర్ హనుమాన్‌ని అందించిన డిస్ట్రిబ్యూషన్ హౌస్ చాలా గ్రాండ్‌గా ఐదు భాషల్లో డబుల్ ఇస్మార్ట్‌ని విడుదల చేయడానికి ప్లాన్ చేస్తోంది. పూరి కనెక్ట్స్ బ్యానర్‌లో పూరి జగన్నాథ్, ఛార్మీ కౌర్ నిర్మించిన ఈ సినిమాలో సంజయ్ దత్ పవర్‌ఫుల్ పాత్రలో నటించగా, రామ్ సరసన కావ్య థాపర్ హీరోయిన్‌గా నటించింది. మణిశర్మ సంగీతం అందించారు. సామ్ కె నాయుడు, జియాని జియానెలీ ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ హ్యాండిల్ చేస్తున్నారు. నటీనటులు: రామ్ పోతినేని, సంజయ్ దత్, కావ్య థాపర్, అలీ, గెటప్ శ్రీను తదితరులు. సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: పూరి జగన్నాథ్, నిర్మాతలు: పూరి జగన్నాథ్, ఛార్మి కౌర్, బ్యానర్: పూరి కనెక్ట్స్, వరల్డ్ వైడ్ రిలీజ్: ప్రైమ్ షో ఎంటర్‌టైన్‌మెంట్, సిఇఒ: విషు రెడ్డి, సంగీతం: మణిశర్మ, సినిమాటోగ్రఫీ: సామ్ కె నాయుడు, జియాని జియాన్నెలి, స్టంట్ డైరెక్టర్: కేచ, రియల్ సతీష్, పిఆర్వో: వంశీ–శేఖర్, మార్కెటింగ్: హ్యాష్ ట్యాగ్ మీడియా తదితరులు.



ప్రియాంక మోహన్ నయా లుక్


# 'డెడ్ పుల్ అండ్ వాల్వరిన్' తెలుగు ట్రైలర్



మార్వెల్ మూవీ యూనివర్స్‌లో మరో కొత్త సినిమా ఫ్యాన్స్‌ను ఉర్రూతలురించేందుకు రెడీ అయింది. డెడ్ పుల్ మూవీ ఫ్రాంచైజ్ నుంచి మూడో సినిమాగా డెడ్ పుల్ అండ్ వాల్వరిన్ సినిమా ఈ జులై 26న విడుదలవ్వనుంది. ఈ సినిమాలో సూపర్ హీరో డెడ్ పుల్‌తో పాటు మిలీనియమ్ సూపర్ హీరో ఎక్స్ మెన్‌లో మోస్ట్ ఫెవరేట్ వాల్వరిన్ కూడా సిల్వర్ స్క్రీన్‌పై ఫైట్లు చేయబోతున్నాడు. దీంతో ఒకేసారి ఇద్దరు హీరోలు చేయ బోయే అద్భుతమైన విన్యాసాలను మూవీ లవర్స్ డెడ్ పుల్ అండ్ వాల్వరిన్ ద్వారా వీక్షించబోతున్నారు. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా టీజర్ అండ్ ట్రైలర్స్‌కు వరల్డ్ వైడ్ విపరీతంగా క్రేజ్ ఏర్పడింది. ఈ నేపథ్యంలో మార్వెల్ టీమ్ ఈ సినిమాను అన్ని భాషల్లో ఉన్న సినీ అభిమానులను మరింత అలరించే విధంగా తీర్చిదిద్దేందుకు డబ్బింగ్ వెర్షన్స్‌ను సిద్ధం చేస్తున్నారు. తెలుగులో ఈ సినిమా డబ్బింగ్ ఫ్యాన్స్‌ను అత్యంత ఆకట్టుకుందనే విషయం తెలుగు ట్రైలర్ చూస్తే అర్థం అవుతుంది. తెలుగులో ఉన్న ట్రెండింగ్ పదాలను, యూత్ మధ్య విపరీతంగా వినిపించే పదాలతో ఉన్న డైలాగ్స్ ఈ సినిమాకు హైలెట్ అవ్వనున్నాను. తెలుగు సినీ అభిమానులు ఇటీవల ఇష్టపడిన కుర్చీమడతపెట్టి, కెవ్వుకేక, రింగ రింగ ఇలా అనేక అన్ లైన్ ట్రెండింగ్ కీ వర్డ్స్‌తో డెడ్ పుల్ అండ్ వాల్వరిన్ తెలుగు వెర్షన్ సిద్ధం అయింది. ఈ చిత్రంలో వాల్వరిన్‌గా హుయ్ జాక్ మెన్, డెడ్ పుల్‌గా రయన్ రెనాల్డ్స్ కనిపించబోతున్నారు. ప్రపంచ వ్యాప్తంగా జులై 26న ఈ సినిమా భారీస్థాయిలో విడుదల అవుతుంది.

## 'తెలుసు కదా' రెగ్యులర్ షెడ్యూల్


స్టార్ బాయ్ సిద్దు జొన్నల గడ్డ టిల్లు స్క్వేర్ సెన్సేషనల్ బ్లాక్‌బస్టర్ సక్సెస్ తర్వాత తన నెక్స్ట్ ప్రాజెక్ట్ 'తెలుసు కదా'తో అలరించబోతున్నారు. ప్రముఖ స్టైలిస్ట్ నీరజ కోన ఈ మూవీలో డైరెక్టర్‌గా డెబ్యూ చేస్తున్నారు. నీరజ కోన, సిద్ధు స్టార్‌డమ్‌ను దృష్టిలో ఉంచుకుని పర్ఫెక్ట్ స్క్రిప్ట్‌ను రెడీ చేశారు. టాప్‌ప్రొడక్షన్ వాల్యూస్‌తో సినిమాలని నిర్మించే పీపుల్ మీడియా



ఫ్యాక్టరీ ఈ ప్రాజెక్ట్‌ను చాలా గ్రాండ్‌గా నిర్మిస్తోంది. ఈచిత్రం ఇప్పుడు రోలింగ్‌కి రెడీ అయ్యింది. 'తెలుసు కదా' రెగ్యులర్ షూటింగ్ ఆగస్ట్ 5 నుంచి ప్రారంభం కానుంది. ఈ కీలకమైన, లెన్తీ షెడ్యూల్‌లో టాకీ పార్ట్స్‌తో పాటు సాంగ్స్‌ని షూట్ చేస్తారు. హైదరాబాద్‌లో 30 రోజుల పాటు సాగే షెడ్యూల్ ఇది. మూవీ లీడ్ కాస్ట్ షూటింగ్‌లో పాల్గొంటారు. నిర్మాతలు ప్రీ- ప్రొడక్షన్ విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకున్నారు. టైటిల్ గ్లింప్స్ గ్రాండ్ ప్రొడక్షన్ స్టాండర్డ్స్‌ని సూచిస్తుంది. రాశిఖన్నా, శ్రీనిధిశెట్టి హీరోయిన్స్‌గా కనిపించనున్న ఈ సినిమా కోసం సిద్ధూ జొన్నలగడ్డ స్టైలిష్‌గా మేకోవర్ కానున్నారు. వైవాహర్ష కీలక పాత్రలో నటిస్తున్నారు. హై బడ్జెట్‌తో టిజి విశ్వప్రసాద్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి వివేక్‌కూచిభొట్ల సహ నిర్మాత. ఈ సినిమాలో టాప్ టెక్నీషియన్లు పనిచేస్తున్నారు.

# 'కంగువ' ఫస్ట్ సింగిల్ 'ఫైర్‌సాంగ్'

స్టార్ హీరో సూర్యనటిస్తున్న ప్రెస్టీజియస్ మూవీ 'కంగువ' అక్టోబర్ 10న దసరా పండగ సందర్భంగా ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు వస్తోంది. ఈసినిమా మ్యూజిక్ ప్రమోషన్స్ ప్రారంభించారు. సూర్య పుట్టిన రోజు సందర్భంగా 'కంగువ' సినిమా నుంచి ఫస్ట్ సింగిల్ 'ఫైర్ సాంగ్' రిలీజ్ చేశారు.. ఈ పాటలో యుద్ధ వీరుడుగా సూర్యమేకోవర్, ఫెరోషియస్ లుక్స్ ఆకట్టుకుంటున్నాయి. దేవీశ్రీ ప్రసాద్ 'ఫైర్ సాంగ్'కు ఫైర్ ఉన్న పవర్‌ఫుల్ ట్యూన్ కంపోజ్ చేశారు. శ్రీమణి ఆకట్టుకునే లిరిక్స్ అందించగా అనురాగ్ కులకర్ణి ఎనర్జిటిక్‌గా పాడారు. 'ఆది జ్వాల.. అనంత జ్వాల.. వైర జ్వాల.. వీర జ్వాల.. దైవ జ్వాలా.. దావాగ్ని జ్వాల..' అంటూ ఈ పాట సాగుతుంది. 'ఫైర్‌సాంగ్' 'కంగువ' స్పెషల్ అట్రాక్షన్ కానుంది. 'కంగువ' చిత్రాన్ని భారీ పీరియాడిక్ యాక్షన్ ఫిల్మ్‌గా దర్శకుడు శివ రూపొందిస్తున్నారు. దిశా పటానీ, బాబీ డియోల్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. 'కంగువ' సినిమాను హ్యూజ్ బడ్జెట్‌తో ప్రముఖ నిర్మాణ సంస్థలు స్టూడియో గ్రీన్, యూవీ క్రియేషన్స్‌పై కేఈ జ్ఞానవేల్ రాజా, వంశీ, ప్రమోద్ నిర్మిస్తున్నారు. 'కంగువ' సినిమాను మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూషర్స్ తెలుగులో గ్రాండ్ రిలీజ్ చేస్తున్నారు. పీరియాడిక్ యాక్షన్ జానర్‌లో ఇప్పటిదాకా తెరపైకి రాని ఒక ఒక కొత్త కాన్సెప్ట్‌తో ప్రేక్షకుల్ని ఆకట్టుకోబోతోంది సినిమా. పది భాషల్లో తెరకెక్కుతున్న 'కంగువ' త్రీడీలోనూ ప్రేక్షకుల ముందుకు రానుంది. పలు అంతర్జాతీయ భాషల్లోనూ ఈ సినిమాను రిలీజ్ చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు.



నటీనటులు: సూర్య, దిశా పటాని, యోగి బాబు, బాబీ డియోల్ తదితరులు. టెక్నికల్ టీమ్: ఎడిటర్: నిశాద్‌యూసుఫ్, సినిమాటోగ్రఫీ: వెట్రిపళనిస్వామి, యాక్షన్: సుప్రీమ్‌సుందర్, డైలాగ్స్: మదన్‌కార్కే, కథ: శివ, ఆదినారాయణ, పాటలు: వివేక్, మదన్‌కార్కే, కాస్ట్యూమ్ డిజైనర్: అనువర్ధన్, దష్టపిల్లై, కాస్ట్యూమ్స్: రాజన్, కొరియోగ్రఫీ: శోభి, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: ఏ జే రాజా, కో ప్రొడ్యూసర్: నేహా జ్ఞానవేల్ రాజా, పీఆరోవో: జీ ఎస్‌కే మీడియా ( సురేష్ – శ్రీనివాస్), ప్రొడ్యూసర్స్: కే ఈ జ్ఞానవేల్ రాజా, వంశీ, ప్రమోద్ దర్శకత్వం: శివ తదితరులు.

# 'ఆహో! విక్రమార్క' గ్రాండ్ రిలీజ్

బ్లాక్ బస్టర్ 'మగధీర'తో సహా పలు దక్షిణ భారత చిత్రాలలో విభిన్న పాత్రలు, ఆకర్షణీయమైన నటనతో దేవ్ కథానాయకుడిగా దేవ్ గిల్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై రూపొందుతోన్న చిత్రం 'ఆహో! విక్రమార్క'. పేట త్రికోటి దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమాను ఆగస్టు 30న భారీ ఎత్తున తెలుగు, తమిళ, హిందీ, కన్నడ భాషల్లో విడుదల చేస్తున్నారు. దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన ఇస్తూ మేకర్స్ పోస్టర్‌ను విడుదల చేశారు. రిలీజ్ డేట్ పోస్టర్‌ను గమనిస్తే హీరో పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్ పాత్రలో నటిస్తోన్న దేవ్ విలన్‌కు గట్టి పంచ్ ఇస్తున్నారు. ఈ సందర్భంగా హీరో దేవ్ మాట్లాడుతూ, అహో!విక్రమార్కతో, పోలీసుల ధైర్యం, అంకిత భావాన్ని గొప్పగా చూపించబోతున్నాం. సినిమా చాలా బాగా వచ్చింది. ఆగస్టు 30 పాన్ ఇండియా లెవల్లో విడుదల చేస్తున్నాం. ఇప్పటి వరకు నాలోని నటుడిని ఓ కోణంలో చూసిన ప్రేక్షకులు మరో కోణాన్ని వెండితెరపై చూస్తారు అని అన్నారు. దర్శకుడు పేట త్రికోటి మాట్లాడుతూ, అహో!విక్రమార్క సినిమా పోలీసుల పవర్‌ను తెలియ చేసింది. సినిమాను అనుకున్న ప్లానింగ్ ప్రకారం రూపొందించాం. ఫస్ట్ లుక్, టీజర్‌లకు చాలా మంది స్పందన వచ్చింది. దేవ్‌ను సరికొత్తగా చూస్తారు. ఆగస్టు 30న ఈచిత్రం పాన్ ఇండియా మూవీగా ప్రేక్షకుల ముందుకు రానుంది అన్నారు. నటీనటులు: దేవ్, సాయాజీ షిండే, ప్రవీణ్ తార్డే, తేజస్విని పండిట్, చిత్ర శుక్లా, ప్రభాకర్, విక్రమ్ శర్మ, బిత్తిరి సత్తి తదితరులు. సాంకేతిక వర్గం: నిర్మాతలు: ఆర్తి దేవిందర్ గిల్, మీహిర్ కుల్కర్ణి, అశ్విని కుమార్ మిస్రా, దర్శకత్వం: పేట త్రికోటి, కథ: పెన్మెత్స ప్రసాద్ వర్మ, సంగీతం: రవి బస్రూర్, ఆర్కో ప్రవో ముఖర్జీ, కెమెరా మెన్: కరమ్ చావ్లా, గురుప్రసాద్.ఎన్, ఎడిటర్: తమ్మిరాజు, ప్రొడక్షన్ డిజైనర్: కార్తీక్ విధతే, స్టంట్స్: రియల్ సతీష్, పిఆర్ఒ: వంశీ కాకా.







మంగళవారం పార్లమెంటు వెలుపల ఆర్థిక శాఖ అధికారులతో కలిసి బడ్జెట్‌ను చూపుతున్న మంత్రి నిర్మలా సీతారామన్

# రికార్డులు సృష్టించిన సీతారామన్

## వరుసగా ఏడుసార్లు బడ్జెట్ ప్రవేశపెట్టిన కేంద్ర ఆర్థిక మంత్రి

**న్యూఢిల్లీ, జులై 23:** సార్వత్రిక ఎన్నికల తర్వాత మోడీ సర్కార్ తొలి బడ్జెటత్‌ను మంగళవారం ప్రవేశపెట్టింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2024-25కు సంబంధించిన పూర్తిస్థాయి బడ్జెట్‌ను కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతా రామన్ లోక్‌సభలో చదివి వినిపించారు. ఈ ఆర్థిక సంవత్సరంలో మిగిలిన 8 నెలల కాలానికి వార్షిక బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా నిర్మలమ్మ పలు రికార్డులను బ్రేక్ చేశారు. వరుసగా ఏడోసారి బడ్జెట్‌ను ప్రవేశపెట్టి.. ఆరుసార్లు లోక్‌సభలో బడ్జెట్ ప్రవేశపట్టిన మాజీ ఆర్థికమంత్రి మొరార్జీ దేశాయ్ రికార్డును బ్రేక్ చేశారు.

ఇక చరిత్రలో సుదీర్ఘమైన బడ్జెట్ ప్రసంగాలు చేసిన మంత్రుల జాబితాలో ప్రముఖంగా నిలిచిన నిర్మలమ్మ.. ఈసారి తక్కువ సమయం లోనే తన ప్రసంగాన్ని ముగించారు. కేవలం 85 నిమిషాలు మాత్రమే బడ్జెట్‌ను చదివి వినిపిం చారు. ఉదయం 11 గంటలకు బడ్జెట్ ప్రసం గాన్ని ప్రారంభించిన నిర్మలమ్మ గం. 12.25లకు ప్రసంగాన్ని ముగించారు.

ఇప్పటివరకూ నిర్మలమ్మ బడ్జెట్ ప్రసంగాల్లో అతి తక్కువ బడ్జెట్ ప్రసంగంగా నిలిచింది. సార్వత్రిక ఎన్నికలకు ముందు ఈ యేడాది ఫిబ్రవరిలో కేంద్రం మధ్యంతర బడ్జెట్ ప్రవేశపట్టిన విషయం తెలిసిందే. ఆ సమయంలో నిర్మలమ్మ కేవలం 56 నిమిషాలు మాత్రమే ప్రసంగించారు. నిర్మలమ్మ బడ్జెట్ ప్రసంగాల్లో కల్లా ఇదే అతి చిన్నది. ఆ తర్వాత మంగళవారం ప్రసంగమే. ఇక ఎక్కువసార్లు పార్లమెంట్‌లో బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన మహిళామంత్రిగా, అత్యధిక సమయం బడ్జెట్ ప్రసంగం చేసిన మంత్రిగా నిర్మలమ్మకు రికార్డు ఉంది. ఆమె బడ్జెట్ ప్రసంగాల్లో 2020లో చేసిన బడ్జెట్ ప్రసంగం అత్యంత సుదీర్ఘమైనది.

అప్పుడు ఆమె ఏకంగా 2 గంటల 40 నిమిషాల పాటు సుదీర్ఘ బడ్జెట్ ప్రసంగం చేసి రికార్డు సృష్టించారు. బడ్జెట్ చరిత్రలో ఇదే ఇప్పటి వరకూ సుదీర్ఘ ప్రసం గంగా కొనసాగుతోంది. ఆ బడ్జెట్‌లోని కీలక ప్రకటనల్లో కొత్త ఆదాయపు పన్ను శ్లాబులు, ఎల్ఐసిఐపిఒ, మౌలిక సదుపాయాల అభివృద్ధి, అభివృద్ధి, ఆరోగ్య సంరక్షణ, ఉద్యోగాలపై ఆమె సుదీర్ఘ ప్రసంగం చేశారు.

బడ్జెట్ తొలిసారి ప్రవేశట్టిన 2019లో ఆమె ప్రసంగం 2 గంటల 17 నిమిషాల పాటు సాగింది. ఇది రెండో అతిపెద్ద బడ్జెట్ ప్రసంగం. ఆ యేడాది కేంద్ర బడ్జెట్‌ను తొలిసారిగా పూర్తి స్థాయిలో నిర్మలమ్మ ప్రవేశపెట్టారు. ఇక గతేడాది 87 నిమిషాల బడ్జెట్ ప్రసంగం చేశారు. గతేడాదితో పోలిస్తే తాజా బడ్జెట్ ప్రసంగం రెండు నిమిషాలు తక్కువ.

**ఏడోసారి బడ్జెట్.. రికార్డు బ్రేక్ చేసిన నిర్మలమ్మ**

కేంద్ర ఆర్థికమంత్రి నిర్మాలా సీతారామన్ రికార్డు సృష్టించారు. వరుసగా ఏడవసారి బడ్జెట్‌ను సమర్పించి.. రికార్డు నెలకొల్పారు. ఇప్పటివరకు మాజీ ప్రధాని మోరార్జీ దేశాయ్ పేరిట ఆరు వార్షిక బడ్జెట్‌లు ప్రవేశపెట్టిన రికార్డు నమోదైంది. 1959-64 మధ్య ఐదు పూర్తిస్థాయి బడ్జెట్లు, ఒక తాత్కాలిక బడ్జెట్‌ను మొరార్జీ దేశాయ్ ప్రవేశపెట్టారు.

కాగా, మోడీ తొలి విడత మంత్రివర్గంలో (2014) పరిశ్రమలు, వాణిజ్య శాఖ మంత్రిగా నిర్మాలా సీతారామన్ బాధ్యతలు చేపట్టారు. 2017లో కీలకమైన రక్షణ శాఖ బాధ్యతలు ఆమెకు అప్పగించారు. ఆ తర్వాత 2019లో రెండోసారి ప్రధాని మోడీ ఎన్నికైన తర్వాత ఏర్పాటైన కేంద్రంమంత్రివర్గంలోనూ చోటు దక్కించుకున్న నిర్మాలా సీతారామన్‌కు అత్యంత కీలకమైన ఆర్థిక శాఖను మోడీ అప్పగించారు. నాటి నుంచి దేశీయ ఆర్థిక రంగంలో మలి విడత ఆర్థిక సంస్కరణలను పరుగులెత్తించారు. కేంద్ర మంత్రివర్గంలో మూడోసారి వరుసగా చోటు దక్కించుకున్న ఏకైక మహిళా నాయకురాలిగా నిర్మలా సీతారామన్ రికార్డు నెలకొల్పారు.



# కేంద్ర బడ్జెట్ 2024-25

# భద్రతకే పెద్దపీట



**న్యూఢిల్లీ,జులై 23:** బడ్జెట్‌లో ఏరంగానికి ఎంత కేటాయింపులు జరుపుతారోనని విభిన్న రంగా లకు చెందిన ప్రజానీకం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తారు. అలాగే కార్పొరేట్, పారిశ్రామిక రంగం, చిన్నతరహా పరిశ్రమలనుంచి వేతన జీవులవరకూ తమకు లభించే ఉపశమనాలపై ఎంతో ఉత్కంఠగా బడ్జెట్ ముఖ్యాంశాలను పరిశోధిస్తారు. ఇపుడు కేంద్రబడ్జెట్ మొత్తం 48.21 లక్షలకోట్లు ఉన్నప్పటికీ వాటిలో కీల కంగా దేశభద్రతకు ప్రాధాన్యం ఇస్తూ అత్యధిక కేటాయింపులు జరిపారు. 4,54,773 కోట్లు గ్రామీణాభివృద్ధికి 2,65,808 కోట్లు, వ్యవ సాయం అనుబంధరంగాలకు 1,51,851, హోం శాఖకు 1.50,983 కోట్లు, విద్యారంగానికి 1,25,638 కోట్లు, ఐటి టెలికాం రంగాలకు 1,16,342 కోట్లు, ఆరోగ్యరంగానికి 89,287 కోట్లు,ఇంధనరంగానికి 68,769 కోట్లు సాంఘికసంక్షేమానికి 56,501 కోట్లు కేటాయిం పులు జరిపారు. వీటితోపాటే అన్నిరంగాల సమతుల్యతను పాటిస్తూ వివిధ కేటాయింపు లను కూడా ఆర్థిక మంత్రి

## మౌలికవనరుల రంగాలకు వ్యయం అధికమే!

నిర్మలా సీతారామన్ బడ్జెట్‌ప్రసంగంలో చదివి వినిపించారు. ఇక వాణిజ్యం పారిశ్రామిక రంగానికి 57,559 కోట్లు కేటాయింపులు జరిపారు.

గత ఏడాది బడ్జెట్‌కంటే కీలకంగా ఉన్న పథకాలకు కేటాయింపులు పెరిగాయి. మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి 60వేల 3కోట్లనుంచి 86 వేలకోట్లు కేటాయించారు. పరిశోధన అభివృద్ధిరంగానికి 840 కోట్లనుంచి 1200 కోట్లకు పెంచారు. ఇకఅణు ఇంధన ప్రాజెక్టులకు గత బడ్జెట్‌లో 442 కోట్లు కేటాయిస్తే ఈసారి ఏకంగా 2,228 కోట్లు కేటా యించారు. ఇక ఫార్మారంగానికి కూడా ఈసారి ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహకాలను పెంచారు. గతబడ్జెట్‌లో 1200 కోట్లు ఉన్న ఈ మొత్తం 2143 కోట్లకు పెరిగింది. సెమికండక్టర్ల రంగాని కిగాను మూడు వేలకోట్లనుంచి 6903 కోట్లు కేటాయింపులుజరిపారు. బ్యాటరీలు, మొబైల్ ఫోన్లలో విరివిగా వినియోగించే ఈ ఖనిజవనరుల పరిశ్రమకు భారత్‌లో డిమాండ్‌పెరగడంతో ఈసారి భారత్‌నుంచే ఉత్పత్తిని పెంచేందుకు నిర్ణయించారు. ఇందుకోసం రాయితీలుకూడా పెంచారు.

ఇక పిఎం సూర్యఘర్ బిజిలి విముక్తి యోజన పథకానికి ప్రోత్సాహకాలు సోలార్ పవర్ గ్రిడ్‌కోసం కేటాయింపులు 10 వేల కోట్లకు పెరిగాయి. ఇక ఎల్పీజీ సబ్సిడీ 180 కోట్లుగా గతంలో ఉంటే ఈసారి ఏకంగా నాలుగురెట్లు పెరిగింది. 1500 కోట్లు నేరుగా లబ్ధి బదిలీకి కేటాయింపులు జరపడం విశేషం. అలాగే ఐడియా పథకానికి ఎల్వోసీని కూడా పెంచారు. గత ఏడాది బడ్జెట్‌లో 1300 కోట్లు అంచనావేస్తే ఈ సారి ఏకంగా 3849 కోట్లు అంచనాలు వేసారు.

# భవిష్యత్తు బడ్జెట్లకు ఇది రహదారి

## వచ్చే ఐదేళ్లలో రూ. 2 లక్షల కోట్లతో 4.1 కోట్ల మందికి ప్రయోజనం చేకూర్చే పథకాలు

### వ్యవసాయ, అనుబంధ రంగాలకు రూ. 1.52 లక్షల కోట్లు

### కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మాల సీతారామన్

**న్యూఢిల్లీ, జులై 23:** కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ మంగళవారం ఏడోసారి 2024 కేంద్ర బడ్జెట్‌ను పార్లమెంట్‌లో ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భవిష్యత్తు బడ్జెట్‌లకు ఇది మార్గనిర్దేశనం చేస్తుందని చెప్పారు. ఈ సందర్భంగా మోడీ 3.0 ప్రభుత్వ 9 ప్రాధా మ్యాలను ఆమె హైలెట్ చేశారు. ఈ తొమ్మిదింటిలో వ్యవసాయంలో ఉత్పా దకత, స్థితి స్థాపకత, ఉపాధి, నైపుణ్యం, మెరుగైన మానవ వనరులు, సామాజిక న్యాయం, తయారీ-సేవలు, పట్టణాభివృద్ధి, ఇంధన భద్రత, మౌలిక సదుపాయాలు, ఆవిష్కరణలు, పరిశోధన, అభివృద్ధి, తర్వాతి తరం సంస్కరణలు ఉన్నాయి. భవిష్యత్ బడ్జెట్‌లు కూడా ఈ బడ్జెట్‌లోని ప్రాధామ్యాలపై ఆధారపడి ఉంటాయని నిర్మల తెలిపారు.

పైన పేర్కొన్న తొమ్మిదింటిలో ఉపాధి, నైపుణ్యం, ఎంఎస్ఎంఇ (మైక్రో, స్మాల్, మీడియం, ఎంటర్‌ప్రైజెస్) మధ్యతరగతి అనే నాలుగు ప్రాథమిక రంగాలపై ఈ బడ్జెట్ దృష్టి సారిస్తుందని తెలిపారు. వచ్చే ఐదేళ్లలో రూ. 2 లక్షల కోట్లతో 4.1 కోట్ల మంది యువతకు ప్రయోజనం చేకూర్చే పథకాలపై ప్రభుత్వం దృష్టి సారిస్తుందని చెప్పారు.

అలాగే విద్య, ఉపాధి, నైపుణ్యం కోసం రూ. 1.48 లక్షల కోట్లు కేటా యించనున్నట్లు ఆర్థికమంత్రి తెలిపారు.గ్రామీణ ఆర్థిక వ్యవస్థ వేగవంతమైన వృద్ధి, ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా జాతీయ సహకర రంగాన్ని రూపొం దించారు. వ్యవసాయం, అనుబంధ రంగాలకు రూ. 1.52 లక్షల కోట్లు కేటాయిస్తారు. రాష్ట్రాల భాగస్వామ్యంతో వ్యవసాయంలో డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అమలును సులభతరం చేస్తారు. అలాగే, ఐదు రాష్ట్రాల్లో జన్‌సమర్థ్ ఆధారిత కిసాన్ క్రెడిట్ కార్డులు ప్రారంభిస్తారు. రైతులకు సాయం చేసేందుకు 10 వేల అవసరాల ఆధారిత బయో ఇన్‌పుట్ వనరుల కేంద్రాలను ఏర్పాటు చేస్తారు. వందకుపైగా అధిక దిగుబడినిచ్చే, వాతావర ణాన్ని తట్టుకోగల 32 రకాల వ్యవసాయ, ఉద్యానవన పంటల వంగడాలు విడుదల చేస్తారు.



# తయారీ రంగానికి ప్రాధాన్యం

**న్యూఢిల్లీ,జులై 23:** కేంద్ర ప్రభుత్వంప్రవేశపెట్టిన కొత్త బడ్జెట్‌లో తయారీ



రంగానికి కూడా ప్రాధాన్యం ఇచ్చారు. ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహకాలతో పిఎల్ఐ స్కీంను మరింతగా విస్తరింపచేసారు. దీనివల్ల ఉద్యోగ కల్పన పెరుగుతుందని, తద్వారాయువతలో నిరుద్యోగం తగ్గుతుందని చెపుతు న్నారు. చిన్న తరహా పరిశ్రమలకు మేలుచేయడంతోపాటు ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను మరింతగా ప్రోత్సహించేందుకుగాను ఇప్పటివరకూ 10 లక్షలకే పరిమితంచేసిన ముద్రా రుణాలను ఇకపై 20 లక్షలవరకూ

## ముద్ర రుణాలు రూ. 20 లక్షలకు పెంపు

మంజూరుచేసేవిధంగా పరిమితిని పెంచారు. దీనివల్ల భారత్‌ను గ్లోబల్ ఉత్పత్తి హబ్‌గా మార్చేందుకు వీలుకలుగుతుందని అంచనా. అలాగే రాష్ట్రా లకు అధికారాలు కూడా బదలాయించారు. ప్రత్యేకించి రిజిస్ట్రేషన్ స్టాంపు డ్యూటీలు పెంచుకునేందుకు అధికారాలు పెంచారు. పన్ను సమస్యలకు సంబంధించిన అప్పీళ్ల ద్రవ్యపరిమితులను కూడా పెంచారు.పన్ను ట్రిబ్యునళ్లు, హైకోర్టులు,సుప్రీం కోర్టుల్లో ప్రత్యక్ష పన్నులు, ఎక్సైజ్, సర్వీస్ ట్యాక్స్‌కు సంబంధించిన అప్పీళ్లను దాఖలుచేయడానికి ద్రవ్య పరిమితులు వరుసగా రూ.60 లక్షలు, రూ.రెండుకోట్లు, రూ.ఐదు కోట్లుగా నిర్ణయించారు. ఇక ప్రధాన మంత్రిపర్యవేక్షణలో ఉండే కేంద్ర దర్యాప్తు సంస్థ సిబిఐకు గత ఏడాది కంటే కొంతమేరనిధులు తగ్గాయి. గత బడ్జెట్‌లో 968 కోట్లరూపాయలు కేటాయిస్తే ఈసారి కేవలం 951కోట్లరూపాయలు మాత్రమే కేటాయింపులు జరిపారు. అంటే 1.79శాతం కేటాయింపులు తగ్గించారు.



## నిర్మలమ్మ 'బడ్జెట్ల్ శారీస్.. చీరెచీరెకో ప్రత్యేకత!

**న్యూఢిల్లీ, జులై 23:**ఏటా బడ్జెట్ వేళ ఆర్థిక కేటా యింపులపై నే కాదు. ఆర్థిక మంత్రి నిర్మాలా సీతారామన్ ధరించే చీరెలపైనే అందరి దృష్టి కేంద్రీకృతమై ఉంటుంది. దేశసంస్కృతి సంప్ర దాయాల్ని ప్రతిబింబించేలా, హుందాతనాన్ని ద్విగుణీకృతం చేసేలా ఆమె ఎంచుకునే చీరె లంటే ఎంతో మంది మహిళలకు ఆసక్తి. ఆర్థిక మంత్రిగా బాధ్యతలు చేపట్టిన నాటినుంచి ఎక్కువగా చేనేత చీరెలకే ప్రాధాన్యమిస్తోన్న నిర్మలమ్మఏటా బడ్జెట్ రోజున ఎంచుకునే చీరెలకు ఏదో ఒక ప్రత్యేకత ఉంటుంది. తాజాగా బడ్జెట్ వేళ అలాంటి ఓ ప్రత్యేకమైన చీరలోనే దర్శనమిచ్చారు. ఈ సారి చీరెలపై తనకున్న మక్కువను చాటుకున్నారు.

2019లో తొలిసారి ఆర్థికమంత్రిగా పగ్గాలు చేపట్టాక ప్రవేశ పెట్టి తొలిబడ్జెట్ కోసం ఏ ఏచీరెనైతే ఎంచుకున్నారో ఈ సారి కూడా అదే రకం శారీని ఎంచుకున్నారు.అదే 'మంగళగిర్ణి చేనేత చీరె. అయితే అప్పుడు గోల్డెన్ కడ్డీ బోర్డర్‌తో రూపొందిన గులాబీ రంగు చీరెను ఎంచుకున్న నిర్మలమ్మ.. ఈ సారి మెజెంటా బోర్డర్‌తో కూడి క్రీమ్ కలర్ శారీలో మెరిసారు. ఈ చీరపై గోల్డెన్ జరీతో రూపొందిన గళ్లు/చెక్స్ ఆకట్టుకుంటాయి. అలాగే బోర్డర్‌పై గోల్డెన్ జరీతో డిజైన్ చేసిన టెంపుల్ మోటిఫ్స్ చీరకు హుందాతనాన్ని, ట్రెడిషన్‌ని జోడించారు. ఈ చీరెను ఆంధ్రప్రదేశ్‌కు చెందిన మంగళగిరి కళాకారులు రూపొందించారు.

# మూలధన వ్యయం రూ.11.11 లక్షల కోట్లు

## ప్రైవేటు పెట్టుబడులకు ప్రోత్సాహం



**న్యూఢిల్లీ, జులై 23:** మౌలిక సదుపాయాల కల్పనకు కేంద్రం మరోసారి పెద్దపీట వేసింది. ఫిబ్రవరిలో ప్రవేశపెట్టిన తాత్కాలిక బడ్జెట్‌లో మాదిరిగానే 2024,25 ఆర్థిక సంవత్సరానికి ప్రవేశపెట్టిన మధ్యంతర బడ్జెట్‌లోనూ రూ.11.11 లక్షల కోట్లు మూలధన వ్యయాలకు కేటాయించింది. అలాగే, మౌలిక సదుపాయాల కల్పనలో ప్రైవేటు పెట్టుబడులు ప్రోత్సహించేం దుకు వయబిలిటీ గ్యాప్ ఫండింగ్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు బడ్జెట్ ప్రసంగంలో నిర్మలా సీతారామన్ వెల్లడించారు. ప్రభుత్వం ముందు ఇతర ప్రాధాన్యతలు ఉన్నా రాబోయే అయి దేళ్లలో మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేయాలని కేంద్రం నిర్ణయించిందని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడించారు. ఇందులో భాగంగా రూ.11,11,111కోట్లు మూలధన వ్యయా నికి వెచ్చిస్తున్నట్లు ప్రకటించారు. ఇది జిడిపిలో 3.4 శాతంతో సమానమని పేర్కొ న్నారు. రాష్ట్రాలు తమ అభివృద్ధి ప్రణాళికలకు లోబడి మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి సారించేలా కేంద్రంతరఫున ప్రోత్సాహం అందిస్తా మన్నారు. ఇందులో భాగంగా రూ.1.5 లక్షల కోట్లు వడ్డీ రహిత దీర్ఘకాలిక రుణ సదుపాయానాన్ని రాష్ట్రాలకు అందివ్వనున్నట్లు చెప్పారు. అలాగే, మౌలిక సదుపాయాల కల్పనలో ప్రేవేటు పెట్టుబడులను ప్రోత్సహిచేం దుకు వయబిలిటీ గ్యాప్ ఫండింగ్‌ను ఏర్పాటు చేస్తామని, అందుకు అనుగుణంగా విధానాలు, నిబంధనలు రూపకల్పన చేస్తామని నిర్మలా సీతారామన్ చెప్పారు. పిఎం గ్రామ్ సడక్ యోజన నాలుగో దశకు తీసుకొస్తున్నట్లు నిర్మలా సీతారామన్ ప్రకటించారు.


గ్రామీణ ప్రాంత రహదారులు, అస్సాం వరద నివారణ, సంబంధిత ప్రాజెక్టులకు దీనికింద సాయం అందిస్తామని తెలిపారు. మౌలిక సదు పాయాల మెరుగుకు వెచ్చించే మొత్తం వల్ల దేశ ఆర్థిక వ్యవస్థపై కొన్ని రెట్ల ప్రభావం ఉంటుందని నిర్మలా సీతారామన్ చెప్పారు. ఈ రంగంలో ప్రైవేట్ పెట్టుబడులు క్షీణించిన నేపథ్యంలో గడిచిన రెండేళ్లలో ఈ రంగంపై పెట్టుబడులను 30 శాతం కేంద్రం పెంచింది. ముఖ్యంగా కొవిడ్ తర్వాత దీనిపై దృష్టి సారించింది. 2020,21 ఆర్థిక సంవత్సరంలో రూ.4.39 లక్షల కోట్లుగా ఉన్న మూలధన వ్యయాన్ని ఆమరుసటి ఏడాదికి రూ.5.54లక్షల కోట్లకు కేంద్రం పెంచింది. 2022- 23లోమరో 35శాతంపెంచి 7.5 లక్షల కోట్లు చేర్చింది. ఆ తర్వాతి ఏడాది 37.4 శాతం పెంచి ఈ మొత్తాన్ని పెంచి రూ.10 లక్షల కోట్లు ప్రత్యేకించింది. తాజా బడ్జెట్‌లో ఆ మొత్తాన్ని రూ.11.11 లక్షల కోట్లకు పెంచడం గమనార్హం.

# మూడు ప్రాణాధార కేన్సర్ ఔషధాలపై కస్టమ్స్ డ్యూటీ తొలగింపు

**న్యూఢిల్లీ, జులై 23:** ఆరోగ్య రంగానికి కేంద్ర బడ్జెట్‌లో అధిక ప్రాధాన్యంఇచ్చారు. గతం కంటే ఈసారి బడ్జెట్ కేటాయింపులు పెంచారు. మంగళవారం కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో కేంద్ర ఆరోగ్యశాఖకు రూ. 90,958.63 కోట్ల నిధులు కేటాయించారు. గత యేడాదితో పోల్చితే ఇది 12.96 శాతం అధికం.

**కేన్సర్ రోగులకు ఊరట..**

కేన్సర్‌చికిత్సలోఉపయోగించే కీలకమైన మూడు ఔషధాలపై పూర్తిగా కస్టమ్ డ్యూటీని ఎత్తివే శారు. వీటిపై కస్టమ్ డ్యూటీని 10 శాతం నుంచి సున్నాకు తగ్గించారు. 'కేన్సర్ రోగులకు ఉపశమ నాన్ని అందించడానికి మూడు ఔషధాలకు కస్టమ్స్ సుంకాల నుంచి పూర్తిగా మినహాయిం పులు ఇస్తున్నారు. మెడికల్ ఎక్స్-రే యంత్రాల్లో





వినియోగించే ఎక్స్‌రే ట్యూబ్లు, ఫ్లాట్ ప్యానల్ డిటెక్టర్లరపై బేసిక్ కస్టమ్స్ డ్యూటీలో మార్పు లను ప్రతిపాదిస్తున్నాను' అని కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ తన బడ్జెట్ ప్రసంగంలో పేర్కొన్నారు.

ఆయూష్ మంత్రిత్వ శాఖకు బడ్జెట్‌ను రూ. 3000 కోట్ల నుంచి 3,712 కోట్లకు పెంచారు. ఆరోగ్యశాఖకు కేటాయించిన మొత్తం బడ్జెట్‌లో.. ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖకు రూ. 87,656.90 కోట్లు, ఆరోగ్య పరిశోధన శాఖకు రూ. 3,301.73 కోట్లు ప్రతిపాదించారు. ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖకు గతంలో కంటే ఈసారి బడ్జెట్ కేటాయింపులుపెరిగాయి.గతంలో 31,550.87 కోట్లు కేటాయిస్తే ఈసారి రూ. 36,000 కోట్లకు దాన్ని పెంచారు. ప్రధాన మంత్రి జన ఆరోగ్య యోజన పథకానికి రూ. 7,300 కోట్లు కేటాయించారు. నేషనల్ టెలీ మెంటర్ హెల్త్ కార్యక్రమానికి రూ. 65 కోట్ల నుంచి రూ. 90 కోట్లకు బడ్జెట్‌ను పెంచారు.

నేషనల్ డిజిటల్ హెల్త్ మిషన్‌ను రూ. 200 కోట్లు కేటాయించారు. స్వయం ప్రతిపత్తి గల ఆరోగ్య సంస్థల బడ్జెట్‌ను రూ. 17,250.90 కోట్ల నుంచి 18,013.62 కోట్లకు పెంచారు. ఇందులో భాగంగా ఢిల్లీలోని ఎయిమ్స్‌కు రూ. 4,523 కోట్లు కేటాయించారు.

# గ్రామీణ భూములకు భూ - ఆధార్

## పట్టణ భూములకు డిజిటేషన్!




**న్యూఢిల్లీ, జులై 23:** గ్రామీణ ప్రాంతాల్లోని భూములకు 'భూఆధార్ణ్ కేటాయిం చాలని, పట్టణ భూ రికార్డులను డిజిటేషన్ చేయాలని కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించింది. ఈమేరకు బడ్జెట్ 2024-25 ప్రసంగంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. భూసంస్కరణలు తీసుకొచ్చేందుకు రాష్ట్రాలతో కలిసి కేంద్రం పని చేస్తుందన్నారు. రానున్న మూడేళ్లలో వీటిని పూర్తి చేసేందుకు వీలుగా అవసమరమైన ఆర్థిక సాయాన్ని కేంద్రం అంది స్తుందని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో, భూ పరిపాలన, ప్రణాళిక, నిర్వహణ, పట్టణ ప్రాంతాల్లో అర్బన్ ప్లానింగ్, ఉప చట్టాల రూపకల్పన బాధ్యతలను ఈ మూడేళ్లలో రాష్ట్రాలు నెరవేర్చాల్సి ఉంటుందని నిర్మలాసీతారామన్ స్పష్టంచేశారు. గ్రామీణ ప్రాంతాల్లో చేపట్టాల్సి చర్యల గురించి ప్రస్తావిస్తూ.. అన్ని భూములు యూనిక్ ల్యాండ్ పార్సెల్ ఐడెంటిఫి కేషన్ నంబర్ లేదా భూ ఆధార్ నెంబర్ కేటాయించడం. భూ మ్యాప్‌లను డిజిటేషన్ చేయడం ప్రస్తుతం యపమానులకు అనుణంగా మ్యాప్‌లను సబ్ డివిజన్లుగా విభజించడం, భూరికార్డుల రూపొందించి సంబంధిత రైతులను వాటికి అనుసంధానించడం పనులు పూర్తి చేయాల్సి ఉంటుంది. ఇలా చేయడంవల్ల లబ్ధిదారులకు నేరుగా ప్రభుత్వ పథకాలు అందించేందుకు వీలుంటుందని, వ్యవసాయ సేవలను మెరుగుపరుచుకొనే వెసులుబాటు కలుగుతుందని నిర్మలసీతారామన్ వెల్లడించారు.

ఇక పట్టణ ప్రాంతాల్లోని భూముల విషయానికొస్తే.. జీఐఎస్ మ్యాపింగ్ ఆధా రంగా భూములను డిజటైజ్ చేయడం, రికార్డుల నిర్వహణ, అప్‌డే షన్, ట్యాక్స్ అడ్మినిస్ట్రేషన్ కోసం ప్రత్యేక ఐటీ ఆధారిత వ్యవస్థను అభివృద్ధి చేయడం తదితర కార్యకలాపాలు పూర్తి చేయాల్సి ఉంటుంది. దీంతో పట్టన స్థానికసంస్థలు బలోపేతమవుతాయని సీతారామన్ పేర్కొన్నారు. ఆర్థిక అభివృద్ధికి, ఉపాధిఅవకాశాలలు మెరుగు పరిచేందుకు ప్రత్యేక ఫ్రేమ్ వర్క్ రూపొందించబోతున్నట్లు ఆర్థికమంత్రి వివరించారు. ఉత్పాదకతను మెరుగు పరచడంతో పాటు దానికి నుణుగంగా మార్కెట్లు, ఉత్పాక రంగాలు మరింత సమర్ధవంతంగా మారేందకు వీలుకల్పించేలా సంస్కరణలు రూపొందంచ నున్నట్లు తెలిపారు.

24-7Pg6exHMNWJQE.qxd:24-7Pg6exHMNWJQE.qxd 01/01/01 7:33 AM Page 1



## కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు: మంత్రి లోకేష్

**అమరావతి, జూలై 23, ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి, జీవనాడి పోలవరం ప్రాజెక్టుల పూర్తి కోసం సంపూర్ణ సహకారం అందిస్తామని ప్రకటించిన కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు అని రాష్ట్ర నారా లోకేష్ పేర్కొన్నారు. బడ్జెట్‌లో రూ.15 వేల కోట్లు కేటాయించి, ఆంధ్రప్రదేశ్ పునర్నిర్మాణానికి కట్టుబడిన ఎన్డీయే ప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వం తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని మంత్రి లోకేష్ వెల్లడించారు.

## రాష్ట్రానికి బడ్జెట్ అప్పుగా ఇచ్చారా, అభివృద్ధి కోసం ఇచ్చారా..

### - ఏఐసిసి సభ్యుడు రఘువీరారెడ్డి

**అనంతపురం, జులై 23 ప్రభాతవార్త బ్యూరో** ఆంధ్ర రాష్ట్రానికి ఎన్డీయే ప్రభుత్వం విడుదల చేసిన బడ్జెట్ హాస్యాస్పదంగా ఉందని ఏఐసిసి సభ్యులు రఘువీరారెడ్డి ఎద్దేవా చేశారు. మంగళవారం ఆయన స్వగ్రామం నీలకంఠాపురంలో ఆయన నివాసంలో కేంద్రం విడుదల చేసిన బడ్జెట్‌పై ఆసక్తికరమైన వ్యాఖ్యలను చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్రం ప్రస్తుతం విడుదల చేసిన బడ్జెట్‌లో అంతుచిక్కని ప్రశ్నలు ప్రజల మ దిలో ఉత్పన్నమవుతున్నాయని ఆయన పేర్కొన్నారు. మరీ ముఖ్యంగా బడ్జెట్ పేరుతో రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేసిందని ఆయన ఆరోపించారు. దీంతోపాటు ప్రత్యేక హోదా ఊసే లేదని అందులోనూ రాష్ట్రానికి జీవనాధారమైన పోలవరం ప్రాజెక్టు గురించి పైపై మాటలు మాత్రమే చట్టసభల్లో మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు.

## 'పోలవరం' డిజైన్లకు అనుమతులు ఇప్పించండి

### - సిడబ్ల్యుసి చైర్మన్‌కు మంత్రి నిమ్మల రామానాయుడు వినతి



మంగళవారం న్యూఢిల్లీ పర్యటనలో సిడబ్ల్యుసి చైర్మన్ కుష్వేందర్ ఓహ్రాతో భేటీ అయిన మంత్రి నిమ్మల రామానాయుడు

**అమరావతి, జూలై 23, ప్రభాతవార్త ప్రతినిధి:** పోలవరం ప్రాజెక్టు రక్షణకు రాజీపడకుండా డిజైన్లకు త్వరితగతిన అనుమతులు ఇవ్వాలని సిడబ్ల్యుసి చైర్మన్ కుష్వేందర్ ఓహ్రాను రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు కోరారు. దీనిపై చైర్మన్ సానుకూలంగా స్పందిస్తూ ఎన్డీయే ప్రభుత్వ తొలి ప్రాధాన్య పోలవరం ప్రాజెక్టేనని అన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం పనులకు సంబంధించి డిజైన్లలో జాప్యం లేకుండా అనుమతులిస్తామని హామీనిచ్చారు. మంగళవారం రాష్ట్ర మంత్రి నిమ్మల న్యూఢిల్లీ పర్యటనలో భాగంగా కుష్వేందర్ ఓహ్రాను ఆయన ఛాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా ఘనంగా సత్కరించి పుష్పగుచ్ఛం, జ్ఞాపికను అందజేశారు. అనంతరం ఓహ్రాకు మంత్రి రామానాయుడు పోలవరం ప్రాజెక్టు నిర్మాణం అత్యవసరమని తెలిపారు. పోలవరం నిర్మాణం ఆలస్యం అయ్యే ప్రతిసంవత్సరం పంట ఆయకట్టు నష్టం రూ.3వేల కోట్లు అని తెలిపారు. జలవిద్యుత్ అందుబాటులోకి రాకపోవటం వలన మరో మూడు వేల కోట్లు, వరద సమయంలో గోదావరి జిల్లాల పంట నష్టం రూ.2వేల కోట్లు, ప్రతి సంవత్సరం అంచనా విలువ పెరగటం వలన రూ.2వేల కోట్లు ఈ రకంగా ఒక ఏడాదికి సుమారు రూ.10వేల కోట్లు ఐదేళ్ల ఆలస్యానికి రూ.50వేల కోట్లు నష్టపోతున్నామని వివరించారు. పోలవరం నిర్మాణం పూర్తితో ఈ నష్టాన్ని కొంతవరకు నివారించవచ్చని మంత్రి రామానాయుడు తెలిపారు. అందువల్ల ఎంత త్వరితగతిన పూర్తిచేసుకుంటే రాష్ట్రానికి, దేశానికి బహుళ ప్రయోజనాలు కలుగుతాయని తెలిపారు. మంత్రి రామానాయుడుతోపాటు జలవనరుల శాఖ ముఖ్య కార్యదర్శి సాయిప్రసాద్, సలహాదారులు వెంకటేశ్వరరావు ఉన్నారు. కేంద్ర బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్‌కు ఇచ్చిన ప్రాధాన్యతతో చంద్రబాబు కృషి కన్పించిందని మంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు. కేంద్ర బడ్జెట్‌పై ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర రాజధానికి రూ.15వేలకోట్ల నిధులు కేటాయించటంతోపాటు పార్లమెంట్ సాక్షిగా పోలవరం ప్రాజెక్టు నిర్మాణం పూర్తయ్యేందుకు ఎన్డీయే ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందిస్తుందని కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ హామీనిచ్చారన్నారు. అదేవిధంగా విభజన చట్టంలోని అంశానికి సంబంధించి రాష్ట్రంలో వెనుకబడిన రాయల సీమ, ఉత్తరాంధ్ర, జిల్లాల్లోని ఏడు నియోజక వర్గాలతో పాటు ప్రకాశం జిల్లాకు ప్రత్యేక నిధులు కేటాయిస్తామని చెప్పారన్నారు. విశాఖ చెన్నై కాడియార్‌లకు హామీనిచ్చారన్నారు. ఈ ప్రాధాన్యతలకు చంద్రబాబు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన 30 రోజుల్లోపు రెండుసార్లు ఢిల్లీ వెళ్లి ప్రధాని నరేంద్రమోడీ, కేంద్రమంత్రులను కలిసిన ఫలితమేనని మంత్రి రామానాయుడు అన్నారు.

## రాష్ట్ర భవిష్యత్తు , పునర్‌నిర్మాణం కోసం కూటమి శ్రమించాలి: డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్



శాసనసభలో ప్రసంగిస్తున్న డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్

**విజయవాడ. జూలై 23, ప్రభాత వార్త ప్రతి నిధి:** రాష్ట్ర భవిష్యత్తు, ఏపీ పునర్‌నిర్మాణం కోసం అధికారం లో ఉన్న కూటమి పక్షాలన్ని సంఘటితంగా ముందుకు అడుగులు వేస్తామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పష్టం చేసారు. అసెంబ్లీలో మంగళవారం గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలుపుతూ ఆయన మాట్లాడారు. రాష్ట్ర ఏర్పాటులో కీలకంగా వ్యవహరించిన అమరజీవి పొట్టి శ్రీరాములు, జాతీయ పతాక రూపశిల్పి పింగళి వెంకయ్యను స్ఫూర్తిగా తీసుకుని మన పయనం సాగాలన్నారు. సంస్కర్త దివంగత మాజీ ముఖ్యమంత్రులు దామోదరం సంజీవయ్య, నందమూరి తారకరామారావులను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. అభివృద్ధికి బాటలు వేయడం ద్వారా సీఎం చంద్రబాబు రాష్ట్రాన్ని ఎంతోగానో ప్రగతిపథంలో ముందుకు తీసుకుని వెళ్తారన్నారు. ఆయనపై తమకు అపార విశ్వాసం అన్నారు. సీఎం చంద్రబాబు అత్యంత సంస్కార వంతుడన్నారు. రాజకీయ ప్రత్యర్థయినప్పటికి దివంగత ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి చేసిన మంచిపనులు తనకు వివరించారన్నారు. గత ప్రభుత్వం మూడు రాజధానుల అనే కాన్సెప్ట్‌తో రాజధాని లేకుండా చేసారన్నారు. అమరావతి రాజధాని ఇప్పుడు మనం అభివృద్ధి చేసుకుందామన్నారు. గత ప్రభుత్వం అనేక రంగాల్లో దోపిడి. దుర్మాగాలను చేసి, అవినీతిని వారసంపదగా మిగిల్చే ప్రయత్నం చేసారన్నారు. దానిని అందరం కలిసికట్టుగా ఎదుర్కోందన్నారు. సంస్కారం విషయంలో రఘుకృష్ణంరాజును ఆదర్శంగా తీసుకోవా లన్నారు. ఆయనను ఎంతగానో ఇబ్బంది పెట్టిన మాజీ సీఎం జగన్‌ను ఆప్యాయంగా పలకరించారన్నారు. ఇదే అందరికి రావాలన్నారు. ముఖ్యమంత్రి చంద్ర బాబు తమ అందరికి చెప్పారన్నారు ఎవ్వరిపైనా కక్షసాధింపులు ఉండకూడదన్నారు .అదే విధానంలో తాముంటామన్నారు.

## రాక్రిట్ సంస్థ అక్రమాలపై విచారణ జరిపించండి

### - ఇళ్ల నిర్మాణాల్లో పెద్ద ఎత్తున అవినీతి జరిగింది - ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఫిర్యాదు చేసిన ఎమ్మెల్యే పరిటాల సునీత



సిఎం చంద్రబాబును కలిసి వినతిపత్రం ఇస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

**అనంతపురం, జులై 23 ప్రభాతవార్త బ్యూరో** గత ఐదేళ్ల వైసీపీ పాలనలో ఇళ్ల నిర్మాణాలపై రాక్రిట్ సంస్థ పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడిందని, దీనిపై సమగ్ర విచారణ జరిపించాలని మాజీ మంత్రి, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుని కలిసి ఫిర్యాదు చేశారు. మంగళవారం ఆమె సిఎం క్యాంప్‌కార్యాలయానికి వెళ్లి అన్ని అంశాలను వివరించారు. అలాగే గృహ నిర్మాణ శాఖ మంత్రి పార్థసారధిని కలిసి జగనన్న ఇళ్ల నిర్మాణాలకు సంబంధించి రాక్రిట్ సంస్థ పేరుతో అప్పటి ఎమ్మెల్యేప్రకాష్‌రెడ్డి కాంట్రాక్టు తీసుకున్నారని, అయితే ఇళ్ల నిర్మాణాలు చేయకుండా 200 కోట్ల రూపాయల మేర డబ్బులు కాజేసి, ఇళ్ల నిర్మాణాలు చేపట్టలేదన్నారు. రాష్ట్రంలో మొత్తం 3.15 లక్షల జగనన్న ఇళ్లలో 63వేల రాక్రిట్ సంస్థకే కేటాయించగా, అనంతపురం, శ్రీ సత్యసాయి, వైఎస్ఆర్, పల్నాడు, గుంటూరు, ఎన్టీఆర్, ఏలూరు, విజయనగరం, విశాఖ జిల్లాల్లోని గృహ నిర్మాణ పనులు అప్పగించారన్నారు. రూ.10లక్షలకు మించిన పనులకు టెండరు విధానాన్ని పాటించాలని నిబంధనలు చెబుతున్నా ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. రూ.1,100 కోట్ల విలువైన పేదల ఇళ్ల నిర్మాణాన్ని వైకాపా ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి బంధువు, అనుచరవర్గం డైరెక్టర్లుగా ఉన్న గుత్తేదారు సంస్థ రాక్రిట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అండ్ లాజిస్టిక్ ప్రైవేట్ లిమిటెడ్ వారికి నిబంధనలను కాదని కట్టబెట్టారు. పనులు తీసుకున్నాక అవి కూడా సక్రమంగా చేయలేదన్నారు. అంతేకాకుండా ఇసుక, సిమెంట్, ఐరన్ పేరుతో పెద్ద ఎత్తున నిధుల దోపిడీ జరిగిందన్నారు. కొన్ని చోట్ల ఇళ్లు నిర్మించకుండా బిల్లులు కాజేశారని, అలాగే ఒకే పేరుతో పదుల సంఖ్యల్లో ఇళ్లు తీసుకున్నారన్నారు. అవినీతిపై ఫిర్యాదు చేయగా విచారణ జరిపిన తర్వాత నివేదికను తొక్కి పెట్టారని వీటన్నింటిపై సమగ్ర విచారణ చేయాలని వారు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై కచ్చితంగా విచారణకు ఆదేశిస్తామన్నారు. అలాగే హౌసింగ్ శాఖ మంత్రి పార్థసారధి దీనిపై తీవ్రంగా స్పందించారు. అక్కడే సమావేశంలో ఉన్న హౌసింగ్ సెక్రెటరీతో మాట్లాడి అన్ని వివరాలు సమగ్రంగా అందించాలని సూచించారు. రామగిరి మండలంలోని అప్పర్ పెన్నార్ ప్రాజెక్ట్ (పేరూరు)కు నీరందించే పనులు మళ్లీ ప్రారంభించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి పరిటాల సునీత వినతిపత్రం అందజేశారు. 2018లో 804 కోట్లతో పుట్టకనుమ, సోమరవాండ్లపల్లి ప్రాజెక్టుల నిర్మాణంతోపాటు, జీడిపల్లి రిజర్వాయర్ నుంచి పేరూరు ప్రాజెక్టుకు 53కిలోమీటర్ల మేర కాలువ తవ్వి హంద్రీనీవా నుంచి నీరు అందించాలని ప్రతిపాదించామన్నారు. అప్పట్లో నిధులు కూడా కేటాయింపులు జరిగాయన్నారు. అయితే వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత దీనిని పూర్తిగా గాలికొదిలేశారని, ఒక్క అడుగు కూడా పని చేయలేదన్నారు.

## ప్రతిపక్షనేత హోదా కోసం హైకోర్టును ఆశ్రయించిన జగన్

**విజయవాడ.జూలై23,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ శాసనసభలో ప్రతిపక్షనేత హోదాను తనకు కల్పించాలంటూ వైకాంగ్రెస్ పార్టీ సభాపక్షనాయకుడు వైఎస్ జగన్మోహనరెడ్డి రాష్ట్ర హైకోర్టును ఆశ్రయించారు. తనకు ప్రతిపక్షనేత హోదాను కల్పించే విధంగా స్పీకరును ఆదేశించాలని రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానంలో ఆయన పిటిషన్ దాఖలు చేసారు. ప్రతిపక్ష హోదా కోసం లేఖ రాసినా స్పీకరుకు లేఖ రాసినా ఆయన స్పందించలేదని ఆయన పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ పిటిషన్‌ను హైకోర్టు విచారణకు స్వీకరించినట్లు సమాచారం. ఏపీ అసెంబ్లీ 175 ఎంఎల్ఏ స్థానాలకుగాను, అధికార ఎన్డీఏ పక్షాలు మొత్తానికి కలిపి 164 స్థానాలుంటే, వైకాంగ్రెస్‌కు 11 మంది శాసనసభ్యులు మాత్రమే ఉన్నారు. ఇప్పటికే ఆయన సభా నియామవళిని అనుసరించి ఫ్లోర్‌లీడరు బాధ్యత తప్పించి, విపక్షనేత హోదా ఇవ్వడం జరగదని శాసనసభా వ్యవహారాల మంత్రి పయ్యావుల కేశవ్ స్పష్టం చేసారు. నేడు శాసనసభలో జగన్ వైకాంగ్రెస్ శాసనసభా పక్షనేతగా వెల్లడైనట్లు ఆ పార్టీ లేఖ రాసిందని స్పీకరు అయ్యన్న పాత్రుడు ప్రకటించారు.

## రాజధాని అమరావతికి 2024ఎన్నికలతో గ్రహణం వీడింది

### - తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్

**సచివాలయం,జూలై 23,ప్రభాతవార్త :** రాజధాని అమరావతికి 2024ఎన్నికలతో గ్రహణం వీడిందని తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్ తెలిపారు. అమరావతి అభివృద్ధికి రూ.15వేల కోట్లు కేంద్రం మంజూరు చేస్తామని చెప్పడం అభినందనీయమన్నారు. అమరావతిపై అసత్య ప్రచారం చేసిన జగన్ ఢిల్లీ వెళ్ళిన ప్రతిసారి అమరావతికి ఎంత తెచ్చారో మీ అందరికీ తెలుసు. సీఎం చంద్రబాబు రెండుసార్లు ఢిల్లీకి వెళ్ళి అనేక మంది కేంద్ర మంత్రులను కలసి వచ్చారు. అమరావతికి రూ.15వేల కోట్లు కేటాయించడంతో అమరావతికి పట్టిన గ్రహణం వీడిపోయి అభివృద్ధిలోనికి పరుగులు పెడుతున్నారు. గతంలో అమరావతి రాజధానిలో ఎన్నో కుంభకోణాలు జరిగాయని జగన్ ఏ ఒక్క ఆరోపణను నిరూపించలేక పోయారు. గత ఐదేళ్ళలో రాష్ట్రంలో విద్యావ్యవస్థ నాశనమైంది. విద్యార్థులు ఎన్‌రోల్‌మెంట్ బాగా తగ్గిపోయింది. పాఠశాలల్లో పేరెంట్స్ కమిటీల ముసుగులో వైసిపి కార్యకర్తలు, నేతలు ఏవిధంగా దోచుకున్నారో తెలిసిందే. ప్రస్తుత కేంద్ర బడ్జెట్లో అమరావతి రాజధానికి రూ.15వేల కోట్లు కేటాయించడం హర్షణీయం. పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి అవసరమైన నిధులు కేటాయించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పడం ఆనందదాయకం. అమరావతి రాజధాని కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గతంలో చేసిన కృషి అంతా గత ప్రభుత్వం చేసిన నిర్వాకంతో ఆ శ్రమంతా బూడిదలో పోసిన పన్నీరైంది . కేంద్రం అమరావతికి, పోలవరం ప్రాజెక్టుకు అవసరమైన నిధులు ఇస్తామని చేపట్టడం హర్షణీయం. విశాఖపట్నం-చెన్నై పారిశ్రామిక నడవా అభివృద్ధికి, కొప్పర్తి, ఓర్వకల్లు అభివృద్ధికి అవసరమైన రహదార్లు, నిధులు మంజూరు చేస్తామని చెప్పడం సంతోషకరం. పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి చంద్రబాబు ఢిల్లీకి వెళితే జగన్ మాత్రం పోలవరాన్ని నాశనం చేసేందుకు ఢిల్లీ వెళ్ళారు. తెలంగాణాకు హైదరాబాద్ నుండి వచ్చే ఆదాయమే కీలకం, అలాంటి హైదరాబాద్‌ను విభజన కారణంగా కోల్పోయాం. ఈ ఐదేళ్ళలో జగన్ రాష్ట్రాన్ని అన్ని విధాలా నాశనం చేశారు. రాష్ట్రానికి మంచి రోజులు వచ్చాయి. ఎన్డీఏ ప్రభుత్వ హయాంలో రాష్ట్రం అన్నివిధాలా అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తంచేశారు.

## హు కిల్డ్ బాబాయ్? త్వరలో జవాబు వస్తుంది: సిఎం చంద్రబాబు

**విజయవాడ,జూలై23,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర పరిస్థితులపై వాస్తవ నివేదికలను శ్వేత పత్రాల ద్వారా ప్రజలకు అందిస్తున్నామని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తెలిపారు. గత ప్రభుత్వ విధానాలు ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేసాయి. ఏ సమస్యను ఏ విధంగా పరిష్కరించుకోవాలనే దిశలో దృష్టి పెట్టామన్నారు. మంగళవారం మధ్యాహ్నం సెషన్‌లో చంద్రబాబు గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై మాట్లాడుతూ గత ప్రభుత్వ విధానాలతో తలెత్తిన రాష్ట్ర ఆర్థిక ఇబ్బందుల వల్ల బడ్జెట్ కూడా పెట్టుకోలేని పరిస్థితి నెలకొందని అన్నారు. రెండు నెలల సమయం తీసుకుని రాష్ట్ర బడ్జెట్ ప్రవేశ పెట్టాలనే ఆలోచనకు వచ్చామని తెలిపారు. రాష్ట్రాన్ని మనం అన్ని విధాలుగా పరిపుష్టం తీసుకుందామన్నారు. ఆ దిశగా ప్రజలకు వాస్తవాలు తెలిపి, వారి అభిప్రాయాలకు వీలు కల్పిస్తూ సంపద సృష్టిలో ముందుకు వెళ్దామన్నారు., "పీవీ ఆర్థిక సంస్కరణలు దేశంలో పెనుమార్పులకు నాంది పలికాయి. మనం ఒక విజన్ తయారు చేశాక అభివృద్ధి ప్రారంభించాం. నాడు ఐటీకీ ప్రాధాన్యమిచ్చాం. ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో బ్రహ్మాండంగా అభివృద్ధి సాధ్యమైంది. ఇవాళ తెలుగువాళ్లు ప్రపంచంలో ఎక్కడికి వెళ్లినా కనిపించే పరిస్థితి వచ్చింది. తెలుగువారు అంటే ఆంధ్రప్రదేశ్ అనేలా ఎన్టీఆర్ చేశారు. క్లిష్ట సమయంలో ఓటు చీలకూడదనే ఒకే ఒక ఉద్దేశంతో పవన్ కల్యాణ్ ముందుకొచ్చారు.



రాష్ట్ర ప్రయోజనాల కోసం తెదేపా, జనసేన కలిసి పనిచేస్తాయని మొదటగా పవన్ చెప్పారు. ఇద్దరం కలిసిన అనంతరం భాజపా కూడా ముందుకొచ్చింది. గత ఐదేళ్లలో రాష్ట్ర ప్రజలు నరకం చూశారు. మూడు పార్టీలు కలిశాక ఎవరూ ఊహించని ఫలితాలు వచ్చాయి. ఈ ఎన్నికల ఫలితాలు రాష్ట్ర భవిష్యత్తు కోసం ప్రజలిచ్చిన తీర్పు. రాష్ట్రాన్ని అభివృద్ధి చేసేవరకు సమష్టిగా ముందుకెళ్తాం. అమరావతిని సర్వనాశనం చేశారు. రాజధాని కలను చంపేశారు. అమరావతి దేవతల రాజధాని అలాంటిది నిన్నటి వరకు ఏమైందో మనం చూశాం. కేంద్ర ప్రభుత్వం రాజధానికి ఆర్థిక సాయం చేసేందుకు ముందుకొచ్చి బడ్జెట్‌లో రూ.15వేల కోట్లు కేటాయించింది. అమరావతికి మళ్లీ మంచిరోజులు వచ్చాయనే ఆశ అందరిలో కనిపిస్తోంది. రాజధాని నిర్మాణం పూర్తయి ఉంటే దాదాపు రెండు మూడు లక్షల కోట్ల రూపాయల ప్రజా సంపద వచ్చి ఉండేది. ఈ రోజు అప్పులు చేయాల్సిన అవస్థ తీరేది.

## వరుస విద్యుత్ ప్రమాదాలపై మంత్రి 'గొట్టిపాటి' ఆగ్రహం

### -సిబ్బంది అలసత్వాన్ని ఉపేక్షించేది లేదని హెచ్చరిక



**ఒంగోలు, జూలై 23, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రం లో చోటు చేసుకుంటున్న వరుస విద్యుత్ ప్రమాదాలపై మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రమాదాల ముందుస్తు నివారణ చర్యల్లో భాగంగా అన్ని జిల్లాల్లో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని ఉన్నతాధికారులను మంత్రి ఆదేశించారు. మృతిచెందిన వారి కుటుంబాలకు రూ.5లక్షల పరిహారం ఇవ్వటం ముఖ్యం కాదని, ప్రమాదాలు జరగకుండా చూసి ప్రజల ప్రాణాలు కాపాడటమే ముఖ్యమని తెలిపారు. విధుల్లో విద్యుత్ సిబ్బంది అలసత్వాన్ని ఏమాత్రం ఉపేక్షించబోమని తెలిపారు. ఇలాంటి వారిపై కఠిన చర్యలకు వెనుకాబోమని మంత్రి హెచ్చరించారు. ప్రాణం ఎంతో విలువైనదిగా భావిస్తూ సిబ్బంది అంకిత భావంతో పనిచేయాలని సూచించారు. కనిగిరిలో విద్యుదాఘాత ఘటనపై మంత్రి రవి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. దీనిపై పూరినతస్థాయిలో విచారణ చేపట్టాలని అధికారులను ఆదేశించారు. మృతుని కుటుంబాని అండగా ఉంటామని మంత్రి గొట్టిపాటి పేర్కొన్నారు.

## కుప్పంలో నారా భువనేశ్వరి తొలిరోజు పర్యటన



నారా భువనేశ్వరి వినతుల స్వీకరణ

**అమరావతి,జూలై 23, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సతీమణి నారా భువనేశ్వరి కుప్పం నియోజకవర్గంలో 4 రోజుల పర్యటనలో భాగంగా మంగళవారం తొలిరోజున విజయవంతంగా పూర్తి చేశారు. ఉదయం బెంగళూరు విమానాశ్రయానికి చేరుకున్న భువనేశ్వరి కమ్మగుట్టపల్లి గ్రామంలోకి ప్రవేశించారు. భువనేశ్వరికి నియోజకవర్గ టిడిపి, జనసేన, బిజెపి నాయకులు ఘనస్వాగతం పలికారు. అడుగడుగునా నియోజకవర్గ ప్రజలు ఘనస్వాగతం పలికారు. నియోజకవర్గ మహిళలు భువనేశ్వరికి హారతులుపట్టి స్వాగతం పలికారు. కమ్మగుట్టపల్లిలో పూర్ణకలశాలు, మంగళ వాయిద్యాలతో భారీ ర్యాలీ జరిపారు. మహిళలు పెద్దఎత్తున స్వాగతం పలికారు. కమ్మగుట్టపల్లి నరగామంలో మహిళలతో నిర్వహించిన ముఖాముఖి కార్యక్రమానికి భారీ స్పందన లభించింది. నియోజకవర్గ నాయకులు, మహిళలకు నారా భువనేశ్వరి కృతజ్ఞతలు తెలిపారు. మహిళలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై ఆరా తీశారు. అదేవిధంగా. వారుఅందించిన వినతిపత్రాలను తీసుకుని, ప్రజలు చెప్పే సమస్యలను ఓపికగా విన్నారు. ప్రతి సమస్యను సకాలంలో పరిష్కరించేందుకు కృషిచేస్తామని హామీనిచ్చారు. కంచిబందార్లపల్లి గ్రామంలో నియోజకవర్గంలోనే అత్యధిక మెజార్టీ వచ్చిన కారణంగా నారా భువనేశ్వరి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలో భాగంగా ఆ గ్రామాన్ని నేడు దత్తత తీసుకున్నారు. కంచిబందార్లపల్లి గ్రామాన్ని రాష్ట్రంలోనే నెంబర్1 స్థానంలో నిలబెట్టేందుకు కృషి చేస్తానని గ్రామస్తులకు హామీనిచ్చారు. గుత్తార్లపల్లి, కోటపల్లి గ్రామాల్లోనూ భువనేశ్వరి మహిళలతో ముఖాముఖిల కార్య క్రమాన్ని నిర్వహించి, మహిళలతో ముచ్చటించారు.

## వీరేంద్ర కుమార్‌ను స్వదేశానికి తీసుకొచ్చే ఏర్పాట్లు పూర్తి: కలెక్టర్ మహేష్‌కుమార్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జూలై 23, (ప్రభాతవార్త) :** గల్ఫ్‌దేశం ఖతార్‌కు వంట పని కోసం వెళ్లి మధ్యవర్తి, ఏజెంట్‌ల మోసంతో సౌదీ అరేబియా ఎడారిలో ఒంటెల కాపరిగా పనిచేస్తూ అనారోగ్యానికి గురైన మండలంలోని ఇసుకపూడి మెరకపేటకు చెందిన సరెళ్ళ వీరేంద్ర కుమార్‌ను సౌదీ అరేబియా నుంచి ఇండియాకు తీసుకు రావడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ తెలిపారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ ప్రాంతీయ పాస్పోర్టు అధికారి (రీజినల్ పాస్పోర్ట్ ఆఫీసర్ ) హైదరాబాద్‌ను సంప్రదించి, సౌదీ అరేబియాలోని ఇండియన్ ఎంబసీ అధి కారులతో వీరేంద్రకుమార్‌ను ఇండియాకు తీసుకొచ్చే విషయంపై మాట్లాడారని తెలిపారు.

## 'అమరావతి', 'పోలవరం'పై మాటనిలబెట్టుకున్న కేంద్రం

### -బడ్జెట్‌లో రాష్ట్రానికి ప్రత్యేక ప్రాధాన్యత హర్షణీయం: మంత్రి నాదెండ్ల మనోహర్



మంగళవారం అసెంబ్లీ మీడియా పాయింట్‌లో మాట్లాడుతున్న మంత్రి నాదెండ్ల మనోహర్

**అమరావతి, జూలై 23, ప్రభాతవార్త ప్రతినిధి:** కేంద్రం ప్రవేశపెట్టిన వార్షికబడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వటాన్ని జనసేన పార్టీ మనస్ఫూర్తిగా స్వాగతిస్తుందని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతికి, ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.15 వేలకోట్లు కేటాయించటం, రాష్ట్ర జీవనాడి పోలవరం ప్రాజెక్టు పూర్తికోసం సంపూర్ణ సహకారం అందిస్తామని కేంద్ర ప్రకటించటంపై జనసేన పార్టీ శాసన సభ పక్షం తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు. తమ పార్టీ అధినేత, డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్ ఏద్దైతే ఆశించి 2020లో బిజెపితో పొత్తు పెట్టుకున్నారో ఆ దిశగా అడుగులు పడటం శుభసూచకమని అన్నారు. మంగళవారం అసెంబ్లీ సమావేశాల అనంతరం మీడియా పాయింట్‌లో మంత్రి మనోహర్ మాట్లాడారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలి.. ప్రజలకు మేలు జరగాలి.. మన ప్రాంతానికి పెట్టుబడులు రావాలనే ఉద్దేశ్యంతో జనసేన పార్టీ అధ్యక్షుడు, డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్ 2020 జనవరిలో బిజెపితో పొత్తుపెట్టుకున్నారని తెలిపారు. ఆ రోజు ఆయన కేంద్ర నాయకత్వాన్ని కోరింది ఒక్కటేనని, వైసిపి అరాచకాలు పెరిగిపోయాయి.. స్వలాభం కోసం వాళ్లు అనుసరించే విధానాల వల్ల రాష్ట్రానికి తీవ్ర నష్టం జరుగుతోంది.. అమరావతి రైతులు రోడ్డున పడ్డారు..దయచేసి పట్టించుకోండి..అని ఆ రోజున కోరారని మంత్రి నాదెండ్ల గుర్తుచేశారు. మాట నిలబెట్టుకున్నారు: టిడిపి, జనసేన, బిజెపి పార్టీలు కూటమిగా ఏర్పడిన తర్వాత జరిగిన చర్చల్లో భాగంగా సిఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సిఎం పవన్, బిజెపి అగ్రనాయకత్వానికి అమరావతి నిర్మాణానికి సాయం అందించాలని అన్నారని తెలిపారు. రాష్ట్రానికి జీవనాడి పోలవరం ప్రాజెక్టును వీలైనంత త్వరగా పూర్తిగా చేసేలా సహకరించాలని విజ్ఞప్తి చేశారన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంపై కేంద్రం వివక్ష చూపించిందనే భావన కలగకుండా మనందరం కలిసి పనిచేద్దామన్నారు. దీనికి కేంద్ర నాయకత్వం కూడా సానుకూలంగా స్పందించిందని అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ఇవాళ వార్షిక బడ్జెట్‌లో రాష్ట్రానికి మేలుజరిగేలా నిర్ణయం తీసుకున్నారని అన్నారు.

## విశాఖ అండర్ గ్రౌండ్ డ్రైనేజి పనులు సెప్టెంబర్ నెలఖారుకు పూర్తి :మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ

**సచివాలయం. జూలై 23. ప్రభాతవార్త.** విశాఖపట్నంలో జరుగుతున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులపై అధికారులతో, కాంట్రాక్ సంస్థ ప్రతినిధులతో మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ సమావేశమయ్యారు. విజయవాడలోని సీఆర్డీఏ కార్యాలయంలో జరిగిన సమావేశానికి జీవీఎంసీ అధికారులతో పాటు యూజీడీ పనులు చేస్తున్న టాటా ప్రాజెక్ట్ సంస ప్రతినిధులు హాజరయ్యారు. విశాఖపట్నంలోని పెందుర్తి, గాజువాక, మల్కాపురం ప్రాంతాల్లో రెండు ప్యాకేజీలుగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను చేపట్టారు. ఈ రెండు ప్యాకేజీల పనుల ద్వారా మురుగునీరు పారుదల కోసం అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణాలతో పాటు రీసైక్లింగ్ వాటర్‌ను హెచ్‌పీసీఎల్, ఆర్ఐఎన్ఎల్‌కు సరఫరా చేసేలా కాంట్రాక్ట్ సంస్థ ఒప్పందం చేసుకుంది. మొదటి ప్యాకేజీలో భాగంగా పెందుర్తి ప్రాంతంలో 226 కి.మీ యూజీడీ పనులను 412 కోట్లతో చేపట్టింది. మొదటి ప్యాకేజీలో 46 ఎంఎల్డీ నీటిని రెండు సంస్థలకు సరఫరా చేయాల్సి ఉంది. రెండో ప్యాకేజీలో భాగంగా గాజువాక, మల్కాపురం ప్రాంతాల్లో 429 కి.మీ మేర యూజీడీ పనులను 530 కోట్లతో చేపట్టారు. రెండు ప్యాకేజీలకు సంబంధించిన పనులపై మంత్రి నారాయణ సుదీర్ఘంగా చర్చించారు. కాంట్రాక్టు సంస్థ టాటా ప్రాజెక్ట్‌కు పెండింగ్‌లో ఉన్న బిల్లులను త్వరితగతిన క్లియర్ చేయాలని మంత్రి నారాయణ అధికారులకు సూచించారు. మొదటి ప్యాకేజీ పనులను సెప్టెంబర్ నెలఖారుకు పూర్తి చేయాలని టాటా ప్రాజెక్ట్ ప్రతినిదులను ఆదేశించారు. ఈ నెల 26వ తేదిన మరోసారి ఉన్నతాధికారులతో ఈ అంశంలపై చర్చించాలని నిర్ణయించారు.

## 'నాడు-నేడు' పనులపై సమగ్ర విచారణ: అసెంబ్లీలో మంత్రి నారా లోకేశ్

**విజయవాడ.జూలై23,ప్రభాతవార్తప్రతినిధి:** పాఠశాల నిర్మాణం పేరిట భారీగా నిధులను దోపిడి చేసిందని విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఆరోపించారు. విద్యావ్యప్రభుత్వం చేపట్టిన నాడు-నేడు పనులపై సమగ్ర విచారణ చేయిస్తామనిప్రకటించారు. శాసనసభ రెండోరోజు సమావేశాల్లో ప్రశ్నోత్తరాలు సమయంలో . గత ప్రభుత్వం చేపట్టిన నాడు నేడు పనుల్లో భారీగా అవినీతి జరిగిందని తెలుగుదేశం ఎమ్మెల్యేలు తెనాలి శ్రవణ్‌కుమార్, ధూళిపాళ్ల నరేంద్ర, ఏలూరి సాంబశివరావు సభ దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై విచారణ చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ధూళిపాళ్ల నరేంద్ర మాట్లాడుతూ 'నాడు-నేడు' ద్వారా అద్భుతాలు జరిగినట్లు వైకాపా నేతలు ప్రచారం చేసుకున్నారని కానీ పెద్ద ఎత్తున దోపిడీ జరిగిందని ఆరోపించారు. తమకు కావాల్సిన వాళ్లకు టెండర్లు కట్టబెట్టారన్నారు. తన నియోజకవర్గం పొన్నూరులో పనులు చేయకుండానే డబ్బులు డ్రా చేశారని సభ దృష్టికి తీసుకొచ్చారు. పాత భవనాలకే రంగులు వేసి బిల్లులు పెట్టారన్నారు. స్కూళ్లలో బాగున్న నాపరాయి ఫ్లోరింగ్ తీసివేసి గ్రానైట్ వేశారని అన్నారు.



## ఈతకు వెళ్తూ విద్యుత్ షాక్‌తో ముగ్గురు మృత్యువాత

### - కాలిన శరీరాలు, పుస్తకాలు - కేసు నమోదు చేసి విచారిస్తున్న పోలీసు అధికారులు

**కనిగిరి, జులై 23, ప్రభాతవార్త** విద్యుత్ తీగలు యమపాశాలై ముగ్గురు విద్యార్థుల ప్రాణాలు బలిగొన్న విషాధకరమైన ఘటన మంగళవారం మధ్యాహ్నం కనిగిరి మండలం పునుగోడు ఎస్టీ కాలనీ సమీపంలో చోటు చేసుకుంది. కనిగిరి పట్టణంలోని ఇందిరా కాలనీకి చెందిన కామినేని కనకాద్రి కుమారుడు కామినేని బాలాజీ(16), వలి పెద్ద కుమారుడు నజీర్ ఖాన్(16), దేవాంగనగర్‌కు చెందిన వీరమాశి గురవయ్య కుమారుడు గౌతమ్(16) లు మధ్యాహ్నం స్కూటీపై పునుగోడు రిజర్వాయర్ చెరువు వద్దకు ఈదకు వెళ్తూ ఎస్టీ కాలనీ సమీపంలోని రోడ్డుకు అడ్డంగా తెగిపడిన త్రీఫేస్ విద్యుత్ వైరును గమణించకపోవడంతో విద్యుత్ వైరు తగిలి విద్యుదాఘాతానికి గురై అక్కకక్కడే మృతి చెందారు. ముగ్గురి శరీరాలు సగానికి పైగా కాలి పోయాయి. పుస్తకాలు, ద్విచక్ర వాహనం పూర్తిగా కాలి బూదిదైంది. స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో డీఎస్పీ ఆర్.రామరాజు, సీఐ దాసరి వెంకటేశ్వరరావు, ఎస్సై తిరువీధుల త్యాగరాజులతో పాటు విద్యుత్ శాఖ అధికారులు సంఘటన స్థలానికి చేరుకొని ప్రమాదానికి గల కారణాలను విచారిస్తున్నారు. మృతులు బాలాజీ, నజీర్ ఖాన్, గౌతమ్ ముగ్గురు బాల్య స్నేహితులు. పదో తరగతి వరకు ఒకే పాఠశాలలో చదివారు. వీరిలో నజీర్ ఖాన్, గౌతమ్ ఇంటర్ మొదటి సంవత్సరం కనిగిరి ఓ ప్రైవేటు కళాశాలలో చేరగా బాలాజీ కుటుంబ పోషణ కోసం మెకానిక్‌గా పని చేస్తున్నాడని తెలిసింది. మంగళవారం మధ్యాహ్నం పునుగోడు రిజర్వాయర్ చెరువు వద్ద సరదాగా గడపటానికి ముగ్గురు స్కూటీపై బయలుదేరి వెళ్లారు. యువకులు విద్యుత్ షాక్‌తో చనిపోవడంతో వారి కుటుంబాల్లో విషాధ ఛాయలు అలుముకున్నాయి. చావులోనూ వీరి స్నేహం వీడలేదు.

## శ్రీకాళహస్తిలో భక్తుల బాధలు పట్టించుకోని అధికారులు

**శ్రీకాళహస్తి,జూలై ప్రభాతవార్త** శ్రీకాళహస్వీశ్వరాలయ సమాచారకేంద్రం 2019 వరకు పట్టణ నడిబొడ్డులోని కృష్ణారెడ్డి మండపంలో నిర్వహించేవారు. ఏ కారణాల చేతనో అక్కడ మూసివేసారు. తరువాత పట్టించుకునే దిక్కులేదు. ఇక్కడ సమాచార కేంద్రం ఉన్నపుడు భక్తులకు ఎంతో అనుకూలంగా ఉండేది. దేవస్థానం సమాచారం అందుబాటులో ఉండేది. ఎవరైనా పేద యాత్రికులు రాత్రి వస్తే ఈ మండపంలో కునుకుతీసేవారు. ఇక్కడ నుంచి ఓం కార నాదం వినిపించే వారు. ఇక్కడ కేంద్ర సమాచార కేంద్రం, రిసెప్షన్ ఏర్పాటు చేసి దేవస్థానం గదులను కేటాయించవచ్చు. కానీ అధికారులు చొరవ చూపకపోవటానికి కారణాలమేమిటో? ముక్కంటీశునికే ఎరుక. గతంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నపుడు ఇక్కడ చక్కటి సమాచార కేంద్రం. విచారణ కేంద్రం, ప్రచార కేంద్రం ఉండేది. శ్రీకాళహస్తీశ్వరాలయ పాలన అస్తవ్యస్తంగా మారింది. ఇక్కడ భక్తుల సదుపాయాల కన్నా ఐదేళ్ళ పాటు పాలకుల భజనకే అధికారులు, సిబ్బంది పరిమితమయ్యారు. ఆలయంలో సంప్రదాయాలకు స్వస్తి. ఆచారాలకు మంగళం. విధి విధానాలకు తిలోదకాలు ఇచ్చారు. పాత సంప్రదాయాలకు వ్యవస్థలకు స్వస్తి చెప్పారు.

24-7P7.qxd:24-7P7.qxd 01/01/01 7:08 AM Page 1





# కేంద్ర బడ్జెట్ 2024-25

## ఉద్యోగ కల్పనే లక్ష్యంగా 'పిఎం ప్యాకేజ్లి

**తొలిసారి ఉద్యోగంలో చేరిన వారికి నెల వేతనం, రూ. 3వేల పిఎఫ్ రీయింబర్స్..**

**న్యూఢిల్లీ, జులై 23:** కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ ఉపాధి కల్పనపై ప్రధానంగా దృష్టిసారించారు. ఆ దిశగా మూడు కొత్త పథకాలను ప్రకటించారు. ఉద్యోగాల సృష్టిని ప్రోత్సహించేందుకుగానూ యాజమాన్యాలకూ ఉపశమనాలు ప్రకటించింది. వేతనం సహా ఈపీఎఫ్ఓ చందా ద్వారా వీటిని అందించేందుకు సిద్ధమైంది. 'ప్రధానమంత్రి ప్యాకేజ్లీ కింద మూడు కొత్త పథకాలను ప్రవేశపెట్టారు. తొలిసారి ఉద్యోగంలో చేరేవారికి ఒక నెలవేతనం అందిస్తామని సీతా రామన్ తెలిపారు. సంఘటిత రంగంలోని అన్ని సెక్టార్లకు దీన్ని వర్తింప చేస్తామన్నారు. ప్రత్యక్ష నగదు బదిలీ పథకం కింద మూడు వాయిదాల్లో చెల్లిస్తామన్నారు. గరిష్ఠంగా రూ.15వేల వరకు అందజేయనున్నారు.దాదాపు 210లక్షల మందికి దీనిద్వారా ప్రయోజనం చేకూరే అవకాశం ఉన్నట్లు మంత్రి తెలిపారు. తయారీ రంగంలోనే అదనపు ఉపాధి కల్పనే లక్ష్యంగా రెండో పథకాన్ని తీసుకొచ్చారు. ఉద్యోగులతోపాటు యజమాన్యాలకు కూడా ప్రోత్సహాకాలను ప్రకటించారు. ఉద్యోగుల భవిష్యత్ నిధి కంట్రిబ్యూషన్ ద్వారా దీన్ని అందజేయనున్నారు. ఉద్యోగం కల్పించిన నాటి నుంచి నాలుగేళ్లవరకు ఈ ప్రోత్సాహకాలు అందుతాయన్నారు. దాదాపు 30లక్షల మందికి లబ్ది చేకూరుతుందని తెలిపారు.గరిష్ఠంగా రూ.లక్ష వేతనం ఉన్నవారికి దీన్ని వర్తింప జేస్తామన్నారు. అదనంగా ఉద్యోగాలు కల్పించిన యాజమాన్యాలకు రెండేళ్లపాటు రూ.3,000వరకు ఈపీఎఫ్ఓ కంట్రిబ్యూషన్ రీయంబర్స్ చేస్తామని మంత్రి తెలిపారు. దీనివల్ల 50లక్షల ఉద్యోగాల కల్పన జరుగుతుందని అంచనావేశారు. మహిళా ఉద్యోగులకు ప్రత్యేకహాస్టళ్లు, శిశు సంరక్షణ కేంద్రాలను ఏర్పాటు చేస్తామని నిర్మలమ్మ ప్రకటించారు. తద్వారా ఉద్యోగాల్లో భాగస్వామ్యం పెరుగుతుందని ఆశాభావం వ్యక్తంచేశారు. మహిళల కోసం ప్రత్యేక నైపుణ్య కార్యక్రమాలు చేపడతామన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలు, పరిశ్రమల సహకారంతో నైపుణ్య శిక్షణ కోసం ప్రధానమంత్రి ప్యాకేజీ కింద ఐదేళ్ల వ్యవధిలో 20లక్షల మంది యువతకు నైపుణ్య శిక్షణ నిస్తా మన్నారు. 1,000 ఐటీఐలను హబ్ అండ్ స్పోక్ మోడల్ కింద ఉన్నతీకరిస్తామని వెల్లడించారు. విద్యావిధానంలో మార్పులు,కొత్త కోర్సులను ప్రవేశపెడతామన్నారు. మోడల్ స్కిల్ లోన్ కింద 7.5 లక్షల వరకు రుణాలను ప్రభుత్వ ప్రయోజిత ఫండ్ ద్వారా పూచీకత్తు ఇస్తామని కేంద్రం తెలిపింది. దీని వల్ల ఏటా 25,000 మంది విద్యార్థులకు లబ్దిపొందుతారని ఆశాభావం వ్యక్తం చేసింది. ప్రభుత్వ పథకాలు, విధానాల ద్వారా ఎలాంటిప్రయోజనం పొందని యువత కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు ప్రకటించింది. విద్యాసంస్థల్లో విద్యకోసం తీసుకునే రూ.10 లక్షల వరకు రుణాలకు ఆర్థిక సాయం అందజేయనుంది. ఏటా లక్షమంది విద్యార్థులకు రుణ మొత్తం మూడుశాతం వడ్డీ రాయితీ ఇచ్చే ఇ-ఓచర్లు అందజేస్తామని ప్రకటించింది.

# 9 రంగాలు కీలకం

### వ్యవసాయ ఉత్పాదకత, నైపుణ్యాభివృద్ధి, పట్టణాభివృద్ధికి ప్రాధాన్యం

### వికసిత్ భారత్ ఎన్డీయె లక్ష్యం



మంగళవారం రాష్ట్రపతి ముర్ముకు బడ్జెట్ వివరాలను వెల్లడిస్తున్న కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్

**న్యూఢిల్లీ,జులై 23:**వికసిత్భారత్, మధ్యతరగతి ప్రజల ఆకాంక్షలే లక్ష్యంగా ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ తొమ్మిది ప్రాధాన్య అంశాలతో బడ్జెట్ రూపొందించారు. వ్యవసాయ రంగంలో ఉత్పాదకత, ఉద్యోగకల్పన, నైపుణ్యాభివృద్ధి, సామాజిక న్యాయం, పట్టణాభివృద్ధి, ఇంధన భద్రత మౌలిక రంగం, పరిశోధన ఆవిష్కరణలు, తయారీ సేవలు భావితరం సంస్కరణలకు ఎక్కువ ప్రాధాన్యతనిచ్చారు. ఇక బడ్జెట్లో వేతన జీవులకు కూడా ఉపశమనం కల్పించారు. సామాన్యుని చేతిలో నిత్యం కదలాడే మొబైల్ఫోన్లధరలు కూడా ఇక తగ్గుతాయనే భావించాలి, బేసిక్ కస్టమ్స్ సుంకం15శాతానికి తగ్గించారు.పట్టణప్రాంతంలో గృహనిర్మాణం,పారిశ్రామికవాడల్లోని కార్మికుల కోసం అద్దెగృహాలనిర్మాణం, ముద్రారుణాలు పెంపు, ప్రకృతి వ్యవసాయం వంటి అంశాలు ఈసారి ప్రత్యేకంగాకనిపిస్తున్నాయి. ఏవిభాగానికి ఎంతెంతకేటాయింపులుజరిగాయో వివరాలిలా ఉన్నాయి. వేతన జీవులకు భారీ ఊరట లభించింది. ప్రామాణిక తగ్గింపు అంటే స్టాండర్డ్ డిడక్షన్ను 50 వేలనుంచి 75వేలకు పెంచారు. కొత్త పన్ను విధానం శ్లాబుల్లో మార్పులుచేసారు.ఈసారి మూడు లక్షలవరకూ ఎలాంటి పన్నులు ఉండవని నిర్మలమ్మ తేల్చి చెప్పేసారు.

మొబైల్ఫోన్లు మొబైల్ పిసిడిఎ, మొబైల్ ఛార్జర్లపై విధించే ప్రాథమిక కస్టమ్స్ సుంకం 15శాతానికి తగ్గించారు. బంగారం వెండి దిగుమతులపై కస్టమ్స్ సుంకం ఆరుశాతానికి తగ్గించారు. ప్లాటినమ్పై 6.4శాతానికి కుదిస్తున్నట్లు ఆర్థిక మంత్రి వివరించారు.ప్రధాని ఆవాస్యోజన కింద గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో మూడు కోట్ల అదనపు ఇళ్లనిర్మాణం,అర్బన్ హౌసింగ్కోసం ఐదేళ్లలో రూ.2.2లక్షల కోట్లు కేటాయించారు. పారిశ్రామిక ప్రాంతాల్లో పనిచేసే కార్మికులకోసం అద్దెగృహాల నిర్మాణం. పిపిపివిధానంలో ఈ రంగ కార్మికులకు డార్మిటరీ తరహా ఆవాసాలు నిర్మిస్తారు.

అన్నింటికంటే ముఖ్యంగా ఈసారి ముద్రా రుణాల సీలింగ్ను పెంచారు. ఇప్పటివరకూ పదిలక్షలు మాత్రమే ఉండే ఈ రుణాలను 20 లక్షలకు పెంచారు. బడ్జెట్లో గ్రామీణాభివృద్ధికి 2.66 లక్షలు కోట్లుకేటాయించడం గమనార్హం.

వ్యవసాయ రంగానికి కొంత ప్రాధాన్యం పెంచారు. రైతులనుంచి వస్తున్న నిరసనల దృష్ట్యా రైతు ఆగ్రహాన్ని చల్లార్చే ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రకృతి వ్యవసాయాన్ని ఎక్కువ ప్రోత్సహిస్తున్న కేంద్రం ఈ రంగంలోకి కోటి మంది రైతులను తీసుకొచ్చే ప్రణాళిక చేపట్టింది. ఐదు రాష్ట్రాల్లో కిసాన్క్రెడిట్ కార్డులు, వ్యవసాయ అనుబంధ రంగాల అభివృద్ధికి 1.5 లక్షలకోట్లు కేటాయించడం గమనార్హం.

వచ్చేఐదేళ్లలో యువతలో నైపుణ్యాభివృద్ధికి గాను 20లక్షలమంది యువతకు తర్ఫీదు.వీరికి 500 పెద్ద కంపెనీల్లో ఇంటర్న్షిప్లు కల్పించాలని నిర్ణయం.

ఇక మౌలిక సదుపాయాల కల్పనకు రూ.11.11 లక్షలకోట్లు కేటాయించారు.జిడిపిలో ఈమొత్తం 3.4% సమానమని నిపుణులుచెపుతున్నారు.

ఇక మహిళలు బాలికలకోసం మూడులక్షలకోట్లతో పథకాలున్నాయి. విద్య ఉపాధి నైపుణ్యాలకోసం 1.48 లక్షలకోట్లు వెచ్చిస్తారు.

అలాగే దేశవ్యాప్తంగా ఎంపికచేసిన నగరాల్లో స్ట్రీట్ ఫుడ్ హబ్లు ఏర్పాటు చేయాలని రాష్ట్రాల్లో మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు 1.5 లక్షల కోట్లతో దీర్ఘకాల వడ్డీ రహిత రుణాలు ఇవ్వాలని కేంద్రం నిర్ణయించింది.

కొత్త ఉద్యోగులకు మూడు ప్రోత్సాహకాలు ప్రకటించారు. సంఘటిత రంగంలోకి ప్రవేశించిన తొలిసారి ఉద్యోగులకు ఒకనేల వేతనం మూడు వాయిదాల్లో గరిష్టంగా రూ.15 వేలు చెల్లిస్తారు. నెలకు గరిష్టంగా లక్షరూపాయలలోపు వేతనం ఉన్నవారు మాత్రమే అర్హులు. దీనివల్ల 2.10 కోట్లమంది యువతకు లబ్ది చేకూరుతుంది. ఇక పిఎం స్వనిధి కింద వందనగరాల్లో ప్రత్యేక వారాంతపు సంతలు ఏర్పాటుకు కూడా నిర్ణయించింది. మూలధన లబ్ది విధానం సరళీకరించి దీర్ఘకాలిక లబ్దిపై 12.5శాతం పన్ను, స్టార్టప్లకు ప్రోత్సాహకాలతోపాటు ఏంజెల్ ట్యాక్స్ రద్దు చేసింది.



## కేంద్ర బడ్జెట్ సమతుల్య బడ్జెట్

### కేంద్ర మంత్రి కిషన్రెడ్డి

**హైదరాబాద్, జులై 23 ప్రభాతవార్త:** కేంద్రంలో ఎన్డిఏ నేతృత్వంలో మోడి ప్రభుత్వం ఆత్మనిర్భర భారత్ నిర్మాణమే లక్ష్యంగా బడ్జెట్ ప్రవేశపెట్టిందని కేంద్ర మంత్రి కిషన్రెడ్డి అన్నారు. కేంద్ర బడ్జెట్పై మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. దేశీయ ఉత్పత్తిని పెంపొందించడానికి, మధ్య తరగతి, ఎగువ మధ్యతరగతి వారికి పన్ను ఆదా ప్రకటించింది. వీధి వ్యాపారుల నుంచి మొదలు రైతులు, పారిశ్రామికవేత్తల వరకు అన్ని వర్గాలకు ప్రయోజనం చేకూర్చే విధంగా ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రవేశపెట్టారు. సబ్ కే సాథ్ కా వికాస్లో భాగంగా పేదలకు శక్తివంతం చేయడం, అన్నదాత ఉత్పాదక సామర్థ్యాలను పెంచేలా కేంద్ర నిర్ణయం తీసుకుంది. కోటి పట్టణ పేద, మధ్యతరగతి కుటుంబాల గృహ అవసరాలకు తీర్చడానికి రూ.10లక్షల కోట్లు పెట్టుబడిని కేంద్రం బడ్జెట్లో ప్రతిపాదించింది. నాలుగు కోట్లమంది యువతకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా బడ్జెట్లో ప్రతిపాదనలు చేసింది. వ్యవసాయ, అనుబంధరంగాలకు రూ.1.5లక్షల కోట్లు బడ్జెట్లో పెట్టాం. మహిళ,బాలికలకు లబ్ది చేకూర్చే పథకాలకు రూ.3లక్షల కోట్లు మేర ప్రతిపాదనలు చేసింది మోడి సర్కారు. పన్ను చెల్లింపుదారులకు ఉపశమనం కల్పించేలా, పన్ను స్లాబ్లను మార్చింది. పెరిగిన స్టాండర్డ్ డిడక్షన్ ద్వారా నాలుగు కోట్ల మందికి మేలు జరుగనుందన్నారు.

## ఉపాధి కల్పనకు నూతనాధ్యాయం..

### యువత, మహిళల సాధికారతకు పెద్దపీట : కేంద్ర హోంమంత్రి అమిత్ షా



**న్యూఢిల్లీ, జులై 23:** కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ 2024-25 సంవత్సరానికి ప్రవేశపెట్టిన బడ్జెట్ ఉపాధి, అవకాశాల కల్పనకు కొత్త అధ్యాయం కల్పించిందని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా వ్యాఖ్యానించారు. సంపన్నదేశంగా అవతరించేందుకు మార్గం సుగమం చేసిందని పేర్కొన్నారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, పారిశ్రామిక కేంద్రంగా భారత్ ఆర్థిక వృద్ధిరేటును ప్రోత్సహించేందుకు ప్రధాని నరేంద్రమోడీ అచంచలమైన నిబద్ధతకు ప్రతిబింబంగా కేంద్ర బడ్జెట్ ఉందని మంగళవారం ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు. ఆదాయం పన్ను అంచనా నిబంధనలను సరళతరం చేయడం ద్వారా వేతన జీవులకు ఉపశమనం కల్పించిందని తెలిపారు. బడ్జెట్ ఫర్ వికసిత్ భారత్ అనే హ్యాచ్ ట్యాగ్పై ఎక్స్ ఖాతాలో పోస్ట్ పెట్టిన అమిత్ షా భారతీయుల విశ్వాసం, ఆశలు, ఆకాంక్షలకు కేంద్ర బడ్జెట్ ప్రతిబింబంలా నిలిచిందని వ్యాఖ్యానించారు. రైతులకు పలు అవకాశాలు కల్పించడంతో పాటు మహిళలు, యువతకు సాధికారత కల్పించే దిశగా అడుగులేసిందన్నారు. తద్వారా సంపన్న దేశంగా, స్వయం సమృద్ధి భారత్ నిర్మాణానికి బడ్జెట్ కీలక ముందడుగు వేసిందని పేర్కొన్నారు. ప్రజానుకూల, అభివృద్ధి, అనుకూల మార్గదర్శన బడ్జెట్ ప్రవేశపెట్టినందుకు ప్రధాని మోడీ, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్లకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నా అని పేర్కొన్నారు.

## పేదల సొంతింటి కలకు చేయూత

### మహిళల పేరిట ఆస్తులు కొంటే సుంకం తగ్గింపు

### కేంద్ర బడ్జెట్లో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వరాలు

**హైదరాబాద్, జులై 23, ప్రభాతవార్త :** పట్టణాల్లో నివసించే ప్రజల సొంతింటి కలను నిజం చేసేలా బడ్జెట్లో కేంద్రం పెద్దపీట వేసింది. ఇందుకోసం ఉద్దేశించిన ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకానికి ఐదేళ్లకు గాను రూ.2.2 లక్షల కోట్లు మేర సాయాన్ని బడ్జెట్లో ప్రతిపాదించింది. మంగళవారం పార్లమెంటులో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్లో దేశంలోని గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఈ పథకం కింద మూడు కోట్ల అదనపు ఇళ్లను ప్రకటించామనీ, ఇందుకోసం అవసరమైన కేటాయింపులు చేస్తున్నట్లు తెలిపారు. పీఎం ఆవాస్ యోజన 2.0లో భాగంగా రూ.10 లక్షల కోట్ల పెట్టుబడితో కోటి మంది పట్టణ పేద, మధ్యతరగతి కుటుంబాల గృహ అవసరాలను తీర్చేందుకు ఆర్థిక సాయం, వడ్డీ రాయితీలు కల్పించనున్నట్లు కేంద్ర మంత్రి వెల్లడించారు. కేంద్ర బడ్జెట్ను ప్రవేశపెట్టిన సందర్భంగా ఆమె కీలక అంశాలను వెల్లడించారు. ఈ పథకంలో భాగంగా పేద, మధ్య తరగతి ప్రజల ఇళ్ల నిర్మాణం కోసం ప్రకటించిన నిధులతో పట్టణ ప్రాంతాలలో ఇళ్ల నిర్మాణం కోసం తీసుకునే రుణాలపై వడ్డీ రాయితీ పథకాన్ని అమలు చేయనున్నట్లు పేర్కొన్నారు. మరోవైపు, దేశంలో రెంటల్ హౌసింగ్ మార్కెట్లను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం విధి విధానాలు రూపొందిస్తున్నదనీ, అద్దె ఇళ్ల లభ్యతను పెంచడంతో పాటు పారదర్శకత, నాణ్యత పెంపుపై దృష్టి సారిస్తున్నట్లు చెప్పారు.



పారిశ్రామిక కార్మికులుకు డార్మిటరీ తరహా వసతితో అద్దె గృహాలను నిర్మిస్తామన్నారు. దీన్ని ప్రభుత్వ ప్రైవేట్ భాగస్వామ్యంతో చేపట్టనున్నామనీ, దేశంలో 30 లక్షల జనాభా పైబడిన ఎంపిక చేసిన నగరాల్లో వీక్లీ హాట్ (వారాంతపు అంగళ్లు) లేదా స్ట్రీట్ ఫుడ్ హబ్లను ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. ఇదిలా ఉండగా, మహిళల పేరిట కొనుగోలు చేసే ఆస్తులపై సుంకాన్ని మరింతగా తగ్గించడంపై కేంద్రం దృష్టి సారిస్తోందని కేంద్ర మంత్రి వెల్లడించారు. ఈ విధానాన్ని పట్టణాభివృద్ధి పథకంలో భాగంగా అమలు చేయనున్నామనీ, పన్ను ప్రయోజనాలకు సంబంధించి ఆధార్ నంబర్ స్థానంలో ఆధార్ ఎన్రోల్మెంట్ ఐడీని వినియోగించే పద్ధతిని నిలిపివేయాలని ఆమె ప్రతిపాదించారు. భారీ స్టాంప్ డ్యూటీలు వసూలు చేసే రాష్ట్రాలను తగ్గించేలా సూచిస్తామనీ, మహిళలు కొనుగోలు చేసే ఆస్తులపై సుంకాలను మరింతగా తగ్గించేందుకు చర్యలు చేపట్టనున్నట్లు లోక్సభలో కేంద్రమంత్రి నిర్మాలా సీతారామన్ వెల్లడించారు.



## ఇది దేశహిత బడ్జెట్

### మోడీ విజనరీకి అద్దం పట్టేలా ఉంది

### కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్కుమార్

**హైదరాబాద్, జూలై 23 ప్రభాతవార్త:**నాగలికి రెండు ఎడ్ల మాదిరిగా అభివృద్ధి, సంక్షేమం సమ పాళ్లలో ఉండేలా నరేంద్రమోడి ఆధ్వర్యంలోని బిజెపి ప్రభుత్వం గొప్ప బడ్జెట్ను రూపొందించిందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్కుమార్ అన్నారు. కేంద్ర బడ్జెట్ నేపథ్యంలో మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. భారతదేశ ఉజ్వల భవిష్యత్తుకు ప్రతీకంగా ఉందన్నారు. 2047 నాటికి ఆర్థిక ప్రగతిలో భారత్ను నెంబర్వన్గా చూడాలనే ప్రధానమంత్రి మోడి విజనరీని సాకారం చేసే దిశగా బడ్జెట్ను రూపకల్పన జరిగిందన్నారు. బడ్జెట్లో ఏకంగా రూ.11.50లక్షల కోట్లు మౌలిక రంగాల అభివృద్ధికి కేటాయించడం జరిగిందన్నారు. దేశం పట్ల కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి ఉన్న కమిట్మెంట్కు ఇది నిదర్శనం అన్నారు. సామాన్యుడి మొదలు, రైతులు మహిళలు మధ్యతరగతి ప్రజలు పారిశ్రామివేత్తల వరకు అన్ని వర్గాలకు ప్రయోజనం చేకూర్చేలా ఉందన్నారు. కోటి కుటుంబాలకుపైగా ఇంటి అవసరాలకు తీర్చేలా నాలుగు కోట్ల మంది యువతకు ఉపాధి కల్పించేలా బడ్జెట్లో ప్రతిపాదించడం సంతోషంగా ఉందన్నారు. తెలంగాణకు మొండి చేయి చూపారంటూ బిఆర్ఎస్, కాంగ్రెస్ నేతలు చేసిన వ్యాఖ్యలు అర్థరహితం అన్నారు. వారి అవగాహన రాహిత్యానికి నిదర్శనం అన్నారు. దేశంలో తెలంగాణతో సహా వెనుకబడిన 150 జిల్లాల అభివృద్ధికి కేంద్రం నిధులు కేటాయించబోతుందన్నారు. శాఖల వారీగా బడ్జెట్లో ఈ అంశంపై స్పష్టత వస్తుందన్నారు.

## కొత్త పన్ను విధానంలో మార్పులు

### స్టాండర్డ్ డిడక్షన్ రూ.75వేలకు పెంపు

**న్యూఢిల్లీ, జులై 23:** బడ్జెట్లో వేతన జీవికి స్వల్ప ఊరటనిస్తూ కొత్త పన్ను విధానంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కొన్ని మార్పులు చేశారు. పన్ను శ్లాబులో మార్పుతో పాటు, స్టాండర్డ్ డిక్షన్ విషయంలో ఊరటనిచ్చారు. ప్రస్తుతం స్టాండర్డ్ డిడక్షన్ రూ.50 వేలు ఉండగా ఆ మొత్తాన్ని రూ.75 వేలకు పెంచుతున్నట్లు ప్రకటించారు. స్టాండర్డ్ డిడక్షన్ మొత్తాన్ని 50 శాతం పెంచినట్లయింది. దీనివల్ల రూ.17,500 వరకు పన్ను ఆదా చేసుకోవచ్చని నిర్మలమ్మ ప్రకటించారు. పాత పన్ను విధానంలో మాత్రం ఎలాంటి మార్పులూ చేయలేదు. మంగళవారం తన బడ్జెట్ ప్రసంగంలో ఈ మేరకు ప్రకటన చేశారు. కొత్త పన్ను శ్లాబులు 2024 ఏప్రిల్ 1నుంచి వర్తిస్తాయి. 2025, 26 మదింపు సంవత్సరంలో ఈ విధానంలో ఊరట పొందవచ్చు. బడ్జెట్లో ప్రతిపాదించిన మార్పుల ప్రకారం ఎప్పటిలానే కొత్త పన్ను విధానంలో రూ.3 లక్షల వరకు ఎలాంటి పన్నూ ఉండదు. గతంలో రూ.3,6 లక్షల శ్లాబులో 5శాతంగా పన్ను ఉండేది. ఇప్పుడు ఆ పరిమితిని రూ.7లక్షలకు పెంచారు. ఆ మేర శ్లాబుల్లో స్వల్ప మార్పు చేశారు. గతంలో రూ.6,9లక్షల శ్లాబుకు 10 శాతం పన్ను ఉండేది. అది కూడా రూ.7,10 లక్షలకు మారింది. దీంతో రూ.10 లక్షల వార్షికాదాయం ఉన్నవారికి 10 శాతం పన్ను వర్తించనుంది. ఈ మార్పులు పాత పన్ను విధానం ఎంచుకునే వారికి వర్తించవు. పెన్షనర్లకు ఇదే తరహా ఊరట కల్పించారు. పెన్షనర్లకు రూ.15 వేలుగా ఉన్న స్టాండర్డ్ డిడక్షన్ను రూ.25 వేలకు పెంచారు. 2023,24 ఆర్థిక సంవత్సరంలో మూడింట రెండొంతుల మంది కొత్త పన్ను విధానాన్నిం ఎంచుకున్నారని నిర్మలా సీతారామన్ చెప్పారు. ఆ ఏడాది 8.61 కోట్ల రిటర్నులు దాఖలయ్యాయని తెలిపారు. సున్నా నుంచి రూ.3లక్షల వరకు పన్ను సున్నా. రూ.3,7లక్షల వరకు 5 శాతం పన్ను. రూ.7,10 లక్షల వరకు 10 శాతం పన్ను. రూ.10,12 లక్షల వరకు 15శాతం పన్ను. రూ.12, 15 లక్షల 20 శాతం పన్ను. రూ.15 లక్షల పైన 30 శాతం పన్ను.



**కొత్త పన్ను విధానం**

| ఆదాయం (రూ.) | పన్ను (శాతాల్లో) |
|---|---|
| 0 ,3 లక్షలు | 0 |
| 3,6 లక్షలు | 5 |
| 6,9 లక్షలు | 10 |
| 9,12 లక్షలు | 15 |
| 12,15 లక్షలు | 20 |
| 15 లక్షల పైన | 30 |

**పాత పన్ను విధానం**

| ఆదాయం (రూ.) | పన్ను (శాతాల్లో) |
|---|---|
| 0,2.5 లక్షలు | 0 |
| 2.5 లక్షలు,5 లక్షలు | 5 |
| 5 లక్షలు,10 లక్షలు | 20 |
| 10 లక్షలు పైన | 30 |

(పాత పన్ను రేట్లు యథాతథం)

## ఆలయాల కారిడార్ ఏర్పాటుకు మద్దతు

### కేంద్ర బడ్జెట్లో నిర్మలా సీతారామన్

**న్యూఢిల్లీ,జులై 23:** కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన 2024-25 బడ్జెట్లో ఆధ్యాత్మిక పర్యాటక అభివృద్ధికి వీలు కల్పించే ఆలయ కారిడార్ల అభివృద్ధికి మద్దతు ఇవ్వాలని ప్రతిపాదించారు. కరోనా మహమ్మారి తగ్గుముఖం పట్టిన తర్వాత పర్యాటకరంగం బాగా పెరిగింది. రెండేళ్లక్రితం ఆధ్యాత్మిక పర్యాటకులు 677 మిలియన్లమందికాగా 2022 నాటికి 1439 మిలియన్లకు పెరిగింది. ఆదాయం కూడా 7.9 మిలియన్ డాలర్లనుంచి 16.2 మిలియన్ డాలర్లకు పెరిగినట్లు పర్యాటక శాఖ వెల్లడించింది. అంతేకాకుండా ఈ రంగంలో జీవనోపాధికూడా పెరుగు తున్నదని వెల్లడించారు. ఈ దశాబ్దం చివరినాటికి భారత దేశంలో ఆధ్యాత్మిక పర్యాటకరంగంలో వంద మిలియన్ల మందికిపైగా ఉద్యోగాలు లభిస్తాయని అంచనా. హైస్పీడ్ రైళ్లద్వారా మౌలిక సదుపాయాలు కనెక్టివిటీని అభివృద్ధిచేయడం చిన్ననగరాల్లో విమానాశ్రయాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. విదేశీ పర్యాటకులకోసం మాల్స్, షాప్స్ ఏర్పాటుచేసేందుకు రాష్ట్రాలకు వడ్డీరహిత రుణాలుమంజూరు చేసారు. ఈ రకమైన అభివృద్ధిని ఆర్థిక ప్రోత్సాహకంగా కాకుండా అభివృద్ధిపరంగా చూడటం ప్రోత్సాహకరంగా ఉందని మంత్రులు వెల్లడించారు.దేశంలో మాత్రమే కాకుండా విదేశాల నుంచి కూడా ఎక్కువ మంది ప్రజలు ఆధ్యాత్మిక శ్రేయస్సును కోరుతున్నారు.



## సబ్సిడీలకు రూ.3.81 లక్షల కోట్లు, 7.8శాతం కోత

**హైదరాబాద్, జులై 23 ప్రభాతవార్త:** దేశంలో ఆర్థిక స్థిరతమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం పలు రంగాల రాయితీల్లో కోత విధించింది. ఆహారం, ఎరువుల, ఇంధన రంగాల్లో ఇస్తున్న సబ్సీలకు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్లో కేటాయింపులు తగ్గించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి మొత్తం సబ్సీడీల కోసం కేంద్రం రూ.3,81,175 కోట్లను కేటాయించారు. క్రితం యేడాది కేటాయించిన రూ.4,13,466 కోట్లతో పోలిస్తే ఇది 7.8శాతం తక్కువ. ఈ తగ్గింపు మధ్యంతర బడ్జెట్ అంచానలకు అనుగుణంగానే ఉండటం గమనార్హం.

ఆహార సబ్సిడీ కోసం రూ.2,05,250 కోట్ల కేటాయించింది. 2024 మార్చి 31తో ముగిసిన ఆర్థిక సంవత్సంలో ఈ మొత్తం రూ.2,12,332 కోట్లుగా ఉంది. ధాన్యం సేకరణ వ్యయం, అమ్మకాల ద్వారా వచ్చిన ఆదయం మధ్య అంతరంతో పాటు 80కోట్ల మందికి ఇస్తున్న ఉచిత రేషన్లాంటివి సబ్సీడీల కిందకు వస్తున్నాయి. క్రితం యేడాది ఎరువుల రాయితీకి కేంద్రం రూ.1,88,894 కోట్లు కేటాయించగా, ప్రస్తుతం రూ.1,64,000కోట్లకు తగ్గింది. యూరియా, యూరియేతర ఎరువలతో పాటు డిఏపి, ఎంఓపి వంటి వాటి కోసం ఈ సబ్సిడీని కేంద్రం ఉపయోగిస్తుంది.

రైతులకు కావాల్సిన వస్తువులను అందుబాటులో ఉంచేలా తయారీ సంస్థలకు సైతం ప్రోత్సహకాలు అందిస్తున్నారు. వంటగ్యాస్ సహా పెట్రోలియం సబ్సిడీల కోసం కేంద్రం రూ.11,925 కోట్లు ప్రకటించింది. క్రితంయేడాదితోపోలిస్తే రూ.12,240 కోట్లతో పోలిస్తే స్వల్పంగా తగ్గించింది.

# ఏరంగానికి ఎంత?

| బడ్జెట్ రంగం | కేటాయింపులు |
|---|---|
| రక్షణరంగం | రూ.4.56లక్షలకోట్లు |
| గ్రామీణాభివృద్ధి | రూ.2,65,808 కోట్లు |
| వ్యవసాయం అనుబంధ రంగాలు | రూ.1,51,851 కోట్లు |
| హోం వ్యవహారాలు | రూ.1,50,983 కోట్లు |
| విద్య | రూ.1,25,638 కోట్లు |
| ఐటి టెలికాం | రూ.1,16,342కోట్లు |
| ఆరోగ్యం | రూ.89,287 కోట్లు |
| ఇంధనరంగం | రూ.68,769కోట్లు |
| వాణిజ్యంపరిశ్రమల రంగం | రూ.47,559 కోట్లు |
| సాంఘిక సంక్షేమరంగం | రూ.47,559 కోట్లు |
| జమ్ముకాశ్మీర్కు బడ్జెట్లో | రూ.42,277కోట్లు |
| అండమాన్ నికోబార్ దీవులు | రూ.5985 కోట్లు |
| చండీగఢ్కోసం | రూ.5862 కోట్లు |
| లడఖ్కోసం | రూ.5958 కోట్లు |
| మహాత్మాగాంధీ ఉపాధి పథకం | రూ.86వేల కోట్లు |
| పరిశోధన, అభివృద్ధిప్రాజెక్టులు | రూ.1200 కోట్లు |
| అణుప్రాజెక్టులు | రూ.2228 కోట్లు |
| ఫార్మారంగంలో పిఎల్ఐ పథకం | రూ.2143 కోట్లు |
| సోలార్ పవర్గ్రిడ్కోసం | రూ.10,000 కోట్లు |
| ఎల్పీజీ డిబిటి రాయితీలకు | రూ.1500 కోట్లు |

**న్యూఢిల్లీ,జులై 23:** కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ప్రవేశపెట్టిన 48.21 లక్షలకోట్ల బడ్జెట్లో ఈసారి రక్షణరంగానికే ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చారు. వీటితోపాటు విద్యారంగం, మౌలిక వనరుల రంగాలకు కేటాయింపులు భారీ గా పెరిగాయి. దేశంలో డిజిటల్వ్యవస్థను పెంచేందుకుగాను ఐటి, టెలికాం రంగానికి కూడా కేటాయింపులు ఘనంగా ఉన్నాయి. గత ఏడాది బడ్జెట్తోపోలిస్తే ఈసారి పరిస్థితులకు అనుకూలంగాను, అవసరాలను బట్టికేటాయింపులు చేసినట్లు తెలుస్తోంది. సంక్షేమరంగానికి మాత్రం తక్కువ కేటాయింపులున్నాయి. 34 లక్షలకంటే ఎక్కువ జనాభా ఉన్న 14 నగరాలకు రవాణా ఆధారిత అభ్రివృద్ధిప్రణాళికలను మరింతపెంచారు. అలాగే మెట్రోనగరాలస్థాయిలో ఉన్న ప్రాంతాల్లో స్ట్రీట్ఫుడ్ హబ్లను పెంచాలనినిర్ణయించారు. ఇపుడు అమెరికా డాలర్తోపోలిస్తే రూపాయి మారకం విలువలు 83.69కి క్షీణించినందున మూలధన లబ్దిపై ప్రభుత్వం పన్ను పెంచిన తర్వాత రూపాయి రికార్డుస్థాయికి క్షీణించింది. వివిధ కేటాయింపులపరంగా వివరాలిలా ఉన్నాయి.

## తరిగేవి.. పెరిగేవి ఇవే

**న్యూఢిల్లీ,జులై 23:** పార్లమెంటుకు ఏడోసారి బడ్జెట్ ప్రవేశపెట్టిన ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ అనేక అంశాల్లో ఊరటనిచ్చారు. మొబైల్ఫోన్ధరలు, బంగారం, వెండి, రాగిధరలు తగ్గింపునకు దారితీసే చర్యలు ఊరట నిస్తున్నాయి. మొబైల్ఫోన్లు మొబైల్ ఛార్జర్లపై బేసిక్ కస్టమ్స్ డ్యూటీని 15శాతానికి తగ్గించారు. బంగారం వెండిపై కస్టమ్స్ సుంకం ఆరుశాతం, ప్లాటినమ్పై 6.4శాతం తగ్గించారు. మూడు కేన్సర్ చికితసన మందులు ప్రాథమిక కస్టమ్స్ సుంకంనుంచి మినహాయింపు నిచ్చారు. దీనితో కేన్సర్ బాధితులకు ఊరట లభించన్నుది. మహిళలుధరించే వెండి బంగారు ఆభరణాలకు ఇపుడురిటైల్ మార్కెట్లో భారీ డిమాండ్ ఉంటుందనిఅ ంచనా.

| ధరలు తగ్గేవి | ధరలు పెరిగేవి |
|---|---|
| మూడు రకాల కేన్సర్ మందులు | ప్లాటినం వస్తువులు |
| మెడికల్ ఎక్స్రే యంత్రాలు | బంగారు కడ్డీలు |
| మొబైల్ఫోన్లు,ఛార్జర్లు | కృత్రిమ ఆభరణాలు |
| చేపలు, రొయ్యలమేత | సిగరెట్లు |
| తోలు వస్తువులు, | వంటగది చిమ్నీలు |
| పాదరక్షలు, వస్త్రాలు | కాంపౌండ్ రబ్బరు |
| బంగారం, వెండి, ప్లాటినం | కాపర్ స్క్రాప్ |
| తయారీ ఛార్జీలు | దిగుమతిచేసుకునే |
| | టెలికం పరికరాలు |

## మధ్యతరగతి ప్రజలకు భరోసా ఇచ్చే బడ్జెట్ ఇది: ప్రధాని మోడీ!

**న్యూఢిల్లీ, జులై 23 :** మధ్యతరగతి ప్రజలకు భరోసా ఇచ్చే బడ్జెట్ ఇదని మోడీ కొనియాడారు. లోక్సభలో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశ పెట్టిన బడ్జెట్పై ప్రధాని మోడీ స్పందించారు.మధ్యతరగతి ప్రజలకు భరోసా ఇచ్చే బడ్జెట్ ఇదిని కొనియాడారు. దళితులు, అణగారిన వర్గాలకు శక్తినిచ్చే బడ్జెట్ అని పేర్కొన్నారు.'మహిళల ఆర్థిక స్వావలంబనకు బాటలు వేశాం. చిరు వ్యాపారులు, ఎంఎస్ఎంఈల అభివృద్ధికి కొత్త బాటలు వేశాం. మౌలిక, తయారీ రంగాలను బలోపేతం చేసేలా ఈ బడ్జెట్ ఉంది. దేశ ఆర్థికాభివృద్ధికిఈ బడ్జెట్ దోహదం చేస్తుంది. ఉద్యోగ కల్పన, స్వయం ఉపాధికి ప్రాధాన్యత ఇచ్చిం. ఎంప్లాయిమెంట్ లింక్డ్ స్కీమ్ ద్వారా కొత్త కల్పన జరుగుతుంది. కొత్త ఉద్యోగులకు తొలి జీతం మా ప్రభుత్వమే ఇస్తుంది. కోటి మందికి ఇంటర్న్షిప్ అవకాశం కల్పిస్తున్నాం. ఇంటర్న్షిప్ ద్వారా గ్రామీణులకూ పెద్ద కంపెనీల్లో పనిచేసే అవకాశం ఉంటుంద్ధి బడ్జెట్లో నైపుణ్యాభివృద్ధికిపెద్ద పీట వేశాం. యువతరం కలలు నెరవేర్చే బడ్జెట్ ఇది. గ్రామం నుంచి మహానగరం వరకూ అందర్నీ వ్యాపారవేత్తలను చేయడమే మా లక్ష్యం. ముద్రా రుణాల పరిధిని రూ.10లక్షల నుంచి రూ.20 లక్షల వరకు పెంచాం. భారత్ను గ్లోబల్ మ్యానుఫ్యాక్టరింగ్ హబ్గా మార్చుతున్నాం.

24-7pg10fBKTVL.qxd:24-7pg10fBKTVL.qxd 01/01/01 7:15 AM Page 1





# ఆస్ట్రియా ఓపెన్‌లో ప్రిక్వార్టర్స్‌కు సుమిత్

**న్యూఢిల్లీ :** భారత్ టాప్ ర్యాంక్ టెన్నిస్ ఆటగాడు సుమిత్ నాగల్ ఏటీపీ 250 కిట్జ్‌బుహెల్ (ఆస్ట్రియా) ఓపెన్‌లో ప్రిక్వార్టర్స్‌కు చేరాడు. పురుషుల సింగిల్స్ రెండో రౌండ్ నాగల్ 6-4, 1-6, 7-6 (7/3)తో స్లొవేకియాకు చెందిన లుకాస్ క్లెయిన్‌ను ఓడించాడు. తొలి సెట్‌లో నెగ్గినా తర్వాత వెనుకబడ్డ నాగల్ నిర్ణయాత్మక మూడో సెట్‌లో పుంజుకుని ప్రిక్వార్టర్స్‌లో ప్రపంచ 45వ ర్యాంక్ స్పెయిన్ ఆటగాడు పెట్రో మార్టిన్‌తో తలపడనున్నాడు.

# మూడోసారైనా ట్రోఫీ గెలిచేనా?




## రెండు ఎడిషన్లలోను భారత్‌కు భంగపాటు

## వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ మూడో ఎడిషన్‌కు రెడీ

**న్యూఢిల్లీ :** ఈ సారి ఎలాగైనా ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ (డబ్ల్యుటిసి) ట్రోఫీని సాధించాలనే పట్టుదలతో టీమిండియా అడుగులు వేస్తోంది. ఇప్పటి వరకూ జరిగిన మ్యాచ్‌ల్లో పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో ఉన్నా, ట్రోఫీని ఎంత వరకూ సాధించగలదనేది ఉత్కంఠభరితంగా ఎదురు చూడాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ మూడో ఎడిషన్ ఫైనల్ మరి కొద్ది నెలలో ప్రారంభం కానుంది. ఈ మ్యాచ్‌కు ఇంగ్లండ్‌లోని లార్డ్స్ మైదానం ఆతిథ్యం ఇచ్చే అవకాశం ఉంది. గత రెండు ఎడిషన్లలో భారత్ జట్టు ఫైనల్స్‌లోకి ప్రవేశించినప్పటికీ గెలవలేకపోయింది. ఇప్పుడు మూడోసారి ఫైనల్స్‌కు చేరుకునేందుకు సిద్ధమవుతోంది. ఇక వెస్టిండీస్‌తో జరిగిన మూడు టెస్టు మ్యాచ్‌ల సిరీస్‌ను ఇంగ్లండ్ 2-0 తేడాతో కైవసం చేసుకుంది. ఇంగ్లీష్ విజయం తర్వాత ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ పాయింట్ల పట్టికలో అణనీయమైన మార్పు చోటు చేసుకుంది. అయితే డబ్ల్యూటిసి పాయింట్ల పట్టికలో భారత్ జట్టు అగ్రస్థానాన్ని నిలబెట్టుకోగలిగింది. ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ సిరీస్‌లో ఇప్పటి వరకూ 9 మ్యాచ్‌లు ఆడిన భారత్ జట్టు 6 విజయాలు, 2 ఓటములు, 1 డ్రాతో ముగిశాయి. దీంతో ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ పాయింట్ల పట్టికలో 74 పాయింట్లను సాధించింది. ఇది 68.52 గెలుపు శాతంతో ముందంజలో ఉంది. అయితే వర్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్‌లో టీమిండియా ఫైనల్ ఆడుతుందనేది మాత్రం ఖచ్చితంగా తెలియ లేదు. భారత్‌తో పాటు, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, శ్రీలంక, పాకిస్థాన్ జట్లు కూడా ఫైనల్ రేసులో ఉన్నాయి. దీంతో టీమ్ ఇండియాకు రాబోయే సిరీస్ చాలా కీలకంగా ఉంటుంది. రెండు సిరీస్‌ల ద్వారా భారత్ జట్టు ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్‌లో ఫైనల్‌కు చేరుకునేలా చూసుకునే అవకాశం కలుగనుంది. ఇక ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్‌లో భారత్ జట్టు నేరుగా ఫైనల్‌కు చేరాలంటే తదుపరి మూడు సిరీస్‌లలో 2 గెలిస్తే సరిపోతుంది. ఇక్కడ భారత్‌కు బంగ్లాదేశ్, న్యూజిలాండ్, ఆస్ట్రేలియా ప్రత్యర్థులుగా ఉన్నాయి. కాగా న్యూజిలాండ్‌తో టీమిండియా మూడు టెస్టు మ్యాచ్‌ల సిరీస్ ఆడనుంది. అలాగే బంగ్లాదేశ్‌తో టీమిండియా 2 మ్యాచ్‌ల టెస్టు సిరీస్, ఒర్డర్ గవాస్కర్ టెస్టు సిరీస్‌లో భారత్, ఆస్ట్రేలియా జట్లు 5 మ్యాచ్‌లు ఆడనున్నాయి. ఇక్కడ భారత్ క్రికెట్ జట్టుకు అతి పెద్ద సవాలు ఆస్ట్రేలియా కావడంతో ఈ సిరీస్‌కు ముందు న్యూజిలాండ్, బంగ్లాదేశ్‌లతో జరిగే అన్ని మ్యాచ్‌లు గెలిస్తే సరిపోతుంది. దీని ద్వారా టీమిండియా ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ కోసం బాటలు వేసుకుకునే వీలుంటుంది. అలాగే రాబోయే 10 టెస్టుల్లో టీమిండియా 6 నుండి 7 మ్యాచ్‌లు గెలిచినా వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్‌లో ఫైనల్ ఆడటం ఖాయమవుతుంది. బంగ్లాదేశ్, న్యూజిలాండ్‌లతో స్వదేశంలో జరిగే ఐదు టెస్టుల్లో టీమిండియా గెలిచినట్లయితే, ఆస్ట్రేలియాతో సిరీస్‌లో ఒత్తిడి ఉండదు. బంగ్లాదేశ్, న్యూజిలాండ్‌లు సిరీస్‌లో కొన్ని మ్యాచ్‌లు ఓడిపోయినా ఆస్ట్రేలియాతో జరిగే టెస్టు సిరీస్ ద్వారా ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్‌లో ఫైనల్ కోసం ఎదురు చూడాల్సి ఉంటుంది. అందువల్ల బంగ్లాదేశ్, న్యూజిలాండ్‌లతో భారత్‌లో జరగనున్న టెస్టు సిరీస్‌ల దనఖరవా ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్స్‌లో తన స్థానాన్ని నిర్ధారించుకోవడం టీమిండియాకు అత్యవసరం కానుంది.




# ఒలింపిక్స్‌లో భారత్ నుండి ఐదుగురే

**న్యూఢిల్లీ :** పారిస్ ఒలింపిక్స్-2024లో ఐదు క్రీడల్లో భారత్ నుండి ఐదుగురు అథ్లెటిక్స్‌కు పక్కాగా పతకాలు ఖాయమంటూ ధీమాతో ఉన్నారు. వాస్తవానికి పారిస్ ఒలింపిక్స్‌లో భారత్ నుండి 100 మందికి పైగా అథ్లెట్లు పాల్గొంటున్నారు. ఒక్క షూటింగ్‌లోనే అథ్లెట్ల సంఖ్య 21కు చేరుకుంది. కానీ కొన్ని క్రీడల్లో కేవలం భారత్ నుండి ఒక్కరే ప్రవేశిండమే కాకుండా పతకంపై ఆశతో ఉన్నారు. ఈ పారిస్ ఒలింపిక్స్ ప్రారంభ వేడుక ఈనెల 26వ తేదీన జరగనుంది. అయితే దాని ఈవెంట్‌లు మాత్రం ముందుగా ప్రారంభమవుతాయి. ఇందులో భారత్‌నుండి ఒక్కో క్రీడకు ఒక్కో అథ్లెట్ మాత్రమే పాల్గొంటున్నారు. ఇందులో వెయిట్ లిఫ్టింగ్ ఒకటి. మీరాబాయి దాను భారత్ నుండి పాల్గొనే ఏకైక వెయిట్ లిఫ్టర్ కావడం విశేషం. మహిళల 49 కేజీల విభాగంగంలో ఆమె పాల్గొననుంది. ఈమె తప్ప భారతదేశం నుండి మరే ఇతర వెయిట్ లిఫ్టర్ పురుషులు లేదా, మహిళల విభాగంలో పారిస్ ఒలింపిక్స్‌కు అర్హత సాధించ లేకపోయారు. టోక్యో ఒలింపిక్స్‌లో మీరాబాయి రజత పతకం సాధించింది. ఈ ఒలింపిక్స్‌లో కూడా మీరాబాయి నుండి బంగారు పతకాన్ని భారత్ ఆశిస్తోంది. ఇక తులిక మాన్ తన క్రీడలో భారతేశానికి ప్రాతినిధ్యం వహించిన రెండవ భారతీయ అథ్లెట్.
జూడోలో మహిళల 78 కిలోల బరువు విభాగంలో ఆమె ప్రవేశించనుంది. పతకం సాధించడం ద్వారా భారత్‌కు కీర్తి ప్రతిష్టలు తెచ్చే అవకాశం తూలికా ముందుంది. ఇక రోయింగ్ క్రీడలో కూడా సింగిల్స్ ఈవెంట్‌లో బాల్‌రాజ్ పన్వర్ మాత్రమే కనిపించనున్నాడు. పురుషుల సింగిల్స్ స్కల్స్ ఈవెంటల్‌లో భారత్‌కు ఇవే పతకాల ఆశలు కల్పిస్తున్నాయి. అలాగే పారిస్ ఒలింపిక్స్‌లో పోటీ పడుతున్న ఏకైక గుర్రపు స్వారీ అనస్ అగర్వాలా. దేశంలో గుర్రపు స్వారీ అంత ప్రసిద్ధ క్రీడ కాకపోయినా, అగర్వాలా 140 కోట్ల భారతీయుల ఆశా కిరణంగా మారింది. కాగా రెజ్లింగ్ గేమ్‌లో చాలా మంది రెజ్లర్లు తమ లక్‌ను టెస్ట్ చేసుకునేందుకు సిద్ధమయ్యారు. అయితే వారిలో ఎక్కువ మంది మహిళలే. పురుషుల విభాగంలో అమన్ సెహ్రావత్ మాత్రమే పారిస్ ఒలింపిక్స్‌లో భారత్‌కు పతకాన్ని తీసుకురానున్నాడనే అంచనాలు భారీగానే ఉనానయి. ప్రపంచ నెంబర్ 6, హర్యానాకు చెందిన ఈ అమన్ 20 ఏళ్ల రెజ్లర్ బంగారు పతకాన్ని గెలుచుకునేందుకు పెద్ద పోటీదారుగా నిలిచాడు.

# శ్రీలంక కొత్త కెప్టెన్‌గా అసలంక

## భారత్ టి20 కోసం జట్టు ఏర్పాటు

## లంకలో అడుగుపెట్టిన టీమిండియా

**న్యూఢిల్లీ :** భారత్‌తో ఈ నెల 27వ తేదీ నుండి ప్రారంభం కాబోయే టీ 20 సిరీస్ కోసం శ్రీలంక జట్టు సిద్ధమైంది. టీమిండియాతో తలపడే జట్టుకు కెప్టెన్‌గా చరిత్ అసలంకను నియమిస్తూ శ్రీలంక క్రికెట్ బోర్డు నిర్ణయం తీసుకుంది. జట్టు వివరాలను మంగళవారం ప్రకటించింది. ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) టి20 ప్రపంచ కప్-2024లో తొలి రౌండ్ లోనే నిష్క్రమించి ఘోర ప్రదర్శన చేసిన అనంతరం వనిందు హసరంగ కెప్టెన్సీ బాధ్యతల నుండి తప్పుకున్నాడు. దీంతో భారత్‌తో జరిగే టి20 సిరీస్ నిమిత్తం కొత్త జట్టుతో పాటు, కొత్త కెప్టెన్సీ నియామకం అనివార్యమైంది. ఇక సీనియర్లు ధనుంజయ డిసిల్వ, ఏంజెలో మాథ్యూస్ ఈ సిరీస్‌కు ఎంపిక కాలేదు. మరో ఇద్దరు సీనియర్లు దినేశ్ చండీమల్, కుశాల్ జనిత్ పెరీరా జట్టులోకి రీ ఎంట్రీ ఇచ్చారు. తాజాగా ముగిసిన లంక ప్రీమియర్ లీగ్‌లో సత్తా చాటిన అవిష్క, ఫెర్నాండో, చమిందు విక్రమ సింఘే, బిసుర ఫెర్నాండో కూడా జట్టులో చోటు దక్కించుకున్నారు. సదీర సమరవిక్రమ, దిల్షన్ మధుషంకలను సెలక్టర్లు పక్కనపెట్టడం విశేషం. భారత్‌తో జరిగే టి20 సిరీస్‌కు ప్రకటించిన జట్టులో చరిత్ అసలంక (కెప్టెన్), పథుమ్ నిస్సంక, కుశాల్ జనిత్ పెరీరా, అవిష్క ఫెర్నాండో, కుశాల్ మెండిస్, దినేశ్ చండిమల్, కమిందు మెండిస్, దసున్ షనక, వనిందు హసరంగ, దునిత్ వెల్లలగే, మహేశ్ తీక్షణ, చమిందు విక్రమ సింఘే, మతీశ పతిరణ, నువానన తుషార, దుష్మంత చమీరా, బిసుర ఫెర్నాండో ఉన్నారు. కాగా శ్రీలంకతో టీ 20 సిరీస్ ఈ నెల 27వ తేదీ నుండి మొదలు కానుంది. ఈ నెల 27, 28, 30 తేదీల్లో మూడు టీ 20 సిరీస్‌లు జరుగనున్నాయి.

**వాణిజ్యం**

# ఫ్లాట్‌గా ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జులై 23:** బడ్జెట్ వేళ దేశీయ స్టాక్ మార్కెట్లు తీవ్ర ఒడుదుడుకుల అనంతరం ఫ్లాట్‌గా ముగిసాయి. బడ్జెట్ ప్రవేశానికి ముందు లాభాల్లో ట్రేడయిన సూచీలు, మార్కెట్ సంబంధిత ప్రకటనలు చేయడంతో భారీ నష్టాల్లోకి జారుకున్నాయి. ముఖ్యంగా లాంగ్‌టర్మ్ కేపిటల్ గెయిన్స్ పన్నును 10శాతం నుంచి 12.5 శాతానికి, షార్ట్‌టర్మ్ కేపిటల్ గెయిన్స్ టాక్స్‌ను 15శాతం నుంచి 20శాతానికి, సెక్యూరిటీ ట్రాన్సాక్షన్ టాక్స్‌ను స్వల్పంగా పెంచుతు న్నట్లు నిర్మలమ్మ ప్రతిపాదిం చడంతో ఇన్వెస్టర్ల సెంటి మెంట్‌ను దెబ్బ తీసింది. దీంతో ఇంట్రాడేలో గరిష్టాల నుంచి సెన్సెక్స్ 1500 పాయింట్ల మేర కుం గింది. సెన్సెక్స్ ఉదయం 80,724.30 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభ మైంది. బడ్జెట్ ప్రసంగం ప్రారంభమయ్యాక కూడా స్థిరంగానే కొనసాగింది. ఆయా పన్నుల ప్రస్తావన రావడంతో నష్టాల్లోకి జారుకున్నాయి. ఈ క్రమంలో సెన్సెక్స్ ఇంట్రాడే లో 79,224.32 వద్ద కనిష్టానికి చేరింది. చివరికి 73.04 పాయింట్లు నష్టపోయి



80,429.04 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 30.20 పాయింట్ల నష్టంతో 24,479.05 పాయింట్ల వద్ద స్థిరపడింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ 83.73 రూపాయలుగా ఉంది. టైటాన్, ఐటిసి, అదానీ పోర్ట్స్, ఎన్‌టిపిసి, ఇన్ఫోసిస్ వంటి షేర్లు పుంజుకోగా, ఎల్అండ్‌టి, బజాజ్ ఫైనాన్స్, ఎస్‌బిఐ, యాక్సిస్ బ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ 82.40 డాలర్ల వద్ద, బంగారం ఔన్సు 2409 డాలర్ల వద్ద ట్రేడయ్యాయి.

# సుజ్లాన్ టార్గెట్ ధర రూ.58!

**ముంబై, జులై 23:** దేశీయంగా అనేక కార్పొరేట్ కంపెనీలు ప్రస్తుతం తమ మొదటి త్రైమాసిక ఆర్థిక ఫలి తాలను ప్రకటిస్తున్నాయి. ఈ క్రమం లో రెన్యూవబుల్ రంగానికి చెందిన సుజ్లాన్ ఎనర్జీ కంపెనీ అదరగొట్టే లాభాలను నమోదు చేసింది. కంపెనీ ప్రకటించిన కన్సాలిడేటెడ్ ఫలితాలు ఇన్వెస్టర్లను అబ్బురపరుస్తున్నాయి. 2024 ఏప్రిల్-జూన్ మధ్య కాలానికి కంపెనీ లాభాలు ఆకాశమే హద్దుగా చెలరేగాయి. దీంతో లాభాలు గత యేడాది ఇదే కాలంతో పోలిస్తే 200 శాతం పెరిగి రూ.302 కోట్లుగా నమోదైంది. ఇదే క్రమంలో కంపెనీ వ్యాపార ఆదాయం త్రైమాసికంలో 50శాతం పెరిగి రూ.2,016 కోట్లుగా నమోదైంది. గత యేడాది ఇదే సమయంలో కంపెనీ ఆదాయం కేవ లం రూ.1,348 కోట్లుగా ఉంది. ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలు గ్రీన్ అండ్ క్లీన్‌ఎనర్జీ దిశగా అడుగులు వేస్తున్నవేళ భవిష్యత్తులో మరిన్ని వ్యాపార లాభాలను తెచ్చిపెడుతుందని నిపు ణులు అంచనా వేస్తున్నారు. ఈక్రమంలో ప్రము ఖ బ్రోకరేజ్ సంస్థ ఆనంద్ రాఠి సుజ్లాన్ ఎనర్జీ కంపెనీ షేర్లకు టార్గెట్ ధరను రూ.58గా నిర్ణయిం చింది. రెగ్యులేటరీ ఫైలింగ్ ప్రకారం 2025 ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికానికి సంబంధించిన ఆర్థిక ఫలితాలను ఆమోదించడానికి సుజ్లాన్ బోర్డు సమావేశం అయింది.సుజ్లాన్ ఇటీవలే యేడాది గరిష్టస్థాయి రూ.56.49కి చేరింది. ఇది జూన్ 2010 తర్వాత స్టాక్ చూసిన అత్యధిక ధర. అలాగే ఐసిఐసిఐ సెక్యూరిటీస్ స్టాక్ టార్గెట్ ధరను రూ.60గా, మోర్గాన్ స్టాన్లీ రూ.58.5గా నిర్ణయిం చాయి.

# ఇకపై మొబైల్ ఫోన్స్, ఛార్జర్లు చీఫ్..

**న్యూఢిల్లీ, జులై 23:** మొబైల్ ఫోన్లు, మొబైల్ పిసిబిఎలు, మొబైల్ ఛార్జర్లపై దిగుమతి సుంకాన్ని 20 శాతం నుంచి 15శాతానికి తగ్గించారు. నిర్మలా సీతారామన్. గత 6 సంవ త్సరాలలో దేశీయ ఉత్పత్తి మూడు రెట్లు పెరిగింది. దీంతో పాటు మొబైల్ ఫోన్ల ఎగుమతి 100 రెట్లు పెరిగింది. ఈ క్రమంలో మొబైల్ ఫోన్లు, మొబైల్ పిసిబిఎలు, మొబైల్ చార్జర్లపై దిగుమతి సుంకాన్ని 15శాతానికి తగ్గిస్తున్నట్లు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతా రామన్ ప్రకటించారు. బడ్జెట్ ప్రసం గంలో దీనిపై మంత్రి నిర్మలా సీతా రామన్ మాట్లాడుతూ, గత ఆరేళ్లలో దేశీయంగా ఉత్పత్తి మూడు రెట్లు పెరిగిందని, మొబైల్ ఫోన్ల ఎగుమతి 100 రెట్లు పెరిగిందని అన్నారు. భారతీయ మొబైల్ పరిశ్రమ బాగా పెరిగిందన్నారు. వినియోగదారుల ప్రయోజనాల దృష్ట్యా మొబైల్ ఫోన్లు, మొబైల్ పిసిబిఎ, మొబైల్ ఛార్జర్లపై బిసిడిని 15శాతానికి తగ్గించా లని ప్రతిపాదించామని తెలిపారు. దిగుమతి సుంకాన్ని తగ్గించడానికి, విదేశీ మార్కెట్లలో భారతీయ



ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తులను ఆకర్షించడా నికి ఈ చర్యలు తీసుకున్నట్లు హ్యాండ్‌సెట్, ఎలక్ట్రానిక్స్ తయారీదారులు పేర్కొంటున్నారు.






Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14